RNI NO.APTEL / 2013 /50370

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం 06.04.2024 | సంపుటి : 10 సంచిక : 267 | పేజీలు : 12 వెల: రూ. 4/-


Follow :

హైదరాబాద్ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్









# దక్షిణాన మోడీ - తమిళ భాష రాజకీయాలు

*దేశం లో జరగనున్న లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ మరియు ఇండియా కూటములు విపరీతంగా ప్రచారం చేసుకుంటున్నాయి, ఇదే తరుణంలో మోడీ కూడా ఈ సారి ఎన్నికల్లో దక్షిణ భారతం వైపు రావటం బాగా పెంచాడు, దక్షిణ భారత ప్రజలకు తాయిలాలు, హామీలు ఇవ్వడం మొదలు పెట్టాడు, ఈ సారి ఏకంగా ఒక చర్చా కార్యక్రమంలో తమిళనాడు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ తమిళ బాషా చాలా ప్రాచీన మైనది, నేను తమిళం నేర్చుకుంటా, ఐక్యరాజ్య సమితిలో మాట్లాడుతాను అని అన్నారు, ఇది దేనికి సంకేతం, ఒక రకంగా ఓట్లు రాబట్టుకోవడం కోసం కాదా! కేవలం ఎన్నికల నేపథ్యంలో భాష ను, పొగటం, మరియు ఏకంగా ఐక్యరాజ్య సమితిలో లో మాట్లాడుతాను అని చెప్పడం గొప్ప విషయం అయిన కూడా ఎన్నికల నేపథ్యంలో అనడం ఒక రకంగా ఓట్ల కోసమే అని చెప్పుకోవచ్చు.*

దక్షిణా భారతం విలక్షణం: అసలు భారత దేశంలో దేశంలో ప్రతి ప్రాంతానికీ, మరియు ప్రజలకు చాలా వ్యత్యాసం ఉంటుంది, ఒక్కో ప్రాంతానికి ఒక్కో సంస్కృతి ఆచార వ్యవహారాలు కట్టుబాట్లు ఉండటం భారత దేశంలో భిన్నత్వం లో ఏకత్వం అని మనం వర్ణించుకుంటం, మరీ అలాంటిది

చాలా ఏళ్ళ క్రితం మే, భాష పరంగా, సంస్కృతి పరంగా అటు ఉత్తర భారతం కి ఇటు దక్షిణ భారతం కి చాలానే బేధాభిప్రాయాలు ఉన్నాయి, అందులో హిందీ బాషా అధికార భాష గా చేయడం ఒకటి, ప్రాచీన భాషలలో తమిళం, తెలుగు, కన్నడ, మలయాళీ, భాషలు మాట్లాడుతారు, 1965 లోనే బాషా రుద్దడం ఆపాలని అప్పట్లోనే ఉద్యమం మొదలు పెట్టారు, ఒక్కో ప్రాంతం వాళ్ళ మాతృ బాషలో విద్యను నేర్చుకుంటే ఎక్కువ అవగాహన ఉంటుంది అని అందరికీ తెలిసిన విషయమే! అటు పార్లిమెంట్ లో కూడా హిందీ తప్పకుండా నేర్చుకోవాలి అని పలు సార్లు ఉత్తర భారతం లీడర్లు చాలా సార్లు సభలో దక్షిణ భారత నాయకులను అన్నారు, భాష ప్రతిపాదికన ఉన్న రాష్ట్రాలు చాలానే ఉన్నాయి, అయిన ఉత్తర భారతం లో ఎక్కువగా హిందీ మాట్లాడే వాళ్ళు ఎక్కువ గా ఉంటారు, అందువల్ల హిందీ మాట్లాడే వాళు ళ దక్షిణ ప్రాంతం పై వివక్ష చూపించే ప్రయత్నం చేస్తున్నాయి అని చెప్పవచ్చు. గతం లో తమిళ నటి గతంలో మోడీ కంటే ముందే తమిళ నాడు కి చెందిన ఎమ్మెస్ సుబ్బులక్ష్మి గారు, 1966 లో ఐక్య రాజ్య సమితి లో పాట పాడారు.



మోడీ వెర్షన్ పని చేస్తుందా: తమిళనాడు ప్రజలు ముఖ్యంగా ద్రావిడ సంస్కృతి కలిగి ఉంటారు, ఇక్కడ ప్రజలు కూడా ప్రాంతీయ తత్వం ఎక్కువగా ఉంటుంది, ఇక్కడ ఎన్నో ఏళ్ల నుండి బీజేపీ ప్రయత్నం చేసిన ఇక్కడ సీట్లు రాబట్టడం చాలా కష్ట సాధ్యమైన పని అని చెప్పాలి, దక్షణ భారత వచ్చి ఎన్ని హామీల వర్షం కురిపించిన కూడా వాళ్ళు ప్రాంతీయ పార్టీ కే మొగ్గు చూపే ప్రయత్నం చేస్తారు, గతంలో 2019 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ కి అక్కడ కేవలం 3 శాతం ఓట్లు మాత్రమే వచ్చాయి, అక్కడ డీఎంకే పార్టీ అన్నా డీఎంకే లు, ఈ మధ్య ఇంకా దళపతి విజయ్ కూడ పార్టీ పెట్టారు, అక్కడ ఉన్న సీట్లు కేవలం 39 స్థానాలు ఉంటాయి, అందులో డీఎంకే అన్నా డీఎంకే లు పెద్ద మొత్తం లో వస్తాయి తప్ప మూడో పార్టీ కి స్థానం కల్పించరు అని మనం చూడవచ్చు, ఎన్నీ ప్రయత్నాలు చేసినా బీజేపీ ప్రభుత్వం తమిళ నాడు లో రావటం చాలా కష్టమైన పని అని చెప్పవచ్చు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లకు టార్గెట్ వేస్తే కేవలం దక్షిణ భారతం 132 ఉన్నాయి, మరీ గతంలో వాళ్ళకి వచ్చిన సీట్లు కేవలం 29 మాత్రమే, ఈ సారి తగ్గుతాయా పెరుగుతాయా అనేది చూడాలి, ఏది ఏమైనప్పటికి రానున్న ఎన్నికల్లో బీజేపీ అటు కూటములు గట్టి పోటీ పడుతున్నాయి అని చెప్పుకోవచ్చు. జై హింద్.



బి.కిరణ్ ఫిషర్ అడ్వకేట్.
నేషనల్ ఫోరం ఫర్ పీపుల్స్ ఎంపవర్మెంట్ అండ్ సోషల్ జస్టిస్
తెలంగాణ స్టేట్ జనరల్ సెక్రటరీ.
సెల్: 7989381219

## ఆహారం పరబ్రహ్మ స్వరూపం

తినడానికి వీలుగా ఉండి కూడా తినకుండా విస్మరించబడిన లేదా విసిరేసిన ఏవైనా ఆహార పదార్థాలను ఆహార వ్యర్థాలని అంటారు. 2022లో ప్రపంచ వ్యాప్తంగా 1.05 బిలియన్ టన్నుల ఆహార వ్యర్థాలు ( తినదగిన పదార్థాలతో సహా ) ఉత్పత్తి చేయబడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా 783 మిలియన్ల మంది ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారు. జనాభాలో మూడవ వంతు ఆహార అభద్రతను అనుభవిస్తున్నారు. ఇది మొత్తం ఆహార పదార్థాలలో 19 శాతంగా ఉంది. గృహాల ద్వారా రోజుకు సుమారు ఒక బిలియన్ భోజనం వృథా అవుతుంది. వినియోగదారులకు అందుబాటులో ఉన్న మొత్తం ఆహారంలో దాదాపు ఐదవ వంతు వృధా అవుతుంది. సగటున ప్రతీ వ్యక్తీ 79 కిలోల ఆహారాన్ని వృధా చేస్తున్నారు. వృథాలో పావు శాతం ఆదా చేస్తే ప్రపంచ వ్యాప్తంగా ఆకలితో జీవిస్తున్న 870 మిలియన్ల మందికి ఆహారాన్ని అందించవచ్చు.

ఫుడ్ అండ్ అగ్రికల్చరల్ ఆర్గనైజేషన్ వేసిన అంచనా ప్రకారం భారతదేశంలో ఉత్పత్తి చేయబడిన ఆహారంలో దాదాపు 40 శాతం ఆహారం అసమర్థమైన సరఫరా గొలుసు వ్యవస్థ కారణంగా ప్రతి సంవత్సరం వృథా అవుతుంది. విడ్డూరం ఏమిటంటే ఆహారం వినియోగదారునికి చేరకముందే నష్టం జరుగుతుంది. వ్యవసాయ మంత్రిత్వ శాఖ ప్రకారం ప్రతి సంవత్సరం ఉత్పత్తి చేయబడిన రూ.50,000 కోట్ల విలువగల ఆహారం వృధా అవుతుంది. దేశంలో దాదాపు 23 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన నివసిస్తున్నారు. జనాభాలో 15% మంది ప్రతిరోజూ ఆకలితో అలమటిస్తున్నారు. నలుగురి పిల్లలలో ఒకరు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. దాదాపు 3000 మంది ప్రతిరోజు సరైన ఆహారం లేని కారణంగా అనారోగ్యంతో మరణిస్తున్నారు. ఆహార వ్యర్థాలు ప్రధానంగా ఉత్పత్తి, ప్రాసెసింగ్, నిల్వ సమయాలలో జరుగుతుంది. ఇళ్లలో , వివాహాలు, పార్టీలు జరిగేటప్పుడు, హొటల్లలో, ప్రయాణాలు చేసేటప్పుడు ఎక్కువగా వ్యర్థాలు ఉత్పత్తి అవుతాయి. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి చేయబడిన ఆహారంలో మూడింట ఒక వంతుకు పైగా వృధా అవుతుందని అంచనా వేయబడింది. అవసరమైనప్పుడు మాత్రమే అవసరమైన పరిమాణంలో ఆహారాన్ని కొనుగోలు చేయాలి. ఆహారాన్ని సరిగ్గా భద్రపరచాలి. మిగిలిపోయిన ఆహారాన్ని తిరిగి ఉపయోగించడం, అదనపు ఆహారాన్ని అవసరమైన వారికి అందించడం, ఫుడ్ బ్యాంకులకు పంపించడం మొదలైనవి చేయాలి. మిగిలిన ఆహార వ్యర్థాలను కంపోస్టింగ్ చేయాలి. ఒక ఇంటి కంపోస్టింగ్ ద్వారా 150 కిలోల వరకు ఆహారవ్యర్థాలనునివారించవచ్చు. పండ్లు వంటి వాటిని నిలవాచేయడానికి శీతల గిడ్డంగులను నెలకొల్పాలి. నిలవాకు శాస్త్రీయ పద్ధతులను పాటించాలి.



జనకమోహన్‌రావు దుంగ
అధ్యాపకులు, శ్రీకాకుళం
8247045230

# భ్రష్టాచారి! పదాధికారి బన్ గయా!



*నిన్నటి దాకా భ్రష్టాచారి గా ఉన్న నేత బీజేపీ లో చేరి వారి అవినీతి క్లీనింగ్ వాషింగ్ మిషన్ లో పడగానే పదాధికారి అయిపోతున్నాడు. ( అవినీతి పరుడు, బీజేపీ లో పదవి లేదా ప్రభుత్వం లో కీలక పదవి పొందు తున్నాడు )అసలు అవినీతి పరులు నా ముందుకే రారు, నాతో కూర్చోరు అంటారు పీఎం నరేంద్రమోడీ! అవినీతి పరులను వదిలేది లేదు అంటారాయన!ఇది పచ్చి అబద్ధం, పీఎం అవినీతి పరులకు వ్యతిరేక పోరు, నల్ల ధనం వ్యతిరేక పోరు, అంతా అబద్ధం! పీఎం మాటలకు, చేతలకు, నింగికి, నేలకు ఉన్నంత తేడా ఉంటది!*

తన తానా షాహీగిరిని కొనసాగించడం కోసం, పీఎం మోడీ ఎంత వరదాకా అయినా వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నారు.నిజమే అవినీతి పరులను పీఎం, బీజేపీ లో చేరే దాకా వదలడం లేదు! అది స్పష్టంగా కనిపిస్తున్నది. అసోమ్ సీఎం గా ఉన్న హేమంత్ బిస్వ శర్మ పైన పీఎం మోడీ ఒకప్పుడు తీవ్ర అవినీతి ఆరోపణలు చేసారు. అతని మీద ఈడీ కేసులు కూడ ఉన్నాయి. ఆయన బీజేపీ లో చేరగానే అసోమ్ సీఎం అయిపోయాడు. మహా రాష్ట్ర లో 70 వేల కోట్ల అవినీతి కేసు ఉన్న ఎన్సీపీ నేత అజిత్ పవార్ ఆ పార్టీ ని చీల్చి వచ్చాడో లేదో,శివ సేనను చీల్చి వచ్చిన ఎక్ నాథ్ షిండే సీఎం అయిపోగా, పవార్ డిప్యూటీ సీఎం అయ్యాడు!అశోక్ చౌహాన్, నారాయణ్ రాణే, ప్రఫుల్ పటేల్, హార్థిక్ పటేల్, సుబెందు అధికారి లు బీజేపీ లోకి వెళ్లారు.ఇలా తాజాగా కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ స్పోక్స్ మెన్ గౌరవ్ ఇలా బీజేపీ లో చేరి పోతున్నారు. ఇప్పటికే ఇలా 25 మంది ఇండియా కూటమి లోని పలు పార్టీ ల నేతలు బీజేపీ లోకి వెళ్లారు.ఇందులో కాంగ్రెస్ వాళ్ళు 11 మంది ఉన్నారు. బీజేపీ లో చేరిన వారంతా అవినీతి ఆరోపణల కేసులు ఎదురుకుంటున్నవారే కావడం విశేషం! ఎలాక్టోరోల్ బాండ్ అయితే అతి పెద్ద స్కాం దీనిని పీఎం మోడి చాలా లైట్ గా తీసుకుంటున్నారు.

### 400 సీట్లు గెలిచే దమ్ము ఉంటే?

ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో 400 పైగా సీట్లు గెలుచుకుంటాము అనే నమ్మకం, దమ్ము ఉన్నపుడు, విపక్షాల మీద ఈ దాడులు ఏమిటి? ఢిల్లీ సీఎం కేజీరీ వాల్ కు, అటు ఝార?ండ్ మాజీ సీఎం హేమంత్ సోరైన్ కు జైలు ఎందుకు? ఇండియా కూటమిలో చీలికలు తెచ్చి, ఈడీ, ఐటి, సిబిఐ ల ద్వారా కేసులు, బెదిరించి, బీజేపీ లో వారిని చేర్చుకోవడం ఎందుకు? నిజానికి పీఎం మోడీ ఇండియా కూటమికి భయపడుతున్నారు, అందుకే అవినీతి పరుల గురించి తానే దేశానికీ చెప్పి, తిరిగి వారినే బీజేపీ లో చేర్చుకుని, పక్కన కూర్చుండబెట్టుకుని, అదే నోటితో వారిని పొగడడం ఏమిటి?

### పది ఏండ్లలో పెరిగిన సమస్యలు!

నిజానికి నేల మీద సమస్యలు, డిమాండ్లు గడచిన పది ఏండ్లలో చాలా పెరిగాయి. నిరుద్యోగుల సంఖ్య భారీగా పెరిగింది. ఏడాదికి రెండుకోట్ల ఉద్యోగాల పీఎం హామీ నెరవేరలేదు! ధరలు భారీగా పెరగడం వల్ల, కుటుంబం బడ్జెట్ కూడ పెరిగి, కుటుంబాలు ఆగం అయ్యాయి. పేదరికం పెరిగింది అనడానికి ప్రభుత్వం ఇస్తున్న 80 కోట్ల మందికి ఐదు కేజీ ల ఉచిత రేషనే నిదర్శనం! అందుకోసమే జనం లో అసంతృప్తి పెరిగింది. ఆ లెక్కన కొందరు చేసిన సర్వే ప్రకారం బీజేపీ కి, దాని మిత్రపక్షాను కలుపుకుని పార్లమెంట్ లో 212 సీట్లు దాటడం లేదు.కాంగ్రెస్ కు రెండువందలు దాటుతాయి. మొత్తం మిత్రపక్షాలతో 330 వారు ఇండియా కూటమి బలం ఉంటుందని తెలుతున్నది. ఈ విషయం పీఎం మోడీకి కూడ తెలుసు! అయితే పీఎం మోడీ సభలకు మునుపటి మాదిరి జనం వస్తలేరు, ఆయన చర్వితచరణం లాంటి, చెప్పిందే చెప్పడం, వల్ల అంతగా ఆయన ఉపన్యాసాలను జనం ఆలకించడం లేదు!ప్రధానం యువత, అందులో నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, మైనారిటీ లు, దళితులు, ఆదివాసీలు పీఎం మోడీ పాలన మీద చాలా అసంతృప్తి గా ఉన్నారు.

ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223



# ఉస్మాన్ భాయ్!నహీ రహే!



**బొగ్గు గని మాజీ కార్మికుడు,సిపిఐ,ఏఐటీయూసీ మాజీ నేత మొహమ్మద్ ఉస్మాన్( 71)అనారోగ్యం తో శుక్రవారం మరణించాడు.రంజాన్ నెల, అందులో శుక్రవారం తెల్లవారు ఝామున ఆయన హైదరాబాద్ లో ని ఒక ఆసుపత్రి లో చికిత్స పొందుతూ గుండె ఆగడం తో మరణించారు. ఆయన మృత్యువు తో పోరాడలేక ఊపిరి వదిలారు.నలుగురు కొడుకులు, భార్య ఉన్నారు. ఆయన బౌతిక కాయాన్ని మంచిర్యాల లోని ఆయన స్వంత ఇంటికి తరలించి, సమాధి కార్యక్రమాలు ముగించారు.**

ఉస్మాన్ భాయ్ నాకు మంచి మిత్రుడు, మా ఫ్యామిలీ ఫ్రెండ్, సిపిఐ అంటే, ప్రధానంగా ఎర్ర జెండా అంటే ఆయనకు ప్రాణం, రామకృష్ణాపూర్ లోని ఎంకె నాలుగు గనిలో ఆయన ఉద్యోగం చేసే సమయంలో ఎన్నో ఉద్యమాల్లో, పోరాటాల్లో పాల్గొన్నారు. నిర్భందాలను కూడ ఎదురుకున్నారు. ఆయన ఇల్లు 'బి 'జోన్ లో ఉండేది. ఆయన ఇల్లు కామ్యూనిస్ట్ పార్టీ కార్యకర్తలకు కేర్ అఫ్ అడ్రెస్ గా ఉండేది. ఎప్పుడూ కార్మికుల వైపు నిలబడి అన్యాయాన్ని ఎదిరించే మనస్తత్వం ఆయనది. ఎంత నిమ్మధాస్తుడి గా కనబడే వాడో, అంత కోపిష్టి కూడ, అన్యాయానికి వ్యతిరేకం గా నిరంతరం గొంతు విప్పి అధికారులతో గొడవకు దిగే వాడు, తోటి కార్మికులలో ఉస్మాన్ భాయ్ కి మంచి ఆదరణ, మాటకు గౌరవం ఉండేది. నేను కూడ పాలిటిక్స్ లో యాక్టివ్ గా ఉండే టప్పుడు, జర్నలిస్ట్ గా నా దృష్టికి సమస్యలు తీసుకుని వచ్చే వాడు, సమస్య పరిష్కారం అయ్యో దాకా వెంట పడే వాడు! ఆయన పదవీవిరమణ పొందిన అయిదారు ఏండ్లు యాక్టివ్ గానే ఉన్నారు. నిన్నమొన్నటి దాకా ఉదయం నమాజు అనంతరం, సాయంత్రం వాకింగ్ కూడ చేసే వాడు! చాలా ధైర్యంగా ఉండే మనిషి, పిల్లలందరూ సెట్టిల్ అయ్యారు. షుగర్ వల్ల ఒక పాదం వ్రేలు తీసేసారు. అప్పటి నుంచి కొంత దల్ అయిపోయాడని, ఆయన కొడుకు సులేమాన్ చెప్పాడు.

### చిరకాల మిత్రుడి చివరి చూపే దక్కింది!

నాకు చివరి చూపే దక్కింది!నా రెండో తమ్ముడు, సీనియర్ న్యాయ వాది సందాని విషయం తెలిసి ఇంటికి వెళ్లి వచ్చాము, నా చిరకాల మిత్రుడు, ఒకప్పటి పక్క కమ్యూనిస్ట్,శ్వాస వదిలి కూడ నిద్ర పోతున్నట్లే కనిపించాడు. మేము కూతవేటు దూరంలోనే ఇరువురం నివాసం ఉంటున్నా, పరస్పరం ఒకరినొకరం చూసుకుని, మాట్లాడుకుని, యోగ క్షేమాలు అడుక్కుని చాలా రోజులైంది! ఎందుకో కాని ఒక్కోసారి మనం అతిదగ్గరగా ఉండి కూడ దూరంగా ఉండిపోతాం! సారీ ఉస్మాన్ భాయ్ నీ చివరి మాటలు వినలేక పోయాను, ఆయన కొడుకుతో అన్నాను, ఫోన్ లో అయినా నాతో మాట్లాడించ నుంటివి అని, కాని అంకుల్ నాన్న ఇలా సడన్ గా చనిపోతారు అని అనుకోలేదు, అని ఏడ్చేసాడు!

### మిత్రులతో టచ్ లో ఉండండి!

మంచి మిత్రులు చాలా అరుదు, కాబట్టి మిత్రుల తో, బందు గణం తో అపుడపుడు కనీసం ఫోన్ లో, వ్యక్తిగతంగా వీలు కల్పించుకుని మాట్లాడుతూ ఉండండి! ఆలింగనం చేసుకుంటూ ఉండేది!జరా దిల్ సే దిల్ మిలా తే రహెూ!రూటే తో మనాతే రహెూ!ఉస్మాన్ భాయ్ అమర్ రహే!ఉస్మాన్ భాయ్ మిత్రులు, ఆయన పిల్లల స్నేహితులు, హితులు, బంధువులు అందరూ వచ్చి నివాళులు అర్పించారు!ఇది నల్ల నేల ఇక్కడ అమర్, అక్బర్, అంతోని అందరు ఒక్కటే, పెండ్లి అయినా, పబ్బం అయినా కులమతాలకు అతీతంగా అందరూ హాజరై పాడేకు భుజం వేస్తారు! మట్టి కప్పుతారు! కట్టె పరుస్తారు! ఓవర్ ఆల్ గా మానవత్వం ఉట్టి పడే మనుషులు ఉండే ప్రాంతమిది! నల్ల నేలకు వందనం! అభివందనం!

-ఎండి. మునీర్, సీనియర్ జర్నలిస్ట్, 9951865223,

# రంజాన్



జీవితం
శూన్యంలో తేలుతున్న
గాలిబుడగైనప్పుడుజి
ఒక పవనం మృదుతరంగమై
తాకితే ఎలా ఉంటుంది?
ఆ అనుభూతి
రంజాన్ నెలవంకతో
మొదలౌతుంది.
ఆకలి
కోరికల కొయ్యలకు
వేలాడినప్పుడు
అల్లాహ్ కరుణ అమృతమై
గొంతుకలో దిగితే
ఎలా ఉంటుంది?
ఆ తృప్తి ఈదుల్ ఫితర్లో
తెలుస్తుంది.
మనోవాంఛ
మనసును మసి చేస్తుంటే
నమాజ్ బూజు కర్రయి
దుమ్ము దులిపితే
ఎలా ఉంటుంది?
ఆ పరిశుద్ధత
ఉపవాసంలో పరిమళిస్తుంది.

ప్రేమ
తప్పిపోయిన ఒంటె
పిల్లయినప్పుడు
అనురాగం ఓడ ఎక్కి
ఓదార్పు ఒడ్డుకు చేరితే
ఎలా ఉంటుంది?
ఆ మమత
ఇఫ్తార్లో కురుస్తుంది
బాంధవ్యం
విపణి సరుకైనప్పుడు
విశ్వంపై విశ్వాసం
ధవళ విహంగమై వాలితే
ఎలా ఉంటుంది?
ఆ గుండె తడి
ఈద్గాహ్ లో ప్రవహిస్తుంది.

- కరీముల్లా

# మ్యానిఫెస్టోలకు చట్టబద్ధత కావాలి

*రాజకీయ పార్టీలను అభిప్రాయ ప్రకటన దళారులు అని రాజకీయ పార్టీలను పిలుస్తారు ఎన్నికల్లో గెలవడానికి రకరకాల జిమ్మిక్కులు చేయడం ఓకే ఎత్తయితే ఎన్నికల ప్రణాళిక పేరుతో మ్యానిఫెస్టోలను పోటాపోటీగా విడుదల చేసి మేము ఎన్నికైన తర్వాత ఇది చేస్తాం అది చేస్తామని ప్రజలను పెట్టే మార్గాల్లో మేనిఫెస్టో విడుదల ఒకటి ఏ రాజకీయ పార్టీ మేనిఫెస్టో చూసిన అరచేతుల స్వర్గం ఆచరణలో నరకం కనిపిస్తుంది.*

ఏ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయాలన్న దేశ రాష్ట్ర ఆదాయ వనరులు సరిపోవు ఆ పార్టీల అమలు చేస్తున్న కార్యక్రమాల వల్ల పేదరికం సమాజిక ఆసమానతలు అంతకంతకు పెరుగుతూనే ఉన్నాయి. కానీ పేదరికం నిర్మూలించబడలేదు. ఆలోచిస్తే ఉచితపథకాల వల్ల నిజమైన లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుందా అనేది సందేహమే మన దేశంలో లబ్ధి దారుల ఎంపిక రాజకీయ సహితంగా జరుగుతాయి. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలమైనటువంటి వ్యక్తు లకే పథకాలు చెందుతాయి. ఒక ప్రభుత్వ ఉద్యోగులు తప్ప ఉచిత పథకాలకు అర్హులుగా ప్రకటించబడుతున్నారు. భారత దేశంలో విద్య వైద్యం ఎంతో ఎంతో ఖరీదైనది ఎల్.కె.జి యూకేజీ లే లక్షల్లో డొనేషన్లు వసూలు చేసే కార్పొరేట్ కాలేజీలు ఉన్నాయి. చిన్న రోగం వస్తే లక్షల్లోవసూలుచేసేకార్పొరే ట్ ఆసుపత్రుల చేతుల్లో పేదవా డి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ప్రభుత్వం ఖర్చు చేసే ప్రతి పైసా సద్వినియోగం అయిందా లేదా అని పార్లమెం టరీ కమిటీలు,కాగ్ లు నివేదికలు చెప్పిన అతి గతి లేదు.ప్రజాధనం దుర్వినియో గం విషయంలో జవాబుదారి తనం కనబడలేదు.ఏ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం అప్పులు రోజురోజుకు పెరుగుతూనే ఉన్నాయి.పుట్టిన బిడ్డ పైనే కాదు పుట్టబోయే బిడ్డపైన అప్పుల భారం పడుతూనే ఉంది.నాణ్యమైన విద్య , నాణ్యమైన ఆరోగ్యం అందరికీ అందుబాటులో ఉండాలి. ఉపాధి మార్గాలను పెంచాలి ఈ రెండింటిని వదిలిపెట్టి ప్రజా కర్షణ పథకాలతో అధికారం లోకి రావడమే లక్ష్యంగాభావిం చి సాధ్యంగాని హామీలతో పోటీ పడుతున్నాయి మరొక విషయంస్పష్టంగాచెప్పదల్చుకు న్నది ఏ రాజకీయ పార్టీ అధికా రంలోకి వచ్చిన వారి ఇచ్చిన హామీలను అమలు చేయక పోతే చట్టపరంగా తీసుకునే చర్యలను కూడా మేధావులు ఆలోచించాలి.అధికారంలోకి రాకముందు ఒక మాట అధికా రంలోకి వచ్చిన తర్వాత ఒక మాట మాట్లాడుతూ హామీలపై తప్పించుకు తిరుగుతున్నారు. ప్రజలు ఎవరు కూడా బిక్షగాళ్లు కాదు. ఓటు బ్యాంకురాజకీయా ల కోసం ఓటర్ల నా విధంగా తయారు చేస్తున్నారు అందుకే మేనిఫెస్టోలను కూడా చట్టపరి ధిలో తీసుకొని వచ్చి అవి అమలు చేయకపోతే తీసుకునే చర్యలను వివరించాలి అందుకే మేనిఫెస్టోలో చిత్తు కాగితాలు గా కాకుండా చట్టబద్ధమైన రూపాన్ని కల్పించి ప్రజలకు విలువలు కల్పించాలి.



ఉమాశేషారావు వైద్య
లెక్చరర్ ఇన్ పాలిటిక్స్
9440408080

# యధేచ్ఛగా సాగుతున్న ప్లాస్టిక్ కవర్ల విక్రయాలు



రాష్ట్రంలోని వివిధ జిల్లాలోని కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, నగర పంచాయతీలు, అన్ని గ్రామాల్లోనూ ప్లాస్టిక్ కవర్ల నిషేధం అమలు కావడం లేదు. అన్నిచోట్ల వాడకం విచ్చలవిడిగా సాగుతోంది. కార్పొరేషన్, పురపాలక అధికారులు, సిబ్బంది కొన్ని సంవత్సరాల నుండి కనీసం నామమాత్రంగానైనా దాడులు చేయకపోవడం, వినియోగాన్ని చూసీచూడనట్లుగా వ్యవహారిం చడంతో సమస్య తీవ్రమవుతోంది. గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్,మిగతా కార్పొరేషన్లు, అన్ని పురపాలకల నుంచి ప్రతిరోజూ సేకరిస్తున్న చెత్త నుంచి 25 శాతం ప్లాస్టిక్ కవర్లు వస్తుండటం ఆందోళన కలిగించే విషయం. అన్ని జిల్లాలలో, నగరాలలో, పురపాలకల్లో రోడ్ల మీద, వీధుల్లో ఎటుచూసినా ప్లాస్టిక్ వ్యర్థాలే కనిపిస్తున్నాయి. మురుగు కాల్వలు, చెరువులు, కుంటలు, చెత్తకుప్పల్లో పాలిథిన్ సంచులే దర్శనమిస్తున్నాయి. పర్యావరణానికి ముప్పు తెస్తున్న ప్లాస్టిక్ కవర్ల వినియోగాన్ని క్రయ, విక్రయదారులతోపాటు అధికారులు, సిబ్బంది ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. 2016లో ప్లాస్టిక్ నిషేధం అమలులోకి తెచ్చారు. ఆహారాన్ని ప్లాస్టిక్ కాగితాల్లో ప్యాక్ చేయడం, సరఫరా చేయడం నిషేధమంటూ కచ్చితమైన నిబంధన తీసుకొచ్చారు. అయినా అది ఎక్కడా అమలు కావడం లేదు. జిల్లాలోని అన్ని మున్సిపాల్టీల పరిధిలో ప్లాస్టిక్ కవర్ల నిషేధం కోసం తీర్మానాలు చేసినా ఆచరణలోకి రాలేదు.అన్ని జిల్లాలలోని పురపాలక సంఘాల పరిధిలో ఎక్కడపడితే అక్కడ పాలిథిన్ కవర్లను వినియోగిస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లలో 90 శాతానికిపైగా 50 మైక్రాన్ల కంటే తక్కువ ఉండే కవర్లను ఉపయోగిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని, కార్పొరేషన్లు, పురపాలక సంఘాల పరిధిలో రోజుకు అధిక మెట్రిక్ టన్నుల ప్లాస్టిక్ కవర్ల వినియోగం జరుగుతున్నా ప్రత్యేకంగా దృష్టి సారించిన సందర్భాలు లేవు. పురపాలక సంఘాల్లోని శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉంది. నిషేధిత కవర్లను బహిరంగంగానే విక్రయిస్తున్నా క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేస్తున్న దాఖలాలు లేవు. దుకాణదారులతో కొంతమంది మున్సిపల్ సిబ్బంది 'మిలాఖత్' అయ్యారని బహిరంగంగ విమర్శలు వస్తూ వున్నాయి. మరోవైపు విజయవాడ, హైదరాబాద్, చెన్నై వంటి ప్రాంతాల నుంచి ప్లాస్టిక్ కవర్లు టన్నుల కొద్దీ దిగుమతి అవుతున్నాయి. ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన, ప్రత్యామ్నాయ పద్ధతులు ఏర్పాట్లు చేయకపోవడంతో ప్రజలకు మరో మార్గం లేకపోవడం కూడా వినియోగం పెరగడానికి ఓ కారణమవుతోంది. ఈ నేపథ్యంలో అధికారులు దీనిపై కఠినంగా వ్యవహరించి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాల్సిన అవసరం ఉంది.



- కామిడి సతీష్ రెడ్డి,
జడలపేట,
జయశంకర్ భూపాలపల్లి జిల్లా
9848445134.

# విగ్రహం...నిగ్రహం...

నీ దాహం
తీర్చే మంచినీరు
ఏ స్టీల్ గ్లాసులోనో...
ఏ నీళ్ళ బాటిల్లోనో...
ఏ రాగిచెంబులోనో
ఉన్నట్లే...
నీ కోర్కెలు తీర్చేటి
నీ ఆరాధ్య దైవం
ఏ కోవెలలోనో
కొలువై ఉంటాడు...

నీలో నిగ్రహం కోసం
ఏ గర్భగుడిలోనో
ఒక సుందరమైన
విగ్రహమై ఉంటాడు...



పోలయ్య కూకట్లపల్లి
అత్తాపూర్
హైదరాబాద్
9110784502

# భూవిలాపం

మొన్న మోకాళ్ళ దాక
నిన్న నడుముల్దాటి
నేడు భుజాలపైకి ఎదుగుతూనే
తల్లిపాలు చీకి బిడ్డలు
ఎదుగుతున్నట్టుగానే
భూమితల్లి బిడ్డలు
చెరుకుగడలు
తల్లిగుండె ఎంత తీయనో
బిడ్డలైన చెరుకుగడలు కూడా
బెల్లం తయారీకో
చక్కర ఫ్యాక్టరీకో
నరికిజి

మోపులై వీపులై
చెరుకు లారీలో సరుకైెట్క
విలాపాల చెరలో విలాసాలు
లుప్తం
విషాదాల మరలో వికాసాలు
భుక్తం
క్షతగాత్ర శతపుత్ర హనన
గాంధారిణి
సుచరిత్ర శతపత్ర మరణ
మీ'దారుణి

కోటం చంద్రశేఖర్
9492043348






తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

శనివారం
06.04.2024

Follow :










# ఐదు న్యాయాలు.. పాతిక గ్యారెంటీలు

**న్యాయ్‌పత్రపేరుతో మేనిఫెస్టో ప్రకటన**

**విడుదలకు వేదిక కానున్న తుక్కుగూడ**

**మేనిఫెస్టోలోని అంశాలను ప్రకటించిన కాంగ్రెస్ అగ్రనేతలు**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఈ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజాకర్షక మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వచ్చింది. అన్ని వర్గాలను అక్కున చేర్చుకుని ముందుకు సాగే లక్ష్యంతో ఆకర్షణీయమైన, ఆచరణసాధ్య మైన హామీలను పొందుపర్చిన మేనిఫెస్టోను ప్రకటించింది. ఇప్పటికే పార్లమెంట్ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సిద్ధమైంది. 48 పేజీలతో కూడిన మ్యానిఫెస్టోను పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో కలిసి విడుదల చేశారు. దేశ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అవసరమయ్యే విధంగా పంటకు

మిగతా 4లో..

- పంటలకు కనీస మద్దతు ధరలు
- వ్యవసాయ పరికరాలపై జీఎస్టీ రద్దు
- మహిళలకు ఉద్యోగాల్లో 50% రిజర్వేషన్లు
- దేశవ్యాప్తంగా కులగణన నిర్వహణ
- విద్యారుణాల రద్దుకు నిర్ణయం
- పెట్రోల్,డీజిల్ ధరల తగ్గింపు..
- ప్రతి పేదకుటుంబానికి ఏటా రూ.లక్ష నగదు
- యువతకు 30 లక్షల ఉద్యోగాల కల్పన
- రిజర్వేషన్లపై 50% పరిమితి తొలగింపు
- రైల్వేల ప్రైవేటీకరణ నిలిపివేత..అగ్నిపథ్ రద్దు ఎలక్టోరల్ బాండ్స్,రఫేల్,పెగాసస్‌లపై విచారణ

## ప్రధాని అభ్యర్థిపై ఫలితాల తరవాతే నిర్ణయం:రాహుల్

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అందరి అంచనాలు తప్పుతాయని, ఇండియా కూటమి గన విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని ఎవరన్నది కూటమి నేతలు నిర్ణయిస్తారని అన్నారు. మీడియా ప్రచారం చేస్తున్నట్లుగా బిజెపి గెలుపు అసాధ్యమని అన్నారు. రాజ్యాంగం, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేయాలనుకుంటున్న



# జనజాతరకు తుక్కుగూడ సిద్ధం



**అసెంబ్లీ ఎన్నికల తరహాలో చరిత్ర సృష్టించాలి**

**పిలుపునిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**సభ ఏర్పాట్లు పరిశీలించిన సీఎం**

**హైదరాబాద్(జనంసాక్షి):**అసెంబ్లీ ఎన్నికల సమరాన్ని ఏ వేదిక నుంచి ప్రారంభించిందో.. అదే వేదిక నుంచి లోక్‌సభ ఎన్నికల శంఖారావాన్ని పూరిచేందుకు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సిద్ధమవుతోంది. బిఆర్ఎస్, బిజెపిలను తుంగలో తొక్కి తమ ప్రాబల్యం చాటుకోవడంతో పాటు, అత్యధిక పార్లమెంట్ సీట్లు లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు వేస్తోంది. వివిధ పథకాలతో ఇప్పటికే ప్రజల్లో మంచి పేరు సంపాదించుకున్న కాంగ్రెస్ శనివారం నాటి తుక్కుగూడ సభతో చరిత్ర సృష్టించాలని చూస్తోంది. జనజాతర సభ మోత

మిగతా 4లో..

## జైలులో కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి అనుమతి


**సమ్మతించిన రౌస్ అవెన్యూ కోర్టు**

**ఢిల్లీ మద్యం కేసులో మరో కీలక పరిణామం**

**దిల్లీ(జనంసాక్షి):** దిల్లీ మద్యం విధానం కేసులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన భారాస ఎమ్మెల్సీ కవితను ప్రశ్నించేందుకు అనుమతి కోరుతూ దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేయగా..అందుకు న్యాయస్థానం సమ్మతించింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా కవిత తిహాడ్ జైలులో



మిగతా 4లో..



## చల్లని కబురు

**ఈసారి నైరుతి రుతుపవనాలకు అన్నీ అనుకూల పరిస్థితులే..**

**భారత వాతావరణ శాఖ వెల్లడి**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** దేశంలో అనేక ప్రాంతాలు తీవ్ర ఎండను ఎదుర్కొంటున్న తరుణంలో ఊరటనిచ్చే అంశాన్ని చెప్పారు వాతావరణ శాస్త్రవేత్తలు. ఈ ఏడాది ఎల్‌నినో పరిస్థితులు

మిగతా 4లో..



## మాల్దీవులకు బియ్యం, చక్కెర

**ఎగుమతికి గ్రీన్‌సిగ్నల్**

**ఆంక్షలు సడలింలించిన భారత్**

**దిల్లీ(జనంసాక్షి):** మాల్దీవుల నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మహమ్మద్ ముయిజ్జు.. మొదటినుంచి భారత్‌పై వ్యతిరేక వైఖరి అవలంబిస్తోన్న విషయం తెలిసిందే. దీంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అయినప్పటికీ ద్వైపాక్షిక ఒప్పందాలను భారత్ గౌరవిస్తోంది. ఈక్రమంలో మాల్దీవుల కు నిత్యావసర వస్తువుల

మిగతా 4లో..

# మూడు పిల్లర్లు కూలితే ఏమైతది?

**ఏ ఉపద్రవం ముంచుకొచ్చింది? ● బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ అసహనం**

**పంటలకు నీరందించడంలో కొరవడిన ముందుచూపు ● నాలుగు నెలల్లోనే పాలన అస్తవ్యస్థం**

**రైతుబంధు, రుణమాఫీ, దళితబంధులు ఏమయ్యాయి? ● కాంగ్రెస్ ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు**

**కరీంనగర్ బ్యూరో/రాజన్నసిరిసిల్ల(జనంసాక్షి):** కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే వ్యవసాయరంగం సంక్షోభంలో పడిందని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖ ర్‌రావు అన్నారు. ఇది ముమ్మాటికి కాంగ్రెస్ వైఫల్యమేనని అన్నారు. నాలుగైదు నెలల్లోనే కరీంనగర్ ఏడారి అయ్యిందని అన్నారు. దళితబంధు,రుణమాఫీ, కళ్యాణలక్ష్మిలో తులం బంగారం వంటి హామీలను నెరవేర్చనందుకు వీరంతా క్రరుకాల్చి వాతలు పెట్టడం ఖాయమని



మిగతా 4లో..

# దంచికొడుతున్న ఎండలు

- తెలంగాణలో ఎల్లో అలర్ట్ జారీ
- 43 డిగ్రీలు దాటుతున్న పగటి ఉష్ణోగ్రతలు
- మధ్నాహ్నం వేళ బయటకు రావొద్దని హెచ్చరిక

**హైదరాబాద్(జనంసాక్షి):**ఎండలు మండిపోతున్నాయి. భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 43 డిగ్రీలు దాటుతున్నాయి. ఎండ తీవ్రతకు జనం అల్లాడు తున్నారు. అనూహ్యంగా పెరిగిన ఉష్ణోగ్రతలు.. ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. అడుగు తీసి బయట పెట్టాలంటే జంకుతున్నారు. శుక్రవారం నల్గొండ జిల్లాలోని ఇబ్రహీంపేటలో 43.5, కనగల్‌లో 43.4, మాడుగులపల్లిలో 43.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. అయితే ఏప్రిల్ మొదటి వారంలోనే 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు ముందుముందు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.తాజాగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో వచ్చే రెండురోజులు శని, ఆది



వడగాలులు వచ్చే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అదే సమయంలో ఎండల తీవ్రత సైతం రెండు, మూడు డిగ్రీలు అధికంగా ఉండే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలో ఎండలు 43 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయని.. ఉదయం 11 నుంచి సాయంత్రం 4.30 గంటలకు ప్రజలు బయటకు రావొద్దని పేర్కొంది.. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లే జాగ్రత్తలు తీసుకోవాలని.. ఆదివారం

మిగతా 9లో..




## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

**రెపో రేటును 6.5 శాతంగా కొనసాగింపు**

**ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్**

**ముంబై(జనంసాక్షి):** భారతీయ రిజర్వ్ బ్యాంకు కీలక వడ్డీ రేట్లను ప్రకటించింది. ఏడవసారి కూడా రెపో రేటును మా ర్చలేదు. రెపో రేటును 6.5 శాతం గా కొనసాగిస్తున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. రెపో రేటు యధాతథంగా ఉంచేందుకు

మిగతా 4లో..



## రష్యాకు ఎదురుదెబ్బ

**ఎయిర్‌బేస్‌పై విరుచుకుపడిన ఉక్రెయిన్**

**ఆరు యుద్ధ విమానాలు ధ్వంసం**

**మాస్కో(జనంసాక్షి):**ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎస్‌బీయూ, సైన్యం సంయుక్తంగా భారీ స్థాయిలో రష్యాపై దాడి చేశాయి. దక్షిణ రోస్టవ్‌లోని మొరోజోవ్స్క్ వైమానిక స్థావరంపై నిన్న రాత్రి జరిగిన ఈ దాడిలో ఆరు విమానాలు పూర్తిగా ధ్వంసం కాగా..మరో ఎనిమిది వరకు తీవ్రంగా దెబ్బతిన్నాయని బారెన్స్ వార్తా సంస్థ పేర్కొంది. డజన్ల సంఖ్యలో డ్రోన్లను ఉపయోగించినట్లు తెలుస్తోంది. తాము 44 డ్రోన్లను కూల్చివేశామని రష్యా రక్షణశాఖ పేర్కొంది. ఓ పవర్ సబ్‌స్టేషన్ కూడా ఈ దాడిలో దెబ్బతిన్నట్లు సమాచారం. ఈ వైమానిక స్థావరంలో మొత్తం సు-24, సు-34, ఇతర టాక్టికల్ బాంబర్ విమానాలను ఉంచుతారు. దీనిని రష్యా పైలట్లకు శిక్షణ ఇచ్చేందుకు వినియోగిస్తారు. భద్రతా దళాలకు చెందిన దాదాపు 20 మంది వరకు సిబ్బంది ఈ దాడిలో మరణించి ఉంటారని కీవ్ ఇండిపెండెంట్ అంచనా వేస్తోంది. రష్యా వాయుసేన శక్తిని ఈ దాడి గణనీయంగా తగ్గిస్తుందని ఉక్రెయిన్ చెబుతోంది. మొత్తం 53 డ్రోన్లను ఏకకాలంలో ప్రయోగించినట్లు సమాచారం. ఈ ఎయిర్‌బేస్ వద్ద భారీగా పేలుళ్లు జరుగుతున్న వీడియో వైరల్‌గా మారింది. మరోవైపు బెల్గరోడ్, కరుస్క్ వద్ద కూడా ఉక్రెయిన్ డ్రోన్లు దాడులకు యత్నించాయి.దాదాపు ఏడాది నుంచి రష్యా భూభాగంపై కూడా ఉక్రెయిన్ విజయవంతంగా దాడులు చేస్తోంది. ఈ మంగళవారం సెంట్రల్ టాటర్‌స్థాన్‌లోని ఓ భారీ చమురు కేంద్రం,

మిగతా 4లో..

**తొలి తెలుగు న్యూస్ రీడర్**

## శాంతి స్వరూప్ కన్నుమూత

**సీఎం రేవంత్ రెడ్డి సంతాపం**



**హైదరాబాద్(జనంసాక్షి):** తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ ఇక లేరు. హైదరాబాద్ యశోదా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచినట్లు ఆయన కుటుంబ సభ్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం శాంతిస్వరూప్ గుండె పోటుతో యశోదా ఆస్పత్రిలో చేరారు. శాంతిస్వరూప్ మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 1983 నవంబర్ 14న దూరదర్శన్ చానెల్‌లో శాంతి స్వరూప్ తెలుగులో తొలిసారి వార్తలు చదివారు. పదేండ్ల పాటు

మిగతా 4లో..

## ఎన్నికలతర్వాత 'ఏఐ'కు కళ్లెం

**నియంత్రణకు చట్టం తీసుకొస్తాం:కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం వేగంగా పెరుగుతున్న తరుణంలో ఈ సాంకేతికతపై నియంత్రణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అందులో భాగంగా ఏఐపై కొత్త చట్టాన్ని రూపొందించాలని చూస్తోంది. ఈవిషయాన్ని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసిన వెంటనే ఏఐ నియంత్రణకు చట్టం తీసుకొచ్చే చర్యలు ప్రారంభిస్తామని ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు."ఏఐ కోసం స్వీయ నియంత్రణ అనేది ఏమాత్రం సరిపోదు. ఇది చట్టబద్ధంగానే జరగాలని మేం భావిస్తున్నాం. ఎన్నికలు ముగిశాక ఈ ప్రక్రియను ప్రారంభిస్తాం" అని వైష్ణవ్ తెలిపారు. ఇప్పటికే పరిశ్రమ వర్గాలతో చర్చించామని, ఎన్నికల తర్వాత మరోసారి చర్చించి చట్టం తీసుకొస్తామన్నారు. సృజనాత్మకతకు, ఆవిష్కరణలకు విఘాతం కలగకుండా ఈ చట్టాన్ని తీసుకొస్తామన్నారు.



మిగతా 4లో..

## బీజేపీ నేతలకు మతిభ్రమించింది

- మాజీ మంత్రి కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు

**హైదరాబాద్(జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ నేతలకు మతి భ్రమించినట్లుందని మాజీ మంత్రి కెటిఆర్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలను లక్ష్యంగా చేసుకున్న బీజేపీ నాయకులకు మతిమరుపు ఎక్కువై పోయినట్లుందన్నారు. అసలు వారు ఏం మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదు. నోటికొచ్చినట్లు మాట్లాడుతూ అడ్డంగా బుక్కవుతున్నారు. సోషల్ మీడియాలో నవ్వుల పాలవుతున్నారు బీజేపీ నాయకులు. సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ మన దేశ ప్రధానులని ఓ ఇద్దరు బీజేపీ లీడర్స్ పేర్కొన్నారు. వీరి అజ్ఞానానికి దేశ ప్రజలందరూ నివ్వెరపోతున్నారు. ఇక ఆ ఇద్దరు బీజేపీ లీడర్స్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నార్త్‌కు చెందిన ఓ బీజేపీ అభ్యర్థేమో సుభాష్ చంద్రబోస్ మన దేశ



మిగతా 9లో..



## బ్యాగును చూసి.. ఆయుధమని పొరబడి..

**మానవతా సాయం చేస్తున్న సిబ్బందిపై దాడిని ఘోర తప్పిదంగా అంగీకరించిన ఇజ్రాయెల్**

**ఘటనకు బాధ్యులైన ఇద్దరు సైన్యాధికారులపై వేటు.. పలువురికి మందలింపు**

**టెల్అవీవ్(జనంసాక్షి):** ఇటీవల గాజాలో ఇజ్రాయెల్ జరిపిన డ్రోన్ దాడిలో మానవతా సాయం అందిస్తోన్న సిబ్బంది సహా ఏడుగురు మృతి చెందారు. ఈ ఘటనను అమెరికా సహా పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి.దీన్ని ఘోర తప్పిదంగా అంగీకరించిన ఇజ్రాయెల్.. తాజాగా దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ ఘటనకు బాధ్యులైన ఇద్దరు సైన్యాధికారులను విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించింది. మరో ముగ్గురిని మందలించినట్లు తెలిపింది. విశ్రాంత జనరల్ నేతృత్వంలో చేపట్టిన దర్యాప్తు నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. మరోసారి ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడతామని చెప్పింది.కీలక సమాచారాన్ని విశ్లేషించడంలో ఆ అధికారులు పొరపాటు చేశారని, మిలిటరీ నియమాలు ఉల్లంఘించారని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. "ట్రక్కుల్లో కాకుండా కార్లలో వెళ్తున్నట్లు సహాయక సిబ్బంది పంపిన సందేశాన్ని గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారు. ఆ వాహనాల్లో ఉగ్రవాదులు వెళ్తున్నట్లు తప్పుగా భావించారు.

మిగతా 4లో..

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06.04.2024



## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ భేటీ

**హైదరాబాద్(జనంసాక్షి):**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డితో తెలుగు రాష్ట్రాల గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ – గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి శుక్రవారం సీ.ఎం. నివాసంలో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు.సుస్థిర అభివృద్ధి మార్గాన్ని ఎంచుకున్న సీ.ఎం. రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రణాళికా బద్ధంగా కార్యాచరణను అమలు చేస్తున్నారని రాజేందర్ రెడ్డి అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలనను అందిస్తోందని, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలను అమలు చేయడం ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట నిలుపుకున్నారని డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు.రానున్న పార్లమెంటు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధిక ఎంపీ స్థానాలను గెలుచుకోవడం ఖాయమని రాజేందర్ రెడ్డి తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి గాంధీ సిద్ధాంతాలు అమలు చేస్తూ.. గాంధీ చూపిన మార్గంలో పయనిస్తున్నారని రాజేందర్ రెడ్డి కొనియాడారు.ఈ భేటీలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి, లోక కవి అందెశ్రీ కూడా ఉన్నారు.

## జైలులో కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి అనుమతి

ఉన్నందున ఆమెను ప్రశ్నించే ఒక రోజు ముందు జైలు అధికారులకు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. ప్రశ్నించే సమయంలో మహిళా కానిస్టేబుళ్లు ఉండాలని షరతు విధించింది. అలాగే, విచారణలో అన్ని నిబంధనలు పాటించాలని సూచించింది. ఈ కేసుకు సంబంధించి గతేడాది డిసెంబర్‌లో హైదరాబాద్‌లోని కవిత నివాసంలోనే సీబీఐ అధికారులు ఆమెను మూడు రోజుల పాటు విచారించిన విషయం తెలిసిందే.కోర్టు అనుమతి రావడంతో వచ్చే వారమే సీబీఐ అధికారులు కవితను ప్రశ్నించేందుకు అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గతంలో తాము నమోదు చేసిన వాంగ్మూలం, అప్రూవర్‌గా మారినవాళ్లు, ఇతర నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా ఆమెను ప్రశ్నించేందుకు సీబీఐ సిద్ధమవుతున్నట్లుగా సమాచారం. కవితను ప్రశ్నించి కొంత సమాచారం రాబట్టిన తర్వాత సీబీఐ ఈ కేసులో మరో ఛార్జిషీటు దాఖలు చేసే అవకాశం ఉంది

## చల్లని కబురు

తగ్గిపోవడం, యురేషియాలో తగ్గిన మంచు కవచంతో నైరుతి రుతుపవనాలు సానుకూలంగా ఉంటాయని భారత వాతావరణ శాఖ డైరెక్టర్ మృత్యుం జయ మహాపాత్ర తెలిపారు. "మనదేశంలో ఎల్ నినో క్షీణిస్తుండటం గుడ్ న్యూస్ లాంటిది. జూన్ నెల మొదలయ్యే సమయానికి ఎల్ నినో తగ్గిపోయే అవకాశం ఉంది. అదే జరిగితే నైరుతి రుతుపవనాలు యాక్టివ్ అయిపోతాయి. రుతుపవనాల సీజన్ జులై-సెప్టెంబర్ రెండో అర్ధభాగంలో మన దేశంలో లా నినా పరిస్థితులు ఏర్పడొచ్చు" అని ఆయన తెలిపారు.దేశంలో రుతుపవనాలపై ఉత్తర హిమాలయాలు, యురేషియా భూభాగంపై ఉండే మంచు కవచం ప్రభావం చూపిస్తాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర తెలిపారు. 'ఎల్ నినో' ఎఫెక్ట్? కూడా ఎక్కువగానే ఉంటుందని చెప్పారు. .

## బ్యాగును చూసి.. ఆయుధమని పొరబడి..

టెల్‌అవీవ్: ఇటీవల గాజాలో ఇజ్రాయెల్ జరిపిన డ్రోన్ దాడిలో మానవతా సాయం అందిస్తోన్న సిబ్బంది సహా ఏడుగురు మృతి చెందారు. ఈ ఘటనను అమెరికా సహా పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి.దీన్ని ఘోర తప్పిదంగా అంగీకరించిన ఇజ్రాయెల్.. తాజాగా దిద్దుబాటు చర్యలకు దిగింది. ఈ ఘటనకు బాధ్యులైన ఇద్దరు సైన్యాధికారులను విధుల నుంచి తొలగించినట్లు వెల్లడించింది. మరో ముగ్గురిని మందలించినట్లు తెలిపింది. విశ్రాంత జనరల్ నేతృత్వంలో చేపట్టిన దర్యాప్తు నివేదిక ఆధారంగా ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. మరోసారి ఇలాంటివి జరగకుండా జాగ్రత్త పడతామని చెప్పింది.కీలక సమాచారాన్ని విశ్లేషించడంలో ఆ అధికారులు పొరపాటు చేశారని, మిలిటరీ నియమాలు ఉల్లంఘించారని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. "ట్రక్కుల్లో కాకుండా కార్లలో వెళ్తున్నట్లు సహాయక సిబ్బంది పంపిన సందేశాన్ని గుర్తించడంలో అధికారులు విఫలమయ్యారు. ఆ వాహనాల్లో ఉగ్రవాదులు వెళ్తున్నట్లు తప్పుగా భావించారు. సైనిక నియమాల ప్రకారం.. దాడికి ముందు సంబంధిత లక్ష్యాలు దృశ్యపరంగా ముప్పుగా కనిపించాలి. అనేక కారణాలు దీనికి బలం చేకూర్చాలి. ఇక్కడ మాత్రం సహాయక సిబ్బంది కాన్వాయ్‌లో ఓ వ్యక్తి వద్ద ఆయుధం ఉన్నట్లు అస్పష్టమైన డ్రోన్ ఫుటేజీ ఆధారంగా ఓ మేజర్ గుర్తించాడు. ఆయన సూచన మేరకు ఓ కర్నల్ దాడులకు ఆదేశించాడు. అయితే.. ఆ మేజర్ పరిశీలన అవాస్తవమని దర్యాప్తులో తేలింది. బహుశా ఆ వ్యక్తి చేతిలో ఉన్నది బ్యాగ్ కావొచ్చు. మరోవైపు.. చీకటి పడినందున కార్లపై 'వరల్డ్ సెంట్రల్ కిచెన్' పదాలను డ్రోన్ ఆపరేటర్లు గుర్తించలేకపోయారు" అని వివరించింది.డ్రోన్ దాడిలో 'వరల్డ్ సెంట్రల్ కిచెన్' స్వచ్ఛందసంస్థకు చెందిన ఆరుగురు విదేశీ సహాయకులు, భారత సంతతికి చెందిన పాలస్తీనా డ్రైవర్ ఒకరు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. గాజాకు సముద్ర మార్గం ద్వారా వేల టన్నుల ఆహారాన్ని చేరవేస్తోన్న ఈ సంస్థ.. తాజా పరిణామంతో తక్షణం తమ సహాయ కార్యకలాపాలను నిలిపేస్తున్నట్లు ప్రకటించింది. మృతుల్లో ముగ్గురు బ్రిటన్‌వాసులతోపాటు ఆస్ట్రేలియా, పోలండ్, అమెరికా, కెనడాకు చెందినవారున్నారని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్- హమాస్ యుద్ధంలో ఇప్పటివరకు 220 మంది సహాయక సిబ్బంది మృతి చెందినట్లు ఐరాస తెలిపింది.

## రష్యాకు భారీ ఎదురుదెబ్బ

**మాస్కో(జనంసాక్షి):**ఉక్రెయిన్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎస్‌బీయూ, సైన్యం సంయుక్తంగా భారీ స్థాయిలో రష్యాపై దాడి చేశాయి. దక్షిణ రోస్టవ్‌లోని మోరోజోవ్స్క్ వైమానిక స్థావరంపై నిన్న రాత్రి జరిగిన ఈ దాడిలో ఆరు విమానాలు పూర్తిగా ధ్వంసం కాగా..మరో ఎనిమిది వరకు తీవ్రంగా దెబ్బతిన్నాయని బారెన్స్ వార్తా సంస్థ పేర్కొంది. డజన్ల సంఖ్యలో డ్రోన్లను ఉపయోగించినట్లు తెలుస్తోంది. తాము 44 డ్రోన్లను కూల్చివేశామని రష్యా రక్షణశాఖ పేర్కొంది. ఓ పవర్ సబ్‌స్టేషన్ కూడా ఈ దాడిలో దెబ్బతిన్నట్లు సమాచారం.ఈ వైమానిక స్థావరంలో మొత్తం సు-24, సు-34, ఇతర టాక్టికల్ బాంబర్ విమానాలను ఉంచుతారు. దీనిని రష్యా పైలట్లకు శిక్షణ ఇచ్చేందుకు వినియోగిస్తారు. భద్రతా దళాలకు చెందిన దాదాపు 20 మంది వరకు సిబ్బంది ఈ దాడిలో మరణించి ఉంటారని కీవ్ ఇండిపెండెంట్ అంచనా వేస్తోంది. రష్యా వాయుసేన శక్తిని ఈ దాడి గణనీయంగా తగ్గిస్తుందని ఉక్రెయిన్ చెబుతోంది. మొత్తం 53 డ్రోన్లను ఏకకాలంలో ప్రయోగించినట్లు సమా చారం. ఈ ఎయిర్‌బేస్ వద్ద భారీగా పేలుళ్ల జరుగుతున్న వీడి యో వైరల్‌గా మారింది. మరోవైపు బెల్గరోడ్, కరుస్క్ వద్ద కూడా ఉక్రెయిన్ డ్రోన్లు దాడులకు యత్నించాయి.దాదాపు ఏడాది నుంచి రష్యా భూభాగంపై కూడా ఉక్రెయిన్ విజయవంతంగా దాడులు చేస్తోంది. ఈ మంగళవారం సెంట్రల్ టాటర్‌స్టాన్‌లోని ఓ భారీ చమురు కేంద్రం, డ్రోన్ల అసెంబ్లింగ్ యూనిట్లపై కీవ్ విరుచుకుపడింది. మరోవైపు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ నాటోతో సంబంధాలు బాగా దిగజారాయన్నారు. ఇవి ప్రత్యక్ష పోరు స్థాయికి చేరినట్లు అభివర్ణించారు. కొన్నాళ్ల నుంచి అమెరికా నేతృత్వంలోని ఈ సైనిక కూటమి ఇప్పటికే ఉక్రెయిన్‌తో యుద్ధంలో చేరిందన్నారు.

# ఐదు న్యాయాలు.. పాతిక గ్యారెంటీలు

కనీస మద్దతు ధర నిర్ణయించి దానికి చట్ట భద్రత కల్పిస్తామని ఖర్గే హామీ ఇచ్చారు. కాంగ్రెస్ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోని విడుదల చేసింది. ఎన్నో రోజులుగా ఊరిస్తూ వచ్చిన పార్టీ మొత్తానికి హామీలను ప్రకటించింది. పాంచ్ న్యాయ్, పచ్చీస్ గ్యారెంటీ పేరుతో ఈ మేనిఫెస్టోని విడుదల చేసింది. మొత్తం 25 హామీలు వెల్లడించింది. సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలు చేర్చింది. దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని స్పష్టం చేసింది. దేశవ్యాప్తంగా 8 కోట్ల కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు పంపిణీ చేస్తామని వెల్లడించింది. రిజర్వేషన్‌లపై ప్రస్తుతం ఉన్న 50శాతం పరిమితిని తొలగిస్తామని హామీ ఇచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని తెలిపింది. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ మినహాయింపు ఇస్తామని హామీ ఇచ్చింది. రైల్వేల ప్రైవేటీకరణను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. యువతకు 30 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని వెల్లడించింది. అగ్నివీర్ స్కీమ్‌ని రద్దు చేస్తామని తెలిపింది. మహాలక్ష్మి పథకం ద్వారా పేద కుటుంబానికి ఏడాదికి రూ.లక్ష నగదు అందిస్తామని హామీ ఇచ్చింది. కనీస మద్దతు ధరకు లీగల్ గ్యారెంటీ కూడా ఈ హామీల జాబితాలో ఉంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని మరో ఆసక్తికర హామీని చేర్చింది. యువకులు, మహిళలతో పాటు రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఈ మేనిఫెస్టోని రూపొందించింది కాంగ్రెస్. అన్ని వర్గాలకూ సమన్యాయం జరిగేలా చూస్తామన్న సంకేతమిచ్చేలా పాంచ్ న్యాయ్ పేరిట ఈ హామీలను తయారు చేసింది. యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్, హిస్సేదారి న్యాయ్ పేరిట వీటిని ప్రకటించింది. దేశవ్యాప్తంగా కులగణన చేపడ తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఈ డేటా ఆధారంగా ఆయా వర్గాల సంక్షేమానికి సహకరిస్తామని వెల్లడిం చింది. రిజర్వేషన్‌లపై ఇప్పటి వరకూ ఉన్న 50 శాతం పరిమితి తొలగిస్తామని స్పష్టం చేసింది. దీంతో షెడ్యూల్ తెగలు,షెడ్యూల్ కులాలకు మేలు జరుగుతుందని వివరించింది. కులగణన తరవాత ఈ 50 శాతం పరిమితిని తొలగించేలా రాజ్యాంగంలో సవరణలు చేస్తామని తెలిపింది. ఆర్థికంగా వెనకబడిన వర్గాలకి చెందిన వాళ్లకి విద్యాసంస్థలు, ఉద్యోగాల్లో 10శాతం రిజర్వేషన్‌లు కల్పిస్తామని వెల్లడించింది. . ప్రభుత్వ రంగ సంస్థల్లో కాంట్రాక్ట్ ఉద్యోగాల్ని రెగ్యులరైజ్ చేయడాన్ని రద్దు చేస్తామని కాంగ్రెస్ వెల్లడించింది. ఎలక్టోరల్ బాండ్స్‌పై విచారణతో పాటు పెగాసస్, రఫేల్ అంశాలపైనా పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని హామీ ఇచ్చింది. అగ్నివీర్ పథకాన్ని రద్దు చేస్తామని స్పష్టం చేసింది. పాతపద్ధతిలోనే ఆర్మీ రిక్రూట్‌మెంట్ చేస్తామని వెల్లడించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు వ్యవసాయ పరికరాలపై జీఎస్టీని మినహాయిస్తామని హామీ ఇచ్చింది. దేశవ్యాప్తంగా రైతు రుణమాఫీ చేస్తామని వెల్లడించారు. వ్యవసాయ పరికరాలకు జీఎస్టీ రద్దు చేస్తామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద రోజుకు రూ. 4 వందలు ఇస్తామని హామీ ఇచ్చారు. మ్యానిఫెస్టోలో సామాజిక సంక్షేమ పథకాలతో పాటు 25 గ్యారెంటీలను పొందుపరిచారు. ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, సంక్షేమ సూత్రాలపై దీనిని రూపొందించినట్లు మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ చిదంబరం వివరించారు. గత పదేళ్లుగా ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని, అన్నిరంగాల్లో విధ్వంసం జరిగిందని ఆయన అన్నారు. అధికారంలోకి రాగానే పేదల జీవితాల్లో వెలుగులు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడారు. మా మేనిఫెస్టోను పేదలకు అంకితం చేస్తున్నాం. దేశ రాజకీయ చరిత్రలో న్యాయ పత్రాలుగా దీనిని ప్రజలు గుర్తుంచుకుంటారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'లో అందిస్తామన్న ఐదు న్యాయాలు, 25 గ్యారంటీలు దీనిలో ఉన్నాయి. 'యువ న్యాయ్' కింద ప్రతి విద్యావంతుడికి అప్రెంటీస్‌గా పనిచేసే అవకాశం కల్పిస్తాం. దీని కోసం ఒక్కొక్కరిపై రూ.లక్ష వెచ్చిస్తాం. 'మహిళా న్యాయ్' కింద పేద ఇంటి ఆడవారికి ఏటా రూ.లక్ష సాయం చేస్తాం. 'కిసాన్ న్యాయ్' కింద రైతులకు రుణమాఫీ, ఎంఎస్పీ చట్టాలకు హామీ ఇస్తున్నాం. 'శ్రామిక్ న్యాయ్' కింద ఉపాధి హామీ పథకంలో కనీసం రూ.400 వేతనం ఇస్తాం. 'హిస్సేదార్ న్యాయ్'లో సామాజిక, ఆర్థిక సమానతల కోసం జాతీయ జనగణన చేపడతాం. ఇది ఎవరికీ వ్యతిరేకంగా కాదు. కేవలం ప్రజల స్థితిగతులపై అవగాహన కోసమే చేపడుతున్నాం. రాష్ట్రాలకు అందాల్సిన నిధులను ఇస్తాం. 'రక్షా న్యాయ్' కింద విదేశీ వ్యవహారాల్లో కూడా మార్పులు తీసుకొస్తాం. మేం చేయగలిగిన అంశాలనే మేనిఫెస్టోలో చేర్చామని అన్నారు. మోదీ హయాంలో ఒక్కటైనా పెద్ద ఫ్యాక్టరీ

**ఏర్పాటు చేసి ఉద్యోగాలు ఇచ్చారా..?**

కేవలం తిట్లు తప్పితే ఆయన పాలనలో మరేమీ వినలేదు. విపక్ష నేతలను జైళ్లలో పెడుతున్నారు. ఎన్నికల్లో అందరికీ సమాన అవకాశాలు కల్పించడంలేదు. మా పార్టీపై రూ.3,500 కోట్ల జరిమానాలు విధించారు. నేడు మాపై జరిగినవి.. రేపు మీడియాపై జరగవచ్చు. దేశ ప్రజాస్వామ్యాన్ని బతికించేందుకు ప్రజలు ఏకమై పోరాడి మోదీని గద్దె దించాలి. కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ హామీలును వారి వద్దకు చేర్చాలి. అవినీతిపరులను పార్టీలో చేర్చుకొని భాజపా మమ్మల్ని నిందిస్తోంది. ప్రధాని ఇప్పటి వరకు భయపడి మణిపుర్ వెళ్లలేదు.. మా నేత రాహుల్ అక్కడికి వెళ్లారు. భయపడే నేత దేశానికి మంచి చేయలేరని ఖర్గే పేర్కొన్నారు. వర్కింగ్ కమిటీలో పూర్తిస్థాయిలో చర్చించి మేనిఫెస్టోను తయారు చేసినట్లు పార్టీ నేత, దీని కమిటీ ఛైర్మన్ పి.చిదంబరం తెలిపారు. గత పదేళ్లలో అన్ని రకాల న్యాయాలు ప్రజలకు అందలేదని ఆయన విమర్శిం చారు. ప్రభుత్వ సంస్థలను పనిచేయనీయకపోవడం, బలహీన వర్గాల అణచివేత కొనసాగుతోందన్నారు. పార్లమెంట్ వ్యవస్థను కూడా బలహీనపర్చారని ఆరోపించారు. గత పదేళ్లలో దేశానికి జరిగిన నష్టాన్ని పూడ్చేలా మేనిఫెస్టోను సిద్ధం చేసినట్లు తెలిపారు. 'వర్క్, వెల్త్, వెల్ఫేర్'(ఉద్యోగాలు, సంపద, సంక్షేమం)ను ప్రజలకు అందిస్తామన్నారు. యూపీఏ తొలి విడత పాలనలో 8.5 శాతం వృద్ధి సాధించామని తెలిపారు. గత పదేళ్లలో దేశం 5.9 శాతం మాత్రమే వృద్ధి సాధించిందని గుర్తు చేశారు. యూపీఏ ప్రభుత్వం 24 కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తెచ్చిందని.. 2024లో అధికారం చేపట్టాక మరో 23 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పిస్తామని చిదంబరం పేర్కొన్నారు. మార్చి 15 నాటికి ఉన్న విద్యా రుణాల మొత్తం రద్దు చేస్తాం. ఆ సొమ్మును ప్రభుత్వమే బ్యాంకులకు చెల్లిస్తుంది. మైనార్టీలకు వస్త్రధారణ, ఆహారం, భాష, పర్సనల్ లాను ఎంచుకొనే హక్కు ఇస్తాం. తప్పుడు వార్తల నియంత్రణకు 1978 నాటి ప్రెస్ కౌన్సిల్ ఇండియా చట్టాన్ని సవరిస్తాం అని వెల్లడించారు.

## ప్రధాని ఎవరన్నది ఫలితాల తరవాతే నిర్ణయం

శక్తులకు, వాటిని పరిరక్షించేందుకు నడుం బిగించిన శక్తులకు మధ్య జరుగుతున్న పోరాటమే 2024 లోక్‌సభ ఎన్నికలని కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ అన్నారు. ఎన్నికల తర్వాతే 'ఇండియా' కూటమి ప్రధాన మంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. శుక్రవారం నాడిక్కడ పార్టీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన అనంతరం రాహుల్ మాట్లాడుతూ, మీడియా ప్రచారం చేస్తున్నట్టు కాకుండా చాలా పోటీపోటీగా ఈ ఎన్నికలు ఉండనున్నాయని, ఎన్నికల్లో ఇండియా' కూటమి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2004లోనూ 'ఇండియా షైనింగ్' అంటూ బీజేపీ సారథ్యంలోని ఎన్డీయే ప్రచారం చేశారని, అయితే అప్పటి ఎన్నికల్లో ఎవరు గెలిచారో అందరికీ తెలిసిందేనని, బీజేపీ ఓటమి చవిచూస్తే ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. సైద్ధాంతిక పరమైన ఎన్నికలు గానే 'ఇండియా' కూటమి ఈసారి ఎన్నికల బరిలోకి దిగుతోందని, ఎన్నికల తర్వాతే ప్రధాన మంత్రి అభ్యర్థి ఎంపిక ఉంటుందని చెప్పారు. కాంగ్రెస్ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో పలు కీలకాంశాలు చోటుచేసుకున్నాయి. 'పాంచ్ న్యాయ్' సూత్రం ఆధారంగా ఒక్కోన్యాయ్ కింద ఐదు హామీలు చొప్పున మొత్తం 25 హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. రైతు న్యాయం, మహిళా న్యాయం, యువత న్యాయం, కార్మిక న్యాయం, భాగస్వామ్య న్యాయం వంటి ఐదు న్యాయ్‌లు ఇందులో ఉన్నాయి. పేద మహిళలకు ఏటా లక్ష రూపాయలు, కేంద్ర ప్రభుత్వ కొత్త ఉద్యోగాల్లో 50 శాతం మహిళా రిజర్వేషన్లు, కులగణన నిర్వహించడం, రిజర్వేషన్లపై ఉన్న 50 శాతం పరిమితిని రద్దు చేయడం, రైతులకు కనీస మద్దతు ధర, రుణమాఫీ కమిషన్ ఏర్పాటు, కార్మికులకు ఆరోగ్యంపై హక్కుల కల్పన వంటి హామీలు ఇందులో ఉన్నాయి.

## రష్యాకు భారీ ఎదురుదెబ్బ

డ్రోన్ల అసెంబ్లింగ్ యూనిట్లపై కీవ్ విరుచుకుపడింది. మరోవైపు క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ నాటోతో సంబంధాలు బాగా దిగజారాయన్నారు. ఇవి ప్రత్యక్ష పోరు స్థాయికి చేరినట్లు అభివర్ణించారు. కొన్నాళ్ల నుంచి అమెరికా నేతృత్వంలోని ఈ సైనిక కూటమి ఇప్పటికే ఉక్రెయిన్‌తో యుద్ధంలో చేరిందన్నారు. ఇది రష్యా సరిహద్దుల్లోకి వస్తోందని వ్యాఖ్యానించారు.100 బిలియన్ యూరోలు ఉక్రెయిన్‌లో పెట్టుబడి పెట్టాలని నాటో సెక్రటరీ జనరల్ జేన్స్ స్టోల్టెన్‌బర్గ్ వ్యాఖ్యల నేపథ్యంలో పెస్కోవ్ ఈవిధంగా స్పందించారు. ఇప్పటికే నాటో సభ్య దేశమైన ఫ్రాన్స్ ప్రత్యక్షంగా బలగాలను ఉక్రెయిన్‌కు పంపేందుకు సంసిద్ధత వ్యక్తంచేసింది.

## ఎన్నికల తర్వాత 'ఏఐ'కు కళ్లెం

ఏఐ ద్వారా రూపొందించిన డీప్‌ఫేక్ వీడియోలు.. వైరల్‌గా మారాయి. పలువురు సినీ ప్రముఖులు బాధితులయ్యారు. దీంతో నియంత్రణకు చట్టం తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమవుతోంది.

## మాల్దీవులకు బియ్యం, చక్కెర

ఎగుమతిపై ఉన్న ఆంక్షలను తొలగించింది. బియ్యం, చక్కెర, ఉల్లిపాయలు, గోధుమపిండి వంటి వస్తువులను నిర్దిష్ట స్థాయిలో ఎగుమతి చేసేందుకు సిద్ధమైంది.లోక్‌సభ ఎన్నికల ముందు స్థానికంగా పెరుగుతోన్న నిత్యావసర ధరలకు కళ్లెం వేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులోభాగంగా బియ్యం, చక్కెర, ఉల్లి ఎగుమతులపై నిషేధం విధించింది. ఈక్రమంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇరుదేశాల మధ్య జరిగిన ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా వీటి ఎగుమతులపై మినహాయింపు ఇస్తున్నట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ తెలిపింది. మాల్దీవులకు 1,24,218 మెట్రిక్ టన్నుల బియ్యం, 1,09,162 టన్నుల గోధుమ పిండి, 64,494 టన్నుల చక్కెర, 21,513 టన్నుల బంగాళదుంప, 35,749 టన్నుల ఉల్లి, 42.75 కోట్ల కోడిగుడ్లు ఎగుమతి చేసేందుకు భారత్ అనుమతించింది. వీటితోపాటు 10లక్షల టన్నుల కంకర, ఇసుక కూడా ఎగుమతి చేయనుంది. ఇదిలాఉంటే, చైనా అనుకూల పంథాను అనుసరిస్తోన్న మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు.. భారత్‌తో కఠినంగా వ్యవహరిస్తున్నారు. తమ భూభాగం నుంచి భారత సైనిక దళాలు వెళ్లిపోవాలంటూ మొదట్లో హెచ్చరించడం ఇరుదేశాల సంబంధాలపై ప్రభావం చూపింది.

## బ్యాగును చూసి.. ఆయుధమని పొరబడి..

సైనిక నియమాల ప్రకారం.. దాడికి ముందు సంబంధిత లక్ష్యాలు దృశ్యపరంగా ముప్పుగా కనిపించాలి. అనేక కారణాలు దీనికి బలం చేకూర్చాలి. ఇక్కడ మాత్రం సహాయక సిబ్బంది కాన్వాయ్‌లో ఓ వ్యక్తి వద్ద ఆయుధం ఉన్నట్లు అస్పష్టమైన డ్రోన్ ఫుటేజీ ఆధారంగా ఓ మేజర్ గుర్తించాడు. ఆయన సూచన మేరకు ఓ కర్నల్ దాడులకు ఆదేశించాడు. అయితే.. ఆ మేజర్ పరిశీలన అవాస్తవమని దర్యాప్తులో తేలింది. బహుశా ఆ వ్యక్తి చేతిలో ఉన్నది బ్యాగ్ కావొచ్చు. మరోవైపు.. చీకటి పడినందున కార్లపై 'వరల్డ్ సెంట్రల్ కిచెన్' పదాలను డ్రోన్ ఆపరేటర్లు గుర్తించలేకపోయారు" అని వివరించింది

## తొలి తెలుగు న్యూస్ రీడర్ శాంతి స్వరూప్ కన్నుమూత

టెలీప్రాంప్టర్ లేకుండా పేపర్ చూసి వార్తలు ప్రజలకు వినిపించారు. తొలి తెలుగు న్యూస్ రీడర్‌గా చెరగని ముద్ర వేశారు. 2011లో పదవీ విరమణ చేసే వరకు శాంతి స్వరూప్ వార్తలు చదివారు. లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును కూడా ఆయన అందుకున్నారు. శాంతిస్వరూప్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. తొలి తరం న్యూస్ రీడర్‌గా తెలుగు ప్రజలు అందరికీ సుపరిచితులైన శాంతి స్వరూప్ మరణం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాపం ప్రకటించారు. 1983 నుంచి న్యూస్ రీడర్‌గా శాంతి స్వరూప్ తనదైన ముద్ర వేసుకున్నారని రేవంత్ కొనియాడారు. సుదీర్ఘ కాలం పాటు దూరదర్శన్ ద్వారా ఆయన అందించిన సేవలు తెలుగు రాష్ట్రాల ప్రజలకు చిరస్మరణీయం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థన. కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి అని రేవంత్ పేర్కొన్నారు. దూరదర్శన్ న్యూస్ రీడర్ శాంతిస్వరూప్ మృతిపై బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. టీవీలో వార్తలను చదివే తొలితరం న్యూస్ రీడర్‌గా శాంతిస్వరూప్ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు పొందారని కేసీఆర్ తెలిపారు. మీడియా రంగంలో ఆయన తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. శాంతిస్వరూప్ కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## యధాతథంగా ద్రవ్య పరపతి విధానం

ద్రవ్య పరపతి కమిటీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఆర్థికవృద్ధి గాడిలో పడిందన్నారు. అన్ని అంచనాలను దాటి వేస్తున్నామన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ద్రవ్యోల్బణం 5.1 శాతంగా ఉందన్నారు. డిసెంబర్ 5.7 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం రెండు నెలల్లోనే 5.1 శాతానికి తగ్గినట్లు ఆయన చెప్పారు. ద్రవ్యోల్బణాన్ని 4 శాతానికి తీసుకువచ్చే ప్రక్రియలు కొనసాగుతున్నట్లు ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత్ దాస్ తెలిపారు. జీడీపీ అంచనాల గురించి కూడా శక్తికాంత్ దాస్ కీలక ప్రకటన చేశారు. 2024-25 సంవత్సరానికి చెందిన జీడీపీ వృద్ధి రేటు 7 శాతంగా ఉంటుందని ఆయన అంచనా వేశారు. రిస్క్‌ల న్నీ ప్రస్తుతం సమతుల్యంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఇకపోతే ప్రభుత్వ బాండ్లు లేదా సెక్యూరిటీల్లో పెట్టుబ డులు పెట్టడం మరింత సులువు కానుంది. రిటైల్ ఇన్వె స్టర్ల కోసం కొత్తగా ఓ మొబైల్ యాప్ అందుబాటులోకిరాబోతోంది.

# జనజాతరకు తుక్కుగూడ సిద్ధం

మోగిస్తామని కాంగ్రెస్ అగ్రనేతలు ఢంకాబజాయించి చెబుతున్నారు. సభను విజయవంతం చేసేందుకు సిఎంతో సహా మంత్రులంతా రోజూ సందరిశించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. శనివారం జరిగే సభకు కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్, ప్రియాంక, ఖర్గే, వేణుగోపాల్ తదితరులు హాజరు కాబోతున్నారు. పార్టీ మేనిఫెస్టోను ఇక్కడే విడుదల చేయబోతున్నారు. మరోవైపు తుక్కుగూడను సెంటిమెంట్‌గా భావిస్తోంది కాంగ్రెస్ పార్టీ. అసెంబ్లీ ఎన్నికల్లో ఇక్కడ నుంచే ఎన్నికల సమరాన్ని ప్రారంభించి విజయం సాధించడంతో.. ఇప్పుడు ఈ జనజాతర సభతో చరిత్ర సృష్టించాలని అనుకుటున్నారు. మరోవైపు తుక్కుగూడ సభ తర్వాత కాంగ్రెస్ మరింత దూకుడుగా ముందుకెళ్తుందని ఆ పార్టీ శ్రేణులు భావిస్తున్నారు. టిక్కెట్ల కేటాయింపులో కొంత జాప్యం, ఒడిదుడుకులు, పోటీ చేసే అభ్యర్థులు లేకుండా పోవడం వంటి సమస్యలు ఉన్నా సత్తా చాటాలని సిఎం రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. పిసిసి చీఫ్‌గా, తెలంగా సిఎంగా ఆయనకు ఇది తొలి పరీక్షగా చెప్పుకోవాలి. మొత్తంగా తెలంగాణ కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికల ప్రచారానికి రెడీ అవుతోంది. అసెంబ్లీ ఎన్నికలు ఇచ్చిన ఉత్సాహంతో లోక్‌సభ ఎన్నికల్లోనూ భారీ విజయం సాధించాలన్న లక్ష్యంతో ముందుకెళ్తోంది. ఈ మేరకు ఏప్రిల్ 6వ తేదీ శనివారం నాడు హైదరాబాద్ శివారులోని తుక్కుగూడలో జనజాతర పేరుతో భారీ బహిరంగ నిర్వహించనుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ సభకి అగ్రనేతలు హాజరకానుండటంతో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జనజాతర బహిరంగ సభ జరగనుంది. వాహనాల పార్కింగ్‌కు సుమారు 300 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఈ సభకు ఆదిలాబాద్ మొదలు ఆలంపూర్ వరకు, జహీరాబాద్ నుంచి భద్రాచలం వరకు అన్నిగ్రామాలు, పట్టణాలు, నగరాల నుంచి ప్రజలను పెద్ద ఎత్తున తరలించడానికి ఏర్పాట్లు చేసుకుంటు న్నారు. కనీసం పది లక్షల మంది జనజాతరకు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ అంచనా వేస్తోంది. ఈ నేపథ్యంలోనే సభ ప్రాంగణాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఎంత పెద్ద మొత్తంలో ప్రజలు తరలివచ్చినా ఎటువంటి లోటుపాట్లు జరగొద్దని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మేనిఫెస్టో విడుదలతో పాటు దేశం మొత్తం జనజాతర సభ వైపు చూసేలా ఉంటుందన్నారు.





నీరులేక నిండుకున్న రాజరాజేశ్వర(మిడ్‌మానేరు) జలాశయాన్ని పరిశీలిస్తున్న గులాబీబాస్ కేసీఆర్

# మూడు పిల్లర్లు కూలితే ఏమైతది?

అన్నారు. పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండం అంటున్న వీరికి ఎన్నికల్లో బుద్ది చెప్పాలని పిలుపునిచ్చారుఅంటే ఇంట్లో ముసలమ్మ ముసలయ్య ఉంటే ఇద్దరికీ ఇస్తామని చెప్పిండ్రు. వాళ్లు ఇంకో 30 లక్షల మంది ఉన్నారు. అంటే మీరు ఎంతమందికి ఎగనామం పెట్టిండ్రు. ఒక నెల అయితే 2వేల పింఛన్లు ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగు వేలు లేవు.. మన్ను లేవు.. ఇంకా సిగ్గులేకుండా మీ పాలనను రిఫరెండం అని చెబుతారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గలీజ్‌గా మాట్లాడుతున్నాడరని కేసీఆర్ మండి పడ్డారు. ఓ ముఖ్యమంత్రి స్థాయిలో వంద రోజుల్లో 200 మంది రైతులు చనిపోయారని నేను చెబితే.. 48గంటల్లో వివరాలు ఇవ్వండి.. నష్టపరిహారం ఇస్తామన్నారు.

**మాజీ ముఖ్యమంత్రి పర్యటను పట్టించుకోని గ్రామస్తులు రైతులు**

**కరీంనగర్ బ్యూరో:**గతంలో మాదిరిగా, హంగులు, ఆర్భాటాలు, ప్రజానీరాజనాలకు దూరంగా మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు కరీంనగర్ పర్యటన ప్రారంభమైంది. కెసిఆర్ పొలం బాట కార్యక్రమానికి ప్రజానీకం నుండి స్పందన కరువైంది. పదేళ్లపాటు అధికారంలో ఉన్న నేత ప్రకృతి వైపరీత్యాలతో రైతులు ఎదుర్కొంటున్న పరిస్థితులను స్వయంగా పరిశీలించేందుకు శుక్రవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా పర్యటనకు శ్రీకారం చుట్టారు. కరీంనగర్ రూరల్ మండలం మొగ్ధంపూర్ గ్రామంలో నిర్ణీత సమయానికి ఉదయం 10 గంటలకు మాజీ ముఖ్యమంత్రి పర్యటన ప్రారంభం కావాల్సి ఉండగా, మధ్యాహ్నం వరకు ఆయన గ్రామానికి చేరుకోలేదు. ఉద్యమ నేతగా, పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన చంద్రశేఖర రావు తమ గ్రామానికి విచ్చేస్తున్నప్పటికీ, గ్రామస్తుల నుండి పెద్దగా స్పందన కనిపించలేదు. మీడియా హడావిడి మినహాయించి, కనీసం వందమంది స్థానికులు కూడా కేసీఆర్ సందర్శించే పంట పొలాల వద్ద అగుపించకపోవడం, ఈ పర్యటనకు ప్రజాస్పందన లేదన్న విషయాన్ని స్పష్టం చేస్తోంది. తమ సమస్యలను పరిశీలించేందుకు మాజీ ముఖ్యమంత్రి గ్రామానికి వస్తున్నప్పటికీ, స్థానిక రైతుల నుండి పెద్దగా స్పందన లేదు. అధికారంలో ఉన్నన్ని నాళ్ళు ఆకాశమార్గంలో, ఆర్భాటంతో సాగిన కెసిఆర్ పర్యటనలతో పోలిస్తే, శుక్రవారం నాటి కరీంనగర్ పర్యటన పేలవంగా కొనసాగింది. ఇటీవల ఉమ్మడి వరంగల్, నల్లగొండ జిల్లాలలో కెసిఆర్ జరిపిన పొలం బాట కార్యక్రమానికి అంతో ఇంతో స్పందన కనిపించినా, ఉద్యమాల పురిటిగడ్డగా, తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భావానికి వేదికగా నిలిచిన కరీంనగర్ లో మాజీ ముఖ్యమంత్రి పర్యటన ఇంత పేలవంగా జరగడం అధికారాంతమున.. నానుడిని గుర్తుకు తెప్పించింది. సాక్షాత్తు తమ పార్టీ అధినాయకుడు, రైతు సమస్యలను పరిశీలించేందుకు జిల్లా పర్యటనకు విచ్చేసినప్పటికీ, పార్టీ నేతలు జన సమీకరణ విషయంలో పెద్దగా దృష్టి సారించలేదు. ఓవైపు ఎన్నికల కోడ్ కారణంగా ముఖ్యమంత్రి పంట పొలాలు పరిశీలించే ప్రదేశంలో కనీస ఏర్పాట్లు చేయని పరిస్థితి. దీంతో వచ్చిన కొద్ది మంది సైతం మండుటెండల్లో ఆయన రాక కోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఓవైపు మాజీ ముఖ్యమంత్రి కరీంనగర్ పర్యటనపై అటు కాంగ్రెస్, ఇటు బిజెపి ఒకరోజు ముందే విమర్శనాస్త్రాలు సంధించాయి. పదేళ్ల అధికారంలో రైతుల సమస్యలు పట్టించుకోని ఆయన ఏ ముఖం పెట్టుకొని జిల్లాకు వస్తారని ప్రశ్నల వర్షం సంధించాయి. జిల్లా రైతులకు మొదట క్షమాపణ చెప్పి, ముక్కు భూమికి రాసి ఆ తర్వాత జిల్లాలో అడుగు పెట్టాలని ఆ రెండు పార్టీలు డిమాండ్ చేశాయి. లోక్‌సభ ఎన్నికల ముందు మాజీ ముఖ్యమంత్రి చేపట్టిన పొలం బాట బీఆర్ఎస్ కు అంతో ఇంతో మైలేజీ ఇస్తుందనుకుంటే, అటు జనం లేక, ఇటు రైతుల నుండి స్పందన లేక , కార్యక్రమం పరిసరాల్లో వేళ్లపై లెక్కించేంతమంది జనం లేక వెలవెల పోవడం ఆ పార్టీ వర్గాలు జీర్ణించుకోలేని పరిణామం. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకుడిలా పనిచేస్తా

- మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు



**పటాన్‌చెరు, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** నిత్యం జనంలోనే ఉంటూ ప్రజా సేవకుడిగా పనిచేస్తానని మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని పటాన్చెరు చైతన్య నగర్ కాలనీలో బాబు జగ్జీవన్ రామ్ కమ్యూనిటీ హాల్లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ఎంపీ అభ్యర్థి నీలం మధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అంటేనే సమానత్వం చూపే పార్టీ అని పేర్కొన్నారు.ఎంతో నమ్మకంతో తనకు కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చిందని, తన గెలుపునకు కృషి చేస్తే అందరికీ రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా, పటాన్‌చెరు పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, ఎస్ సి ఆర్ పి ఎస్ రుద్రారం శంకర్, డిసిసి కార్యదర్శి సామయ్య, నీరుడిరఘు, యాదయ్య, అనంతయ్య, రాములు శ్రీధర్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### హామీలు అమలు చేయాలంటే

## కొత్త నోట్లు ముద్రించాలి!

- కాంగ్రెస్ మేనిఫెస్టోపై కిషన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు




**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** కాంగ్రెస్ ప్రకటించిన హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ పార్టీ ఆఫీస్‌లో నోట్ల ముద్రణ ఏమైనా చేస్తారేమో... తెలియడం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేసిన విషయం తెలిసిందే. రైతులు, మహిళలు, యూత్ టార్గెట్‌గా ఈ మేనిఫెస్టోను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం విడుదల చేసింది. దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. శాసనసభ ఎన్నికల్లో డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన అనేక హామీలను ముందుగా కాంగ్రెస్ అమలు చేయాలన్నారు. యూత్ డిక్లరేషన్, మహిళ డిక్లరేషన్, ఎస్సీ.. ఎస్టీ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే ఇచ్చిన హామీలు ముందుగా అమలు చేయాలన్నారు. దళితుడని బాబూ జగ్జీవన్ రామ్‌ను ప్రధాని కాకుండా కాంగ్రెస్ అడ్డుకుందన్నారు. కాంగ్రెస్ అప్రజాస్వామిక విధానాలను జగ్జీవన్ రామ్ వ్యతిరేకించారన్నారు. ప్రజల హక్కులను పరిరక్షించటానికి జగ్జీవన్ రామ్ పోరాటం చేశారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళి అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

# 'గడ్డం' గట్టేక్కనా?

### అందరిదృష్టి పెద్దపల్లిపైనే

- వివేక్ కుటుంబ నుంచి బరిలో యువనేత
- పోటాపోటీగా ముగ్గురు నేతల ప్రచారం




**పెద్దపల్లి, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** పెద్దపల్లి పార్లమెంట్‌లో త్రిముఖ పోరు సాగుతోంది. గత ఎన్నికల్లో గెలిచిన బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి బిజెపిలో చేరారు. దీంతో ఇక్కడ మాజీమంత్రి కొప్పులకు బిఆర్ఎస్ టిక్కెట్ కేటాయించింది. కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యే వివేక తనయుడు గడ్డం వంశీకృష్ణ బరిలో ఉన్నారు. సమయం దగ్గర పడుతున్న కొద్దీ ప్రచారంలో వేడి అందుకుంది. గెలుపుపై ఎవరిధీమా వారు వ్యకం చేసుకుంటూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు. పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో అందరూ కాంగ్రెస్ ఎంఎల్‌ఎలే ఉన్నారు. అయినప్పటికీ అక్కడ హోరాహోరీ పోరు కొనసాగనుంది. కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ, బిఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, బిజెపి నుండి గోమాస శ్రీనివాస్ బరిలో నిలిచారు. వంశీకృష్ణ రాజకీయ కుటుంబం నుండి వచ్చినప్పటికీ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల వారితో పోల్చితే రాజకీయ అనుభవం మాత్రం తక్కువే. ప్రధాని మోడీ చేసిన అభివృద్ధిని కళ్ళముందే కనబడుతోందని, అందులో భాగమే ఎరువుల ఫ్యాక్టరీ అని చెప్పుకుంటూ బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ తన ప్రచారంలో ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికలలో అధికార భరోసా ఒకరిది, సెంట్ మెంట్‌పై మరొకరు, సానుభూతి పవనాలపై ఇంకొకరు గెలుస్తామంటూ ఎవరి ధీమా వారే వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉంది మా పార్టే..అందరి అండదండలతో భారీ మెజార్టీతో గెలిచి తీరుతా'నని కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ చెప్పుకుంటూ ముందుకు సాగుతున్నారు. మాలలకే కాంగ్రెస్ పెద్దపీట వేస్తుందని ..పెద్దపల్లి సీటు మార్చి మాదిగలకు ఇవ్వాలని ఇటీవలే ధర్నా చేశారు. లేకుంటే మాదిగల ఓట్లు కాంగ్రెస్‌కు పడవని అధిష్ఠానానికి తేల్చిచెప్పారు. మరోవైపు మంత్రి శ్రీధర్ బాబు, వంశీ కృష్ణను అందరి సహకారంతో మంచి మెజార్టీతో గెలిపించుకుంటామని అంటున్నారు. బిఆర్ఎస్ నుండి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ బరిలో నిలిచారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ధర్మపురి నుంచి పోటీ చేసిన ఆయన ఓటమి చెందారు. కార్మిక లీడర్ అయినా..ఈశ్వర్‌కు పెద్దపల్లి జిల్లాపై మంచి పట్టున్న ..పట్టుకొని ఉంటున్న వ్యక్తిగా పేరుంది. కోల్ బెల్ట్ ఏరియాలో అందరివాడుగా ముద్రపడిన మంచి రాజకీయ నేత..ఎవరి మనసు నొప్పించకుండా మెప్పించేవారని ఆ ప్రాంత ప్రజల్లో పేరుంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయారని ఆయనపై సానుభూతి పవనాలు వీస్తున్నాయని అందరి నోటా అదే మాట. బొగ్గు గనీని ప్రాంతాలైన గోదావరిఖని, బెల్లంపల్లి, మంచిర్యాల, చెన్నూర్ సెగ్మెంట్లలో కార్మిక లోకమంతా ఈశ్వర్‌కు మద్దతుగా నిలుస్తుందని, ధర్మపురిలో కూడా పూర్తిగా సానుభూతి ఉంటుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఒకే కుటుంబంలో ఇప్పటికే ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యేలుగా ఉన్నారని, తనకు ఎంపిగా అవకాశం ఇవ్వాలని కొప్పుల ప్రచారాస్త్రంగా మలిచి ముమ్మరంగా తిరుగుతున్నారు. బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ గతంలో పెద్దపల్లి పార్లమెంట్ నుండి పోటీపడ్డారు. దేశంలో మోడీ గాలీ వీస్తోందని ధీమాతో ఉన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రజలతో మమేకం అవుతూనే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తూ ముందుకు సాగుతున్నారు.

## తుక్కుగూడకు తరలిరావాలి

- లోక్‌సభ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కర్త సుప్రభాతరావు
- ఏఐసీసీ ఎన్నికల మేనిఫెస్టోను కార్యకర్తలు ప్రజలకు చేరవేయాలి : సుడా ఛైర్మెన్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 05 (జనం సాక్షి) :** తుక్కు గూడ సభ వేదికగా రాబోయే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టోను విడుదల చేయనున్న సందర్భంగా 10లక్షల మందితో నేడు తుక్కు గూడలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని లోక్ సభ ఎన్నికల కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పిసిసి సమన్వయకర్త సుప్రభాత రావు కోరారు. కరీంనగర్ డిసిసి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ లోక్ సభ అభ్యర్థిని గెలిపించడం కోసం జిల్లా మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌ల నాయకత్వంలో మానకొండూర్ ఎమ్మెల్యే, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో కరీంనగర్ నియోజక వర్గం నుండి నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ నియోజక వర్గం నుండి 1000 మందిని తరలించడం కోసం బస్సులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సభ విజయవంతం కోసం నాయకులు, కార్యకర్తలు సమన్వయ పరుచుకొని, సభలో మన నాయకులు చేయనున్న ప్రసంగాలను, అన్ని విషయాలను, పార్టీ కార్యకర్తలు ప్రజలకు చెరవేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ పత్రిక విలేకరుల సమావేశంలో పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రావన్ నాయక్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎస్.కె. సిరాజు హుస్సేన్, కార్యదర్శి సిరికొండ శివప్రసాద్, నాయకులు కొట్టే ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌లో చేరిన మహబూబ్ అలీ

**గద్వాల, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం క్రియాశీలకంగా పనిచేసిన ఉద్యమ కారుడు, మల్దకల్ మాజీ కో-ఆప్షన్ సభ్యులు మహబూబ్ అలీ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గద్వాల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సరిత తిరుపతయ్య ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మల్లు రవి, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓ బెదుళ్ళ కోత్వాల్ సమక్షంలో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. మల్దకల్ మండలం కుర్తిరవల్ చెర్వు గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుర్వ భగవంత్ వారితో ఉన్నారు. మహబూబ్ అలీతోపాటు ఉద్యమ యువ నాయకులు కర్ణాకర్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు గజ్జలన్న, ఎంటీ రాముడు, కర్వ కిష్టప్ప, చిన్న కిష్టప్ప, ఎర్ర కిష్టప్ప, తదితరులు పార్టీలో చేరారు.

## కరీంనగర్‌లో కేసీఆర్‌ది మొసలి కన్నీరు

- అధికారంలో ఉన్నప్పుడు పంట నష్టపరిహారం ఇస్తానని మోసం చేశావ్
- కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ రాజకీయాలకు కాలం చెల్లింది
- కరీంనగర్ పార్లమెంటు బీజేపీ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గతంలో రామడుగు వచ్చిన సందర్భంలో పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటానని, పంట నష్టపరిహారం 10,000 అందిస్తామని మాటతప్పారని రైతులను మోసం చేశారని ఇప్పుడు అధికారం కోల్పోయాక రైతుల పేరిట మళ్లీ ముసలి కన్నీరు కరుస్తున్నారని బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. శుక్రవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ... నాడు ముఖ్యమంత్రి హొదాలో కెసిఆర్ ప్రకటించిన పంట నష్ట పరిహారానికి నేటికీ గతి లేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులు నష్టపోతే ఆదుకోవాల్సిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం చోద్యం చూసిందని, నేడు రైతుల పేరిట రాజకీయం మొదలుపెట్టిందన్నారు. కరీంనగర్ మండలం ముగ్దూంపూర్ పంట పొలాలను పరిశీలించడానికి వచ్చిన కెసిఆర్ కు రైతుల కష్టాలు ఇప్పుడు తెలిసాయా..? పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి కేంద్ర ప్రభుత్వం పసల్ బీమా యోజన పథకాన్ని తీసుకువచ్చిన నాడు అమలు చేయలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రైతుబంధు ఒక్కటే సర్వరోగ నివారిణి అనే విధంగా కెసిఆర్ ప్రభుత్వం నాడు వ్యవహరించిందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం పంటల బీమాను అమలు చేయలేదని, పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వలేదని, సబ్సిడీపై విత్తనాలు సరఫరా చేయలేదని, రైతులకు కలిగే అనేక ప్రయోజనాలపై కోతలు విధించిందన్నారు. రైతుల పాలిట కెసిఆర్ ప్రభుత్వం నాడు కొనసాగించిన విధానాలు ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష నేతగా రైతుల గురించి మాట్లాడి రాజకీయాలు చేయకుండా, రైతుల సమస్య పరిష్కారం కోసం తగిన కృషి చేస్తే మంచిదన్నారు.

# ఐపిఎల్ టిక్కెట్ల బ్లాక్ దందా

- హెచ్‌సిఎ తీరుపై దానం ఆగ్రహం
- సిఎంకు ఫిర్యాదు చేస్తానని వెల్లడి




**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** ఐపీఎల్ టికెట్ల అమ్మకంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంహైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు టికెట్స్ దొరకకపోవడం దారుణమన్నారు. ఐపీఎల్ టికెట్లు మొత్తం బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోందన్నారు. వేలాది టికెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. బ్లాక్ మార్కెట్ దందాపై ముఖ్యమంత్రి, స్పోర్ట్స్ మినిస్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తాను డీఎన్ఆర్ అకాడమిని నడుపుతున్నానని.. బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో టికెట్స్ దొరకకపోవడానికి ప్రధాన కారణం హెచ్‌సీఏ అని ఆరోపించారు. హెచ్‌సీఏ కాంప్లమెంటరీ పాస్ బ్లాక్‌లో అమ్ముతోందన్నారు. హెచ్‌సీఏ తీరుపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. హైదరాబాద్ సన్ రైజర్స్ మ్యాచ్‌లో హైదరాబాద్ క్రీడాకారుడు ఉండేలా చూడాలన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ కూడా హైదరాబాద్ క్రీడాకారులు లేకపోవడం దారుణమన్నారు. కిరణ్, సన్ రైజర్స్ ఫ్రాంచజీ మొత్తంపై చర్యలు తీసుకోవాలన్నారు. 10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. టికెట్స్ అమ్మకాలు పారదర్శకంగా జరగాలని సూచించారు. వచ్చే మ్యాచ్‌లలో బ్లాక్ టికెట్స్ దందా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. చెన్నైలో కూడా టిక్కెట్లు బ్లాకులో అమ్ముతున్నారని మండిపడ్డారు. వేయిరూపాయల టిక్కెట్ పదివేలకు అమ్ముతున్నారని అన్నారు.

### ఎటిఎంలలో ఇనుపముక్కలు అమర్చి

# డబ్బు కాజేత



- పసిగట్టి దుండగులను అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** ఏటీఎం మిషన్‌లో ఇనుప ముక్కలను అడ్డుపెట్టి వినియోగదారుల డబ్బులు కాజేస్తున్న ఇద్దరిని రెయిన్ బజార్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హరియాణ రాష్ట్రం నూహ్ జిల్లాకు చెందిన తారిఖ్‌ఖాన్(27)మెకానిక్. తాలేబ్ హుస్సేన్ అలియాస్ సమీర్‌ఖాన్(34) ప్రైవేట్ ఉద్యోగి, బోరబండలో నివాసం ఉంటున్న ఇద్దరూ ఏటీఎం విషన్‌లో డబ్బు కాజేయాలని పథకం వేశారు. ఏటీఎం మిషన్‌లో డబ్బు బయటకు వచ్చే ప్రాంతంలో ఇనుప ముక్కలు అడ్డుపెట్టి సమీపంలో ఉండేవారు. ఏటీఎం సెంటర్‌కు వచ్చిన వినియోదారులు కార్డు పెట్టి డబ్బుడ్రా చేసుకోవడానికి యత్నించగా, వారి అకౌంట్‌లో డబ్బు కట్ అయినట్టు మేసేజ్ వస్తున్నది, కానీ డబ్బు మాత్రం రావడంలేదు. వారు బయటకు వెళ్లిపోగానే వారిద్దరు ఏటీఎంలోకి ప్రవేశించి ఇనుప వస్తువును తొలగించి ఇరుక్కున్న నోట్లను తీసుకుని వెళ్లిపోతున్నారు. ఈనెల 1న ఓ బాధితుడు రైన్‌బజార్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు సీసీ కెమెరా పుటేజీలను పరిశీలించి నిందితులను గుర్తించారు. గురువారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.

## మోడీ జోడీతో దేశం అధోగతి

- రైతులను మోసం చేసి పొలంబాట పట్టిన కెసిఆర్
- నకిరేకల్ ఎమ్మెల్యే విమర్శలు



**నల్లగొండ, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** ప్రధాని నరేంద్ర మోదీ, అమిత్ షా జోడి కలిసి దేశాన్ని అధోగతి పాలు చేశారని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆరోపించారు. వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయకుండా వికాస్ భారత్ అంటూ అబద్దాలాడుతూ మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం విమర్శలు గుప్పించారు . నల్లగొండ జిల్లా నకిరేకల్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ కేసీఆర్ ఓట్ల కోసమే కరువు పర్యటనలు చేస్తూ దొంగ డ్రామాలాడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీతో కరువు రాలేదని ప్రజలకు కూడా తెలుసన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి.. కేసీఆర్ ఖాళీ గల్లా పెట్టెను మిగిల్చారని వేముల అన్నారు. బిడ్డను ఈడి వెంటాడుతుంది కొడుకును తండ్రిని ఫోన్ టాపింగ్ వేటాడుతుందని చెప్పారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యం పరిరక్షించబడాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని అన్నారు. ఎంపిగా చామల కిరణ్ కుమార్ రెడ్డిని అధిక మెజార్టీతో ఎంపీగా గెలిపించాలని వేముల వీరేశం కోరారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06 ఏప్రిల్ 2024



# పెద్ద కొడుకుల పార్లమెంటులో ప్రజా గళం విప్పుతా..!

- సత్యాగ్రహ దీక్షలో బిజెపి ఎంపీ అభ్యర్థి భరత్ ప్రసాద్
- పెన్షన్ అందని వృద్ధ మహిళలకు జోలె పట్టి ఆర్థిక సహాయం అందించిన బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5(జనం సాక్షి):**
గత బిఆర్ఎస్ పాలనలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పెన్షన్ అందక కుటుంబ సమస్యలతో సతమతమవుతున్న పలువురు మహిళలకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ జోలె పట్టి ఆర్థిక సాయం అందించడం అందరినీ ఆకర్షించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో విజయం సాధించి ఇలాంటి అభాగ్యులకు పెద్ద కొడుకులా ఉంటూ ఈ ప్రాంత ప్రజల సమస్యలపై పార్లమెంటులో గళం విప్పుతానని హామీ ఇచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ఎదుట బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యాగ్రహ దీక్షకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అవినీతి అక్రమాలకు తావు లేకుండా అందిస్తున్న పథకాలతో ఆకర్షితులవుతున్న ప్రజలు రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని వివరించారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కుటుంబ పాలన అవినీతికి పాల్పడడం వల్లే ఆ పార్టీని శాసనసభ ఎన్నికల్లో బొంద పెట్టారని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాజకీయ లబ్ధి కోసం ప్రజలను మోసం చేసేందుకు చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టి బిజెపిని గెలిపించేందుకు ప్రజలు సిద్ధం కావాలని కోరారు. దేశంలో నరేంద్ర మోడీ పాలనలో అనేక సంక్షేమ నిర్ణయాలు సంస్కరణలు చేపట్టడం వల్ల ప్రజలు రాష్ట్రాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ సాధన పరిశ్రమల ఏర్పాటు, ఉపాధి అవకాశాలు కల్పించడంతోపాటు ప్రజలకు సమస్యలు పరిష్కరిస్తానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సుధాకర్ రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ ఆచారి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుబ్బారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు రమణారెడ్డితో పాటు ముఖ్య నాయకులు రైతులు పాల్గొన్నారు.

# రాజకీయాలు తప్పా.. రైతు సమస్యలు పట్టవా?

- ఆరు గ్యారెంటీల అమలెప్పుడు..?
- సిఎం రేవంత్‌కి డీ.కే అరుణ సూటి ప్రశ్న



**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్ 05 (జనం సాక్షి):**
రాష్ట్రంలో రైతులు అష్టకష్టాలు పడుతున్న రాష్ట్ర సి ఎం.రేవంత్ రెడ్డికి రాజకీయాలు తప్పా రైతుల గోస వినిపించడం లేదని, ఎన్నికల ముందు హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ అమలు ఎప్పుడని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, పాలమూరు పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి డీ.కే.అరుణ ముఖ్యమంత్రిని సూటిగా ప్రశ్నించారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు సమస్యలపై సత్యాగ్రహం నిర్వహించారు. సత్యాగ్రహాన్ని ప్రారంభించిన డి.కే.అరుణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆరు గ్యారెంటీ ల్లో రైతులకు 2లక్షల రునమాఫి రైతు బంధు కింద 15వేల రూపాయల సహాయం, వరి ధాన్యానికి క్వింటాలుకు 5 వందల బోనస్, రైతు కూలీలకు 12 వందలు జమ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వంద రోజులు గడిచిపోయిన ఇప్పటికీ ఏ ఒక్క హామీ అమలు చేయలేదని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు. అంతే కాకుండా వరి పంటకు సాగునీరు అందక ఎండిపోతున్న సిఎం రేవంత్ రెడ్డి కర్ణాటకలో వారి ప్రభుత్వమే ఉన్నా నీటిని వదిలించుకుని పంటలు కాపాడాలన్న ధ్యాస లేకుండా పోయిందని విమర్శించారు. విపత్కర పరిస్థితుల్లో రైతులను ఎలా ఆదుకోవాలన్న ధ్యాస లేకుండా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. కానీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే అనేక పతకాలను అమలు చేస్తున్నారన్నారు. ఎకరాకు అవసరమయ్యే ఎరువులపై 19 నుంచి 20 వేల సబ్సిడీ ఇస్తున్నారని గిట్టుబాటు ధర పెంచారని, కూలీలకు రోజు కూలీ 3 వందలకు పెంచారని, తంచన్‌గా ఏడాదికి కిసాన్ సమ్మాన్ కింద 6వేల ఆర్థిక సహాయం రైతులకు అందిస్తున్నారని అన్నారు. కానీ రైతులకు లేనిపోని ఆశలు చూపి అడియాశలు చేసిన కాంగ్రెస్‌కు రైతులు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సత్య యాదవ్, గోవర్ధన్ గౌడ్, రామచంద్రయ్య, ఎస్.విజయ్ కుమార్, నర్సింహారెడ్డి, లక్ష్మి శ్యామ్ సుందర్,సిద్ది వెంకట్రములు, రఘురామయ్య కర్నే స్వామి, మిర్చి వెంకటయ్య, అపిరెడ్డి పల్లి రాము, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం

**కలెక్టర్ ఉదయ్ కుమార్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 5 (జనం సాక్షి):**
ఉన్నతమైన చదువు, ఆశయాల తోనే ప్రతి ఒక్కరి జీవితం బాగుపడుతుందని అని తెలిపిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి పెద్ద ఎత్తున జరుపుకోవడం ఆనందంగా ఉందని, మహనీయుల జీవిత చరిత్ర నేటి యువత తెలుసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 116 జయంతి సందర్భంగా నాగర్ కర్నూల్ పట్టణంలోని పాత కలెక్టరేట్ సమీపంలో గల బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మారుమూల కుటుంబంలో పుట్టి అత్యుత్తమ ఉప ప్రధాని స్థాయికి ఎదగడానికి వారు చేసిన కృషి ఎనలేనిదని మహనీయుల ఆశయ సాధనకు మనందరం పాటుపడాలని, బాబు బాబు జగ్జీవన్ రామ్ అనేక మంత్రి పదవులు ఇచ్చినా కూడా ఆ పదవులకు వన్నెతెచ్చిన మహనీయుడని ఆయన కొనియాడారు. నేటి యువత మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకుని గుణాత్మకమైన విద్యా విధానాలు నేర్చుకుని ఉన్నత పదవులు చేపట్టి నేటి సమాజం గుర్తుండిపోయేలా సేవా ఫలాలు అందించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి చదువు చాలా ముఖ్యమని, జగ్జీవన్ రామ్ కూడా ఈ స్థాయిలో ఉన్నారంటే ఆయన యొక్క చదువె అని, వంద శాతం వారి చదువే వారి జ్ఞానాన్ని నేర్పించిందని అన్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రామ్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (జనం సాక్షి)**
గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా గ్రామీణ వైద్య సేవకుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన కార్యక్రమానికి మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ చల్లా వంశీచంద్ రెడ్డి తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మీకున్న సంబంధాలు చాలా గొప్పవని, మన బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి పనిచేయాలని, తరతరాలుగా మనకు ఉన్న సమస్యలు పరిష్కారం కోసం కాంగ్రెస్ అభ్యర్థి వంశీచంద్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఆయన విజయానికి కృషి చేయాలని ఆయన గ్రామీణ వైద్యులను కోరారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గ్రామీణ వైద్యులు ఎంతో కష్టపడ్డారని, రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం గ్రామీణ వైద్యులను పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల్లో మీకు ఉన్న సంబంధాలు చాలా బలమైనవని, కనీసం ప్రతి గ్రామీణ వైద్యుడు 30 కుటుంబాలను ప్రభావితం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం వచ్చిన నిధులు వస్తాయని, కేసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సిద్దిపేట అభివృద్ధి కి లక్ష కోట్లు రూపాయలు కేటాయించారని ఆయన గుర్తు చేశారు. అందుకే మన ప్రాంతపు అభివృద్ధికి కూడా కావాల్సిన నిధులను మంజూరు చేయడానికి మన మహబూబ్ నగర్ జిల్లా ముద్దు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారన్నారు. కాబట్టి, మనం మన మహబూబ్ నగర్ ఎంపిగా వంశీచంద్ రెడ్డిని గెలిపించి రేవంత్ రెడ్డికి బహుమతిగా ఇస్తే మన సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ వైద్యుల భవనం కోసం ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత 10 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వైద్య అధికారులు ఇబ్బందులు పెట్టకుండా ఉండేవిధంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ గారిని కోరుతామని వారు హామీ ఇచ్చారు. గ్రామీణ వైద్యులు వారి సమస్యలపై ఎమ్మెల్యేకు, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానంతులు, మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్ డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, తిరుపతి, గ్రామీణ వైద్య సేవకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు శ్రవన్ కుమార్, సురేందర్, నర్సింగ్ రావు, సిద్దేశ్వర్, శివ రాజప్ప, భూషణ్, శేఖర్, గౌస్, గ్రామీణ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలిసికట్టుగా పనిచేస్తాం

**ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్**



**పటాన్చెరు ఏప్రిల్ 5 (జనం సాక్షి)**
ఐకమత్యంతో అందరం కలిసి సమిష్టిగా ముందుకెళితే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని మెదక్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు అన్నారు. కాంగ్రెస్ పార్టీ పటాన్చెరువు అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి జన జాతర సభా సన్నాహక సమావేశం ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం రామచంద్రపురం శ్రీ కన్వెన్షన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడుతూ.. గతంలో చోటు చేసుకున్న ఘటనలను మర్చిపోయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ఎంఆర్ కార్యకర్తలు కలిసి సహకరించాలని కోరారు. నియోజకవర్గ ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ తన అన్న లాంటివాడని ఇకపై కలిసి కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఇకపై పార్టీలో డబుల్ ఘూటర్లుగా పనిచేస్తామని అన్నారు. కాంగ్రెస్ అధిష్టానం తనపై నమ్మకం ఉంచి, ఎంపీ టికెట్ ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ఇందుకు సహకరించిన కాంగ్రెస్ అధిష్టానానికి పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**లక్షన్నర మెజారిటీ తీసుకొస్తాం.**
**కాటా శ్రీనివాస్ గౌడ్**

మెదక్ ఎంపీ ఎన్నికల్లో పటాన్చెరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో లక్షన్నర ఓట్ల మెజారిటీ లక్ష్యంగా కృషి చేస్తానని ఇన్చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి నీలం మధు గెలుపు కోసమే పాటుపడాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. గతంలో జరిగిన ఘటనలను తాము ఎప్పుడో మరిచిపోయామని, కొందరు కావాలనే రాజకీయం చేస్తున్నారని అన్నారు. తమ ఇద్దరి మధ్య గొడవలు పెట్టిన వ్యక్తి ఇటీవలే జైలు నుండి విడుదల అయ్యారన్నారు. మళ్లీ ఏదో రకంగా నష్టం కలిగించే ప్రయత్నాలు మొదలుపెట్టిన విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరా గాంధీ ప్రాతినిధ్యం వహించినటువంటి మెదక్ పార్లమెంట్ కు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం వచ్చిన నీలం మధును గెలిపించుకోని, మిగతా పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు.

**భారీ జనం తరలింపుకు అంతా సిద్ధం**
**తుక్కుగూడ సభ తరలింపుకు కమిటీలు..**

మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలో నిర్వహిస్తున్న జన జాతర భారీ బహిరంగ సభకు పటాన్చెరు నియోజకవర్గ నుంచి 30 వేల మందిని తరలించేందుకు అంత సిద్ధం చేశారు. ఇందుకుగాను సభకు తరలించేందుకు ప్రత్యేకంగా కమిటీలను కూడా వేశారు. పదిమందితో కలిసి ఒక వింగును సైతం ఏర్పాటు చేశారు. ఫుడ్, అబ్జర్వేషన్, ట్రాఫిక్ తదితరుల కమిటీలు సభకు తీసుకు వెళ్లినప్పటి నుండి తిరిగి చేర్చేంతవరకు నిమగ్నం అయ్యాయి. ముఖ్య నాయకులకు కేటాయించిన విధంగా కార్యకర్తలను సభకు తరలిస్తామని సన్నాక సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

## కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

**దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి**

మహబూబ్ నగర్ బ్యూరో ఏప్రిల్ 05 (జనం సాక్షి)
రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని నమ్మి బిఆర్ఎస్ బిజెపి తదితర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. చిన్న చింతకుంట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు దశరథ, పుట్టా రాములు, బలరాం, ఆంజనేయులు, బిజెపి నుండి వడ్డే శివ, నరేష్ మరియు 25 ఉంది బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, కురుమూర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రత్నం, చంద్రన్న, తెలుగు కొండన్న, సర్దార్ మరియు బిజెపికి చెందిన చంద్రశేఖర్, శివశంకర్, రాజు, రవి మరియు 46 మంది బిఆర్ఎస్, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అల్లిపూర్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు గొల్ల గోవిందు, రాజు, బాలరాజ్, చిన్న నర్సింహ, టీ. రాజు, కథలన్న, వాకిటి రాజు, బిజెపి నుండి ఉప్పరి ఆంజనేయులు పలువురు బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు. పెద్ద వడ్డేమాన్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జహంగీర్, యూసుఫ్ గౌస్ టైలర్ మమ్మద్, రాములు, శేఖర్ మరియు పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు , దామగ్న పూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బి. ప్రవీణ్, మల్లేష్, అంజి తదితరులు పెద్ద ఎత్తున దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి , ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



## మానసికంగా దృఢంగా ఉండేందుకు క్రీడలు ఎంతో ముఖ్యం


**జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**
క్రీడలు మానసిక శారీరక దర్ఢత్వానికి దోహదం చేస్తాయని నిల్ల ఎస్పీ యోగేష్ గౌతమ్ అన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్లో స్పెషల్ పార్టీ పోలీసులకు ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను ఏటీం, బిటీమ్ రెండు టీమ్‌లుగా ఏర్పాటు చేసి ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌ను జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ప్రారంభించారు. 12 ఓవర్ల మ్యాచ్‌లో ఈ5 టీమ్ 96 పరుగులు చేయగా, బి టీమ్ 11 ఓవర్లలో ఛేదించి విజయం సాధించారు. ఈ సందర్భంగా ఎస్పీ మొదటగా టాస్ వేసి రెండు టీం సభ్యులను పరిచయం చేసుకొని అందరు బాగా ఆడాలని సూచించారు. అనంతరం ఎస్పీ మొదట బ్యాటింగ్ చేసి పోలీసులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది శారీరకంగా, మానసికంగా ఆరోగ్యవంతంగా ఉండుటకు ఆటలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక ఆట పై మక్కువ చూపాలన్నారు. పోలీసులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ విరామకాల సమయాల్లో క్రీడలకు సమయం కేటాయించాలన్నారు. అలాగే పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రెట్టింపు ఉత్సాహంతో బాగా పనిచేసి జిల్లాకు మంచిపేరు తీసుకురావాలని పోలీసులకు సూచించారు. ఎన్నికల తర్వాత సర్కిల్ పోలీస్ స్టేషన్ల వారిగా స్పోర్ట్స్ మీట్ కండక్ట్ చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ లు నాగేంద్రుడు, రియాజ్ హూల్ హక్, దిసియార్బి డిఎస్పీ మహేష్, ఎస్బిసిఐ రామ్ లాల్, ఆర్ఐ నరసింహ, ఎస్సైలు భాగ్య లక్ష్మి రెడ్డి, శివ శంకర్, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి నిధులు తెస్తాం

- ఎన్నికల కోడ్ ముగియగానే అభివృద్ధి పనులను మొదలుపెడతాం
- పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటుదాం
- పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి


**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 05 (జనం సాక్షి)**
సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకొచ్చి పూర్తిస్థాయిలో పనులు చేద్దామని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని అన్నారు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థికి పూర్తిస్థాయిలో మనం పని చేయాలని పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. మల్కాపూర్ వెంకటేశ్వర గార్డెన్లో ముఖ్య కార్యకర్తల సమావేశం. నిర్మల జగ్గారెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హాజరై మాట్లాడుతూ సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో నిధులు తెస్తామని అభివృద్ధి చేస్తామని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇస్తామని సదాశివపేట సంగారెడ్డి మున్సిపాలిటీలో, స్థలాలు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తారని అన్నారు. ప్రజా సమస్యలపై నిర్మల జగ్గారెడ్డి అందుబాటులో ఉంటారని ఆమె చైర్మన్ బాధ్యతలు జూన్ తర్వాత తీసుకుంటారని తెలిపారు. ఎన్నికల కోడ్ మొదలయ్యగానే సంగారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి పనులు మొదలయితాయని తెలిపారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసి వీలైనంత నిధులు తీసుకొస్తామని అన్నారు. ఎమ్మెల్యే ప్రోటోకాల్‌ను ఎవరు బ్రేక్ చేయవద్దని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి



సైనికులుగా పనిచేసే భారీ మెజారిటీ ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూలకంటి ఆంజనేయులుతో పాకీ అనంత కిషన్ జార్జి రామ్ రెడ్డి, బుచ్చి రాములు మండల నాయకులు పాల్గొన్నారు.

## నాలుగు నెలలైనా నెరవేరని హామీలు

**మాజీ మంత్రి హరీష్ రావు**




**పాపన్నపేట, ఏప్రిల్ 05 జనం సాక్షి:**
నాలుగు నెలలైన కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేరలేదని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం నాడు మండల పరిది లోని కొత్తపల్లిలోని గార్డెన్స్‌లో మెదక్ పార్లమె ంటరీ పార్టీ సన్నాహక సమావేశం మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అబద్దాల కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరన్నారు. రుణ మాఫీ కాలేదని, రూ.4000పెన్షన్ అందటం లేదని, కరంటు కష్టాలు మొదలైనవని హెద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను, బీజేపీ పార్టీ మోసలను గుర్తించాలన్నారు. చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ నమ్మి మోసపోవద్దని, రైతు బందు ఎకరాకు రూ.15000 ఇస్తామన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 4 నెలలు గడుస్తున్న ఏఒక్క హామీ నెరవేరలేదన్నారు. కాంగ్రెసొల్లను బుద్ది చెప్పి కారు గుర్తుకు ఓటు వేయాలి పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని ఓడగొట్టాలె నిరుద్యోగ యువతకు నెలకు రూ.4000 రూపాయలు నిరుద్యోగభృతి ఇస్తామన్నారు ఇప్పటికి నెరవేరని కాంగ్రెస్ హామీలు బీజేపీ పార్టీ వాళ్ళు దేవుని పేరు చెప్పి ఓటు వేయమంటారు. బీజేపీ వాళ్లకు నచ్చితే జోడి లేకపోతె ఇడీ బిఆర్యస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డిని గెలిపిస్తే ఆడపిల్లలకు తన ట్రస్ట్ ద్వారా కుట్టుమిషన్ నేర్పించి సొంతంగా అందరికి కుట్టుమిషన్‌లు అందిస్తాన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ మండల సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షులు కుమ్మరి జగన్, నాయకులు కంటారెడ్డి తిరుపతి రెడ్డి, సోములు, గడీల శ్రీనివాస్ రెడ్డి,మండల పరిధిలోని నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# దాక్షాయని వేలాయుధన్




భారత ప్రజల వీరోచిత పోరాటం అనంతరం బ్రిటిష్ పాలన అంతమై ప్రజా స్వామిక పరిపాలన కోసం రాజ్యాంగ రచన చేయడానికి రాజ్యాంగ సభ ఏర్పాటు చేశారు. ఈ రాజ్యాంగ సభలో 389 మంది సభ్యులు పాల్గొన్నారు. అందులో 15 మంది మహిళలు ఉన్నారు. భారత రాజ్యాంగం గురించి మాట్లాడు కున్నప్పుడల్ల రాజ్యాంగ నిర్మాతల్లో ఉన్న పురుషుల గురించి ఎక్కువ విషయాలు ప్రచారంలో ఉన్నాయి, కానీ రాజ్యాంగ సభలో 15 మంది మహిళలు కూడా పాల్గొన్నారు అనే విషయం ఎక్కువగా వెలుగులోకి రాలేదు. ఆ పదిహేను మందిలో దాక్షాయని వేలాయుధన్ ఒకరు. అంతే కాదు ఆమె రాజ్యాంగ సభలో పాల్గొన్న ఒకే ఒక్క దళిత మహిళ కూడా.

ఈమె కేరళ రాష్ట్రం నుంచి రాజ్యాంగ సభకు ప్రాతినిధ్యం వహించిన మొట్టమొదటి దళిత మహిళ. దాక్షాయిని వేలాయుధన్ 1912 జూలై 4న ఎర్నాకులంలోని ములవకాడ్ అనే ఒక చిన్న ద్వీపంలో జన్మించింది. ఈమె భారత దేశంలో మొట్టమొదటి దళిత మహిళా గ్రాడ్యుయేట్. కేరళ రాష్ట్రంలో తీవ్రమైన కులవివక్ష ఎదుర్కొం టున్న పులియార్ కులంలో ఈమె జన్మించారు.

కేరళలో కుల కట్టుబాట్లు అత్యంత కఠోరమైన, వికృతమైన అమానవీయ మైన స్థాయిలో ఉండేవి. నిమ్న కులస్తులను సులభంగా గుర్తించేందుకు వీలుగా ఆయా కులాలకు చెందిన స్త్రీలు, పురుషులు తమ ఛాతి మీద ఎలాంటి వస్త్రం లేకుండా అర్ధనగ్నంగా ఉండాలని ఆంక్షలు ఉండేవి. చెప్పులు తొడుక్కో కూడదు, గొడుగు పట్టుకోకూడదు, మంచి దుస్తులు వేసుకోకూడదు, నగలు ధరించకూడదు, ఇతర కులస్తులతో మాట్లాడే టప్పుడు కనీస దూరం పాటించి నోటికి గుడ్డ అడ్డుపెట్టుకొని మాత్రమే మాట్లాడాలి. ఏమాత్రం చదువుకోడానికి అవకాశాలు లేనటువంటి పరిస్థితి. తర్వాత కొచ్చిన్ సంస్థానంలో ఈ ఎస్ ఎల్ సి (ఇవాళ పదవ తరగతి) ఉత్తీర్ణురాలైన మొట్టమొదటి మహిళగా దాక్షాయిని కొత్త చరిత్ర సృష్టించింది. కొచ్చి ఎర్నాకుళం లోని మహారాజా కాలేజీలో దాక్షాయిని డిగ్రీ కోర్సులో చేరింది. ఈ కాలేజ్ మద్రాస్ విశ్వవిద్యాలయా నికి అనుబంధమైనది ఆ విధంగా భారత దేశంలో మొట్టమొదటిసారిగా డిగ్రీ లో చేరిన దళిత మహిళ మాత్రమే కాదు... అక్కడ కూడా ఆర్ట్స్ డిగ్రీ చదవాలని అనుకోలేదు. ఆమె సైన్స్ డిగ్రీ చదవాలని నిర్ణయించు కుంది. అందులోనూ రసాయన శాస్త్రాన్ని తన ప్రధాన పాఠ్యాంశంగా ఎంచుకుంది. ఇది ఆ రోజుల్లో ఒక మహిళకి అసాధారణమైన విషయ మే. ఒక దళిత మహిళకు అయితే ఊహాతీతమైన విషయం కూడా. ఆ కాలేజీలో బిఎస్సి కెమిస్ట్రీ తరగతిలో ఆమె ఏకైక దళిత మహిళ మాత్రమే కాదు మొత్తంగా ఆ కాలేజీలో సైన్స్ డిగ్రీ కోర్సులోనే ఏకైక మహిళ.

దాక్షాయణి డిప్రెస్ట్ క్లాసెస్ యూత్ ఫైన్ఆర్ట్స్ క్లబ్‌కి అధ్యక్షురాలిగా వ్యవహరించింది. లలిత కళల్లో కేవలం అగ్రవర్ణాల గుత్తాధిపత్యమే కొనసాగు తోందని దాక్షాయినికి తెలుసు. అణగారిన వర్ణాల యువతకి సైతం అవకాశాలు వస్తే లలిత కళల్లో తమ ప్రతిభని చాటగలరని దాక్షాయిని భావించింది. అందుకే తీవ్రమైన రాజకీయ బాధ్యతల మధ్య సతమతమవు తున్నప్పటికీ మద్రాస్ నగరంలో క్లాసెస్ లీగ్ యువజన విభాగంలో ఫైన్ ఆర్ట్స్ క్లబ్‌కి నేతృత్వం వహించి, అణగారిన యువతకి లలిత కళల్లో అభిరుచి పెంపొందించేందుకు వారికి అవకాశాలు దక్కేలా కృషి చేశారు. 1977లో దాక్షాయిని ఢిల్లీలో దళిత స్త్రీల జాతీయ మహాసభ నిర్వహించారు. దేశవ్యాప్తంగా 200 మంది దళిత మహిళలు హాజరయ్యారు. తమ దుఃఖాల్ని అనుభవాల్ని ఆకాంక్షల్ని పంచుకున్నారు. పాటలు, కవితలు ప్రసంగాలు తీర్మానాలతో సభ ఉత్తేజకరంగా స్ఫూర్తిదాయకంగా జరిగిం ది. ఆ సభలోనే దాక్షాయిని అధ్యక్షురాలిగా కౌసల్య బై సంత్రి ప్రధాన కార్యదర్శిగా "భారతీయ మహిళ జాగృతి పరిషత్" (బిఎంజెపి) ఏర్పడింది. దాక్షాయిని వేలాయుధన్ లకు ఐదుగురు సంతానం. చదువు విలువ తెలుసు కాబట్టి వాళ్ళిద్దరూ పిల్లలను మంచి చదువులు చదివించారు. అన్ని రంగాలలో అశేషమైన కృషి చేస్తూనే స్వల్ప అస్వస్థతో 1978 జులై 20న 66 ఏళ్ల వయసులో దాక్షాయిని మరణించారు.

దళితులు, అణగారిన వర్ణాల కోసం ఆమె చేసినటువంటి పోరాటాలు అసమాన్యమైనవి. ఇక్కడ అత్యంత ముఖ్యమైన టువంటి విషయంగా మనం చెప్పుకోవలసినది ఒకటి ఉంది."ఈనాటి అణగారిన వర్ణాలే రేపటి భారత రిపబ్లిక్ పాలకులు కావటాన్ని నేనునా మనోనేత్రంతో దర్శిస్తాను" అని దాక్షాయిని రాజ్యాంగ రచన సభలో తొలి ప్రసంగంలో భవిష్యత్తు కోసం కలలు కన్న ఆమె చెప్పిన మాటలకు నిదర్శనమే 1997లో భారత రాష్ట్రపతిగా కె. ఆర్ నారాయణన్ ఎన్నికవ్వడం. దాక్షాయిని కుటుంబానికి అత్యంత సన్నిహిత బంధువు స్వయాన బావగారి కొడుకు (భర్త సోదరుని కొడుకు) విద్యావేత్త, పాత్రికేయుడు, రాజకీయ నాయకుడు దేశంలో తొలి దళిత రాష్ట్రపతి కే ఆర్ నారాయణన్. 2019లో కేరళలో దాక్షాయిని వేలాయుధన్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం ఒక అవార్డుని నెలకొల్పింది. ఈ అవార్డుని ప్రతి ఏటా మహిళా సాధికారత కోసం కృషి చేసే వ్యక్తులకి అందిస్తున్నారు.

"ది సీ హ్యాజ్ నో క్యాస్ట్" పేరిట దాక్షాయిని ఆత్మకథని ఆమె కుమార్తె మీరా వేలాయుధన్ త్వరలోనే వెలుగులోకి తీసుకురానున్నారు. 2019లో శ్రీ శంకరాచార్య యూనివర్సిటీ ఆఫ్ సాంస్క్రిట్ విశ్వవిద్యా లయంలో మార్చి 8న దాక్షాయిని వేలాయుధన్ సెంటర్ ఫర్ విమెన్ స్టడీస్ పేరుతో దాక్షాయిని పేరిట స్త్రీల సమస్యల అధ్యయన కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ అధ్యయన కేంద్రాన్ని రాధిక వేముల (రోహిత్ వేముల తల్లి) చేతుల మీదుగా ప్రారంభింప చేయడం ఒక విశేషం.

అసమానతల్ని అణచివేత నీ రూపు మాపేందుకు విద్వేషరహిత, సమన్వయ పథం లో రాజీలేని పోరాటాలని నిర్మిస్తూ ముందుకు సాగటమే దాక్షాయిని నుంచి స్వీకరించవలసిన స్ఫూర్తి అదే ఆమెకి అర్పించగల నివాళి..!!

# అంబేడ్కర్ ఉద్యమంలో మహిళలు

అంబేడ్కర్ ఉద్యమం గురించి తెలిసినంతగా ఆ ఉద్యమంలో మహిళలు నిర్వహించిన పాత్ర గురించి ఎక్కువగా తెలియదు. అసలు అంబేడ్కర్ చేపట్టిన ఉద్యమానికే ఆ కాలంలో అగ్రకులాల చేతుల్లో ఉన్న ప్రధాన స్రవంతి" మీడియా ప్రాముఖ్యత ఇవ్వలేదు. అంబేడ్కర్, ఆయన అనుయాయులు కలిసి స్వతంత్రం గా "బహిష్కృత్ భారత్", "ప్రబుద్ధ భారత్", "జనతా" వంటి పత్రికలు స్థాపించక పోయి ఉంటే చాలా చరిత్ర అసలు నమోదు కాకుండా ఉండిపోయేది. 1920 లోనే అంబేడ్కర్ దళితుల జీవితాలను మార్చేందుకు తన కార్యకలాపాలు మొదలుపెట్టారు. అయితే 1927 మార్చి 19,20 తేదీల్లో జరిగిన మహాద్ సత్యాగ్రహం ఈ ఉద్యమంలో ఒక మైలు రాయి. అలాగే 1956 లో అంబేడ్కర్ లక్షలాది మందితో కలిసి బౌద్ధ మతాన్ని స్వీకరించారు. ఈ రెండిటికీ మధ్యన ఉన్న కాలం 'అంబేడ్మర్ ఉద్యమ కాలంగా ప్రసిద్ధికెక్కింది. ప్రారంభంలో స్త్రీ పాత్ర పురుషులు ప్రారంభించిన ఉద్యమాలలో పాల్గొనడం, సమావేశాలకు హాజరు కావడం, పనిలో పురుషులకు సహాయం చేయడానికి మాత్రమే పరిమితమైంది. తరువాత, మహిళలు తమంతట తాముగా అప్పుడప్పుడు ప్రశ్నలు లేవనెత్తడం ప్రారంభించారు. దీని తర్వాత మహిళల కోసం కొన్ని ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభించారు.

**మహాద్ సత్యాగ్రహం:**

1927 మార్చి 19, 20 తేదీలలో మూడు వేల మంది వ్యక్తులు హాజరైన మహాద్‌లో "కొలాబా జిల్లా బహిష్కృతుల మొదటి సభ" అనే పేరుతో ఒక సమావేశం జరిగింది. "మహాద్ మునిసిపాలిటీ బహిరంగ నీటి స్థలాల్లో అంటరానివారిని అనుమతించింది. కాబట్టి మనం ఈ రోజు నుండి చావదార్ చెరువు నుండి నీటిని తీసుకోవడం ప్రారంభించాలి", అని ఆ సమావేశంలో నిర్ణయించారు.

ఆ విధంగా తీర్మానం చేసి, అంబేడ్కర్ సమావేశమైన స్త్రీ, పురుషులందరితో కలిసి చెరువు వద్దకు వెళ్లి, అందులోని నీటిని తాకి తమకు గల మానవహక్కును చాటిచెప్పి, శాంతియుతంగా మీటింగు హాలుకు తిరిగి వచ్చారు. అంటరాని వారు చెరువుని కలుషితం చేశారని, తరవాత వాళ్లు వీరేశ్వరాలయంలోకి ప్రవేశిం చబోతున్నారని సనాతన సవర్ణ హిందువులు ప్రచారం చేశారు. దాంతో సవర్ణ హిందువులు సదస్సుకు తరలివచ్చిన దళితులని కొట్టడం ప్రారంభించారు. మహాద్ చెరువు చౌదరి చెరువు అని, అది వ్యక్తిగత ఆస్తి అని పేర్కొంటూ, "అంటరాని వారు" అక్రమంగా ప్రవేశించారని ఆరోపించారు.

1927 డిసెంబరు 25, 26 తేదీల్లో మహాద్‌లో నిర్ణయించిన ప్రకారం వేలాది మంది దళితులు సమావేశమయ్యారు. వారిలో మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నారు. చెరువు ప్రభుత్వానిదా లేక ప్రైవేటుదా తేల్చే కేసు కోర్టులో విచారణలో ఉండగా, అంటరాని వారు చావదార్ ట్యాంక్ వద్దకు వెళ్లి నీటిని ముట్టుకో కూడదని జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తికి స్పందిస్తూ, కొంతమంది కార్యకర్తలు తమ ప్రసంగాలలో సత్యాగ్రహం చేపట్టి తీరుతామని ప్రకటించారు. మాట్లా డిన వారిలో శాంతాబాయి అనే అమ్మాయి కూడా ఉంది. చివరికి మహాద్ చెరువు కేసు కోర్టుకి వెళ్ళి వివిధ కోర్టుల్లో పదేళ్ల పాటు నడిచి అంతిమంగా చెరువు పై నిషేధం ఎత్తేశారు. ఆ రకంగా ఈ పోరాటం విజయం సాధించింది.

**దళిత స్త్రీలు-విద్య:**


1852లోనే దళితులకూ, స్త్రీలకూ చదువుకొనే అవకా శాలకు పూలే దంపతులు పునాది వేశారు. తరవాత అంబేడ్కర్ కాలంలో ఈ ప్రయత్నాలు ఊపందుకొన్నా యి. మీ ఆడపిల్లలను చదివించండి అని అంబేడ్కర్ ప్రతి చోటా చెప్పేవారు. ఎంతో మంది దళిత మహిళ లు మిషనరీలు నడిపే పాఠశాలలకు తమ పిల్లలను పంపడమే కాదు కొంతమంది స్వయంగా దళిత పిల్లల కోసం పాఠశాలలు కూడా తెరిచారు. దళిత మహిళలు చదువుకొనే అవకాశాలు ఉపయోగించు కోవడం మాత్రమే కాకుండా స్వయంగా చిన్న చిన్న పాఠశాల లను తెరిచి విద్యావ్యాప్తికి తోడ్పడ్డారు. దళిత స్త్రీలు విద్యావంతులవ్వడం, తమ చుట్టూ జరుగుతున్న వాటిని చూస్తుండడం, వింటూండడంతో, సామాజిక సమస్యల పై అవగాహన ఏర్పడి, అంబేడ్కర్ ఉద్యమంతో మమేకం అయ్యి స్వతంత్రంగా పని చేయడం ప్రారంభించారు.

**దళిత మహిళా సంఘాలు:**

జనవరి 1928లో బొంబాయిలో మహిళా మండలి ఏర్పాటు అయ్యింది. ఈ సంఘం జనవరి 29న మహిళా సదస్సును నిర్వహించింది. దీనికి శ్రీమతి రమాబాయి అంబేడ్కర్ అధ్యక్షత వహించారు. స్త్రీలను సామాజిక, రాజకీయ ఉద్యమంలోకి తీసుకువచ్చేందు కు బాబా సాహెబ్ చైతన్య పూర్వక కృషి చేసారు. ఉదాహరణకు, 1932-38 "జనతా" వార్తాపత్రిక కార్యనిర్వాహక వర్గంలోని 16 మంది సభ్యులలో (శ్రీమతి సావిత్రీబాయి బోరాడే, శ్రీమతి అంబుబాయి గైక్వాడ్ ఉన్నారు.

పురుషులు నిర్వహించే సభలు, సదస్సులలో మహిళలు ఉత్సాహంతో పాల్గొనడం ప్రారంభించారు. కాన్ఫరెన్స్ లలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో, మహిళల కోసం ప్రత్యేక సెషన్‌లు నిర్వహించేవారు. అందులో వారు తమ అభిప్రాయాలను నిజాయితీగా, సూటిగా చెప్పడం ప్రారంభించారు.

అఖిల భారత అణగారిన తరగతుల కాంగ్రెస్ మొదటి సెషన్ 1930 ఆగస్టు 8 నుండి 10 వరకు నాగపూర్లో జరిగింది. దీనికి డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో 10వ తేదీన ప్రత్యేక మహిళా సదస్సు జరిగింది. రౌండ్ టేబుల్ సమావేశంలో అంబేడ్కర్ తీసుకున్న వైఖరికి మద్దతుగా మహిళలు ప్రసంగాలు చేశారు. బాబాసాహెబ్ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నుండి తిరిగి వచ్చిన తర్వాత 1932లో కమాతిలో జరిగిన సభకు 200 మంది మహిళలు హాజరయ్యారు. మైనారిటీల ఒప్పందానికి సంబంధించి డా. అంబేడ్కర్ తీసుకున్న వైఖరికి మద్దతుగా శ్రీమతి శేవంతబాయి ఒగలే, అంజనీబాయి దేశ్‌భ్రతార్ మాట్లాడారు. ఈ సమావేశంలో, కుమారి వీరేంద్రబాయి తీర్థంకర్ ప్రాంతీయ మహిళా ఆర్గనైజరు



గానూ, కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు.

1936లో, అనుసూయాబాయి ఇంగోల్ సి.పి. (బేరార్) అంటరాని మహిళా ప్రావిన్షియల్ కాంగ్రెస్‌కు అధ్యక్షత వహించారు. సామాజిక, రాజకీయ రంగాల్లో మహిళల్లో పెరుగుతున్న అవగాహనకు ఈ సదస్సులో ఆమోదించిన తీర్మానాలు నిదర్శనం. అవి క్రింది విధంగా ఉన్నాయి:

1. ప్రావిన్షియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌లోని మూడు మహిళా సీట్లలో, ఒక సీటును అంటరాని వర్గానికి చెందిన మహిళకు రిజర్వ్ చేయాలి.
2. రాష్ట్ర ప్రభుత్వం అంటరాని మవాళలను గౌరవ న్యాయాధికారులుగా నియమించాలి.
3. టెక్స్‌టైల్ మిల్లుల్లో పనిచేసే మహిళల వేతనాల్లో కోత విధించకూడదు.

4 ప్రాంతీయ ప్రభుత్వం అంటరాని బాలికలకు రాష్ట్ర పాఠశాలల్లో ఉచిత విద్యను తప్పనిసరి చేయాలి. వారికి ఉపకార వేతనాలు అందించి, హాస్టళ్లు ఏర్పాటు చేయాలి. రాష్ట్ర పాఠశాలల్లో అంటరాని మహిళా ఉపాధ్యాయులను నియమించాలి.

6. ఆడపిల్లల పాఠశాల చదువు పూర్తయ్యే వరకు వారికి పెళ్ళిళ్ళు చేయకుండా ఉండడం, వారికి శరీర వ్యాయామ విద్యను అందించడం ఒక ఆచారంగా చేయాలి.


7. 10 సంవత్సరాల వయస్సు వరకు ఉన్న ప్రతి అబ్బాయికి అతని నడుము పట్టీలో ఉంచుకోవడానికి 5 అంగుళాల పొడవు గల 'జంబియా" (బాకు) ను ఇవ్వాలి. ప్రతి అమ్మాయికి తన జడ/కొప్పులో గుచ్చి ఉంచుకోవడానికి మూడు అంగుళాల పొడవు గల త్రిశూలాన్ని ఇవ్వాలి. దీన్ని తప్పనిసరిగా పాటించాలి.

దళిత సమాజంలో, అఖాడా, (మల్ల యుద్ధం) కుస్తీ, కర్ర సాము, దాండ్ పట్టా, హుతుతు (కబడ్డీ) వంటి మైదాన క్రీడలు, పురుష క్రీడలు ప్రతిచోటా ప్రాచుర్యం పొందాయి. అందువలన అనేక మంది మల్లయోధులు దురాగతాలు, దాడులకు వ్యతిరేకంగా రక్షణ కోసం సిద్ధమయ్యారు. నాగపూర్ ప్రాంతంలోని అన్ని అంటరాని కాలనీలలో మహిళలకు కర్ర సాము నేర్పించే తరగతులు ప్రారంభమయ్యాయి. బాలికల విద్యా పాఠ్యాంశాల్లో శరీర వ్యాయామాన్ని చేర్చాల్సిన అవసరాన్ని పై తీర్మానాల్లో గుర్తించడం దళిత స్త్రీల ప్రగతిశీల దృక్పథానికి నిదర్శనం. ఈ సమయంలోనే నాగపూర్ జిల్లా మహిళా సదస్సు, భాగీరథీబాయి థోరట్ అధ్యక్షతన జరిగింది. దాదాపు వెయ్యి మంది స్త్రీ పురుషులు హాజరయ్యారు. మతమార్పిడి కోసం అంబేడ్కర్ ఇచ్చిన పిలుపుకు మద్దతుగా తీర్మానాలను ఆమోదించారు.



**అక్రమ నిర్మాణంలో ఉన్న ఆసుపత్రికి అనుమతి ఎలా వచ్చింది ?**

విటా సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ఐజీ స్టాచ్యు నుండి సుచిత్ర వెళ్లే దారిలో రహదారి పక్కనే ఉంది. పెట్రోల్ బంకు పక్కన బహిరంగంగానే సెల్లార్ నిర్మాణం చేపట్టారు.మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ సెల్లార్ ఉన్నందువల్ల దీనికి మున్సిపల్ వారి నుండి ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ వచ్చే అవకాశమే లేదు.అలాగే ఫైర్ నిబంధనలకు కూడా విరుద్ధంగా ఉన్నందున ఫైర్ సేఫ్టీ నుండి నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ వచ్చే అవకాశం లేదు. ఈ రెండు సర్టిఫికెట్ లు ప్రధానంగా ఉంటే తప్ప డిఎంఅండ్‌హెచ్ఓ నుండి హాస్పిటల్ కి అనుమతులు రావు. అసలు ఈ రెండు సర్టిఫికెట్ లు నకిలీవా లేక మున్సిపల్ ,అగ్నిమాపక అధికారులు అమ్ముడు పోయి ఇచ్చారా అనేది ప్రశ్నగా మారింది.దీని మీద మున్సిపల్, అగ్నిమాపక పై స్థాయి అధికారులే విచారణ చేసి తేల్చాలి.ఎందుకంటే ఈ సర్టిఫికెట్ల మీద డిఎంఅండ్‌హెచ్ఓకి ఛాలెంజ్ చేసే అవకాశం లేదు కాబట్టి నకిలీ వి ఉన్నా హాస్పిటల్‌కు పర్మిషన్‌లు ఇస్తున్నారు.






**సంబంధిత అధికారుల స్పందన ఇలా**

ఆసుపత్రి వారు గత అధికారులు ఉండగా రెసిడెన్షియ ల్ పర్మిషన్ తీసుకుని ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ తీసుకున్న ట్టు ఉన్నారు.అది కోర్టు పరిధిలో ఉండగా మేము ఎటువంటి చర్యలు తీసుకోలేమని మున్సిపల్ అధికారులు చెప్తున్నారు. ఫైర్ నిబంధనలకు విరుద్ధంగా ఉంటే ఫైర్ ఎన్‌ఓసి రాదు, ఫైర్ రూల్స్ కూడా మున్సిపల్ జీవో ఆధారంగానే ఉంటాయి అని అగ్నిమాపక అధికారులు చెప్తుంటే, మున్సిపల్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ని,ఫైర్ నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ ని మేము ఛాలెంజ్ చేయలేమని డిఎంఅండ్‌హెచ్ఓ చెప్తున్నారు.

**సీపీసీబీ ప్రకారం ఆసుపత్రులు 50 మీటర్ల రేడియల్ దూరంలో ఉండాలి**

సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మార్గదర్శకాల ప్రకారం పెట్రోల్ పంప్‌కు యాభై మీటర్ల రేడియల్ దూరంలో పది పడకలు, పది పడకలకు మించిన ఆసు పత్రులు ఉండాలి. కాని పెట్రోల్ పంప్ పక్కనే ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వకూడదు అనే నిబంధన మున్సిపల్ చట్టంలో కానీ, ఎన్ హెచ్ ఏ లో కానీ లేకపోవడంతో పెట్రోల్ పంప్ పక్కనే ఆసుపత్రులకు అనుమతులు ఇస్తున్నారు.

# గాల్లో ప్రాణాలు

## అక్రమంగా నిర్మించిన ఆసుపత్రిపై చర్యలేవి?

- ఫిర్యాదులు ఎన్ని వచ్చినా పట్టించుకోని అధికారులు
- నకిలీ ధ్రువపత్రాలతో ఆసుపత్రి నిర్వహణ ?
- ఆసుపత్రి పక్కనే ప్రమాద రూపంలో పొంచి ఉన్న పెట్రోల్ బంకు
- ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి వ్యాపారం
- భారీ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగితేకాని పట్టించుకోలేని స్థితిలోపై స్థాయి అధికారులు




హైదరాబాద్ సిటీ, ఏప్రిల్ 5 (జనంసాక్షి):

*అక్రమ నిర్మాణంలో ఉన్న ఆసుపత్రిపై ఎన్ని ఫిర్యాదు లు వచ్చినా అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహ రిస్తున్నారు. పక్కనే పెట్రోల్ పంపు ప్రమాదం రూపం లో పొంచి ఉంది. దాని పక్కనే ఓ ఫంక్షన్ హాల్ ఉండటంతో ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే భారీగా ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంది.అసలే భారీగా ఎండలు ఉండి ఎన్నో అగ్ని ప్రమాదాలు జరుగుతున్న సందర్భంలో ఈ ప్రమాదకరంగా మారిన హాస్పిటల్ మీద అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.*

గ్రేటర్ హైదరాబాద్ లోని కూకట్‌పల్లి జోనల్ పరిధి అల్వాల్ సర్కిల్ చంద్రాపురం కాలనీ రోడ్, ఫాథర్ బాలయ్య నగర్ లో విటా సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ మీద ఎన్ని ఫిర్యాదులు, వార్త కథనాలు వచ్చినా అధికారులు చర్యలు తీసుకోవడం లేదు.మున్సిపల్ నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్ ని నిర్మించడమే కాకుండా అందులో ఎమర్జెన్సీ సర్వీసు నిర్వహిస్తున్నారు. ఈ బిల్డింగ్ మున్సిపల్ నిబంధనలకు, ఫైర్ సేఫ్టీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నా కూడా ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ఈ అక్రమ నిర్మాణంలో వైద్య వ్యాపారం నిర్వహిస్తున్నారు.

గతంలోనూ పలుమార్లు ఫిర్యాదులు,కోర్టు కేసు ఇక్కడ హాస్పిటల్ నిర్మాణం చేపట్టవద్దని చంద్రాపురం కాలనీ వాసులు మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ కు,టౌన్ ప్లానింగ్ ఎసిపి కి పలుమార్లు ఫిర్యాదులు చేశారు.అయినా పట్టించుకోకపోవడంతో కోర్టులో కేసు వేశారు.కేసు కోర్టు పరిధిలో ఉన్నా కూడా ఈ ఆసుపత్రి యాజమాన్యం కోర్టు నిబంధనలను ధిక్కరిస్తూ ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి హాస్పిటల్ ను నడిపిస్తున్నారు.అధికారులు మాత్రం ఇవేమీ పట్టనట్టు మామూళ్ల మత్తులో పడి దీని మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు.

**అగ్ని ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు**

పెట్రోల్ పంపుకు ఒకవైపు హాస్పిటల్,మరోవైపు శ్రీ సాయి గార్డెన్ కల్యాణ మండపం ఉంది. ఈ కల్యాణ మండపం కి కూడా ఎటువంటి సేఫ్టీ లేదు. ఒకవేళ ఈ మూడింటిలో ఏదైనా అగ్ని ప్రమాదం జరిగితే ఈ మూడింటికి మంటలు వేగంగా వ్యాపిస్తాయి. వీటితో చుట్టూ ఉన్న ప్రదేశం కూడా కాలి బుడిదయ్యే అవకాశం ఉంది. అప్పుడు ఎవరు దీని మీద బాధ్యత వహిస్తారు. ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే హడావిడిగా చేసే అధికారులు, భారీగా స్టేట్ మెంట్లు ఇచ్చే నాయకులు ప్రమాదం ఉందని తెలిసినా, ఎన్ని ఫిర్యాదులు ఇచ్చినా పట్టించుకోవడం లేదు.

**టౌన్ ప్లానింగ్ బాటలోనే ఈవిడిఎం**

టౌన్ ప్లానింగ్ లో అవకతవకలు జరుగుతున్నాయని అక్రమ నిర్మాణాల బాధ్యతను ఈవిడిఎం తీసుకుంది. ఏదైనా అక్రమాలు జరిగితే స్వతంత్రంగా ఎన్ఫోర్స్ చేయాల్సిన ఈ వి డి ఎం కూడా అమ్ముడుపోయింది. అక్రమ నిర్మాణాల మీద ఎటువంటి చర్యలు తీసుకోకుండా టౌన్ ప్లానింగ్ బాటలోనే నడుస్తుంది కాబట్టే నిర్మాణదారులు అక్రమ నిర్మాణాలను నిర్మిస్తూ అటు జి హెచ్ ఎం సి ఖజానాకు గండి కొడుతున్నా, ఇటు ప్రజల ప్రాణాలు పోతున్నా కూడా పట్టించుకోవడం లేదు.ఇలాంటి వాటి మీద పై స్థాయి అధికారులే చర్యలు తీసుకోవాలి.

## షాడో సిఎంగా కెటిఆర్ అధికార దుర్వినియోగం


- తప్పుచేయకుంటే భుజాలు ఎందుకు తుడుముకుంటున్నారు
- ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) : కెటిఆర్ తప్పు చేయకపోతే గుమ్మడికాయ దొంగలాగ ఎందుకు భుజాలు తడుముకుం టున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కెటిఆర్ షాడో సిఎంగా పని చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ రాజకీయాలకు వాడుకున్నారని ఆయన మండిపడ్డారు. గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన బిఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ చిన్న సమస్య అని ఎందుకు అంటున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సినిమా రంగం వారి ఫోన్లు, సొంత పార్టీ ఎమ్మెల్యేల ఫోన్లు, ప్రత్యర్థుల ఫోన్‌లు ట్యాప్ చేశారని ఆయన మండిపడ్డారు. భద్రతకు ఉపయోగించాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను బిఆర్ఎస్ వాళ్లు రాజకీయ లబ్ధి కోసం వాడుకొని ప్రత్యర్థులను ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని, తప్పు చేసిన వారు కటకటాల్లోకి వెళ్తారని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్ నిజమని, విచారణలో అన్నీ తెలుతాయన్నారు. కెటిఆర్ తొందర పడుతున్నారన్నారు. ఐపిఎల్ టికెట్లు బ్లాక్‌లో అమ్ముతున్నారని, ఈ విషయాన్ని సిఎం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరతామన్నారు. తుక్కుగూడ సభకు యువత, నిరుద్యోగులు, యువత తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను తెలంగాణలో క్షేత్ర స్థాయికి ఎన్ఎస్‌యూఐ తీసుకువెళ్తుందన్నారు. ఈనె 8వ తేదీ నుంచి నియోజక వర్గ స్థాయి సభలు ప్రారంభమవుతాయన్నారు. ప్రతిరోజు రెండు నియోజక వర్గాల్లో సభలు నిర్వహిస్తామన్నారు. విద్యార్థులకు ఇచ్చిన హామీల అమలు, ఇండియా కూటమి అధికారంలోకి వచ్చాక ఏం చేయబోతుందన్నది వివరిస్తామన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కూన శ్రీశైలం గౌడ్

### కండువా కప్పి ఆహ్వానించిన దీపాదాస్ మున్షీ



హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) : గ్రేటర్ హైదరాబాద్‌లో పుంజుకోవాలని భావిస్తున్న కాంగ్రెస్ పార్టీ కీలక నేతలను పార్టీలోకి చేర్చుకోవడంపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సిఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షీ సమక్షంలో పార్టీలో చేరారు. కూన శ్రీశైలం గౌడ్‌కు దీపాదాస్ మున్షీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్‌బాబు, మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలు మైనంపల్లి హన్మంతరావు, పట్నం మహేందర్ రెడ్డి తదితరులు కూన శ్రీశైలం ఇంటికి వెళ్లి పార్టీలోకి రావాల్సిందిగా ఆహ్వానించిన విషయం తెలిసిందే. 1992 నుంచి యూత్ కాంగ్రెస్‌లో ఉన్న ఆయన 2009లో కాంగ్రెస్ పార్టీ తరపున కుత్బుల్లాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2021లో బిజెపిలో చేరి 2023లో కుత్బుల్లాపూర్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ టికెట్ ఆశించిన కూన శ్రీశైలంకు పార్టీ మొండి చేయి చూపింది. దీంతో ఆయన కొద్ది రోజులుగా పార్టీపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్ కార్యాచరణపై తన అనుచరులతో సమావేశం నిర్వహించిన ఆయన ఇవాళ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాగా, రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో కనీసం 14 స్థానాల్లోనైనా విజయం సాధించాలని కాంగ్రెస్ పార్టీ యోచిస్తోంది.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
06 ఏప్రిల్ 2024
తెలంగాణ

# బీఆర్ఎస్ వాళ్ళు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు..



**అన్ని శాఖలను అధ:పాతాళానికి తొక్కారు..**

**అప్పులను తీర్చుతూ సంక్షేమంను అందిస్తున్నాం..**

**మీ నమ్మకాన్ని వమ్ముచేయకుండా పనిచేస్తాం..**

**దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుంది..**

**ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో**

**మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం బ్యూరో,ఎప్రిల్5(జనంసాక్షి):** పది సంవత్సరాల కాలంలో రైతు రుణమాఫీ చేయకుండా బీఆర్ఎస్ వాళ్ళు ఇప్పుడు వచ్చి సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని రాష్ట్ర వ్యవసాయ. మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. .గురువారం వీడియోస్ కాలనీలో ఉన్న తన క్యాంపు పక్కన షెడ్ లో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అవినీతి, కబ్జాలతో, పోలీసులతో తిరిగి అధికారంలోకి వస్తామన్న దురుద్దేశ్యంతో అధికారమదంతో కార్యకర్తలను, ప్రజలను హింసించి, భయపెట్టారు. కానీ మీ శక్తిసామర్ధ్యాల ముందు, పట్టుదల ముందు వారి ఆశలు పటాపంచలు అయ్యాయని అన్నారు. సోనియాగాంధీ ఇచ్చిన 6గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ వస్తున్నామని అన్నారు. వాళ్ళు చేసిన అప్పులు, దానికి వడ్డీలు కట్టడానికే సరిపోతుందని, అయినా హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. మా 120 రోజుల పాలనను చూసిదేశమంతా తెలంగాణ వైపు చూస్తుందన్నారు. అందుకని మనం ఇచ్చిన గ్యారెంటీలనే దేశమంతా అమలు చేసేందుకు రాహుల్గాంధీ, ఖర్గే, ప్రియాంకాగాంధీలు శనివారం తుక్కుగూడలోని రాజీవ్ ప్రాంగణానికి వస్తున్నారని అన్నారు. మీరు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు ఎటువంటి కష్టం రాకుండా పరిపాలనను అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో జరిగిన అవకతవకలను సరిదిద్దుకుంటూనే సంక్షేమపాలనను అందిస్తామన్నారు. అన్నీచోట్ల పంటలు కోతకు వచ్చాయని, ఖమ్మం జిల్లాలో నీరులేక పంట ఎక్కడా ఎండిపోలేదన్నారు. భూగర్భజలాలపైనే రైతులు ఆధారపడుతున్నారని ఒక్క సెకన్ కూడా కరెంట్ పోకుండా రోజుకు రూ.50కోట్లు ఖర్చుపెట్టి రాష్ట్రంలో కరెంట్ ఇస్తున్నామన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లకోసం బీఆర్ఎస్ వాళ్ళు నీళ్ళ రాజకీయం చేస్తున్నారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బుద్దిచెపితే అది సరిపోలేదని, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి వస్తున్నారని మంత్రి ఎద్దేవ చేశారు. ఒక్క సీటు కూడా మీకు రానివ్వమని బీఆర్ఎస్ నేతలకు మంత్రి తుమ్మల సవాల్ విసిరారు. రాష్ట్ర వ్యవసాయ. మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ. తుక్కుగూడ జనజాతర సభకు పెద్ద ఎత్తుతరలిరావాలనిపిలుపునిచ్చారు ఈ సమావేశంలోజిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మెన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జావీద్, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు దొబ్బల సౌజన్య. . కార్పొరేటర్లు లకావత్ సైదులు, మలీదు వెంకటేశ్వర్లు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, రాపర్తి శరత్, సాధు రమేష్రెడ్డి, మిక్కిలినేని నరేందర్, ముస్తఫా, మల్లీ జగన్. మల్లీ వెంకటేశ్వర్లు. గజ్జల లక్ష్మి. పాకాల పాటి విజయనిర్మల. లకావత్ సైదులు. ఆళ్ళ నిరీషారెడ్డి. మరియు కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ బాటలో

# ఈ దేశ ప్రజానీకం నడవాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**



**ఖమ్మం అర్బన్, ఎప్రిల్5 (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి వేడుకల్లో ముందుగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తో కలిసి బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.బిజెపి పాలనలో దేశం రకరకాల అసమానతలు వ్యత్యాసాలతో విచ్ఛిన్నమైపోతుంది. ఎటువంటి వ్యత్యాసాలు లేకుండా ఈ దేశాన్ని అద్భుత జాతిగా నిర్మించిన బాబు జగ్జీవన్ రామ్ బాటలో ఈ దేశ ప్రజానీకం నడవాలని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లు పిలుపునిచ్చారు.బాబు జగ్జీవన్ రామ్ భారతదేశంలో పుట్టడం, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కావడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాను. జగ్జీవన్ రామ్ రక్షణ మంత్రి గానే కాకుండా అనేక రకాల శాఖల మంత్రిగా ఆయన దక్షతతో వ్యవహరించారు. జగ్ జీవన్ రామ్ పాలన అనుభవం భారతదేశ ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడానికి ఉపయోగపడింది.ఈ కార్యక్రమంలో వీరితో పాటు వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్,జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, కొత్తగూడెం భద్రాద్రి జిల్లా అధ్యక్షులు పొదెం వీరయ్య,నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, రరాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, పిసిసి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, ఖమ్మం నియోజక పార్లమెంటరీ ఎన్నికల ఇంఛార్జి శివ కుమార్, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దాసరి దానియల్,జిల్లా %×చీఖజ% ,మహిళా, యువజన, మైనారిటీ, కిసాన్ కాంగ్రెస్, సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు,దొబ్బల సౌజన్య, యాడ్లపల్లి సంతోష్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, దుద్దుకూరి వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్ ,మిక్కిలినేని మంజులనరేందర్, పల్లెబోయిన భారతి చంద్రం, గజ్జెల లక్ష్మీవెంకన్న, జిల్లా సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మిడి శ్రీనివాస్, మోతుకురి ధర్మారావు, వనం ప్రదీప్తచక్రవర్తి (బాబు), నగర సెల్, మైనారిటీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, బండి నాగేశ్వరరావు, అంజని కుమార్, రజి, తవిడబోయిన రవి, బండి రమేశ్, శ్రీను, అనిల్ కుమార్, ఏలూరి రవికుమార్, కొట్టేముక్కల నాగేశ్వరరావు, కమతం రామక్రిష్ణ, అక్కినేని పూర్ణ చందర్ రావు, గడ్డం వెంకటయ్య,విప్లవ కుమార్, పాషా, వేణు, షేక్ అబ్దుల్ రెహమాన్, ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప, రెంటాల ప్రసాద్, తలారి నాగభూషనం, సుదర్శన్, జాని, అవేజ్, రాకేశ్,తదితర నాయకులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాకి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**




**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** సమీక్షలో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, జిల్లాలో త్రాగునీటి సరఫరాపై వివరించారు. జిల్లాలో 957 గ్రామీణ ఆవాసాల్లో 93 త్రాగునీటికై కట్టడాలు, 2250.35 కి.మీ. మేర పైప్ లైన్ ఏర్పాటు ఉన్నట్లు తెలిపారు. ఇందులో 6 ఇంటెక్ వెల్స్, 8 డబ్ల్యుటిపి లు, 54 ఓహెచ్బీఆర్ లు, 6 జిఎల్బిఆర్ లు, 19 సంప్ లు ఉన్నాయన్నారు. జిల్లాలో 1972 బోర్ వెల్స్ ఉండగా, 1627 పనిచేస్తున్నట్లు, 331 మరమ్మత్తులు చేయించినట్లు,14 పాడయినట్లు ఆయన అన్నారు. అదేవిధంగా 10005 హ్యాండ్ పంప్ లు ఉండగా, 7199 పనిచేస్తున్నట్లు, 1887 మరమ్మతులు చేయించినట్లు, 919 పూర్తిగా పాడయినట్లు ఆయన తెలిపారు. ఎస్డీఎఫ్ క్రింద రూ. 502.95 లక్షలతో 209 పనులు, డిఎంఎఫ్టి క్రింద రూ. 610.90 లక్షలతో 249 పనులు త్రాగునీటి సరఫరాకు సంబంధించి చేపట్టినట్లు ఆయన అన్నారు. ఇందులో 35 పనులు పూర్తి కాగా, 111 బోర్ పనులు, 109 పంప్ సెట్ పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా లేనిచోట స్థానికంగా వ్యవసాయ బావులు తదితర నీటి వనరులు అద్దెకు తీసుకుంటున్నట్లు ఆయన అన్నారు. హ్యాండ్ పంప్ విడి భాగాలు గ్రామ పంచాయతీల్లో అందుబాటులో ఉంచుతున్నట్లు, అన్ని గ్రామ పంచాయతీల్లో నీటి పరీక్షలకు క్లోరోస్కోప్ లు అందించినట్లు తెలిపారు. ప్రతి మండలంలో మండల ప్రత్యేక అధికారి, ఎంపిడివో, ఎంపిఓ, ఏఇఇ లు రోజువారి త్రాగునీటి సరఫరా పర్యవేక్షణ చేస్తున్నట్లు ఆయన అన్నారు. ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో 100704 గృహాలకు 69 ఎంఎల్డి ప్రస్తుతం డిమాండ్ వున్నట్లు ఆయన తెలిపారు. మధిర మునిసిపాలిటీలో 6203 ఇంటి కనెక్షన్లకు 5.46 ఎంఎల్డి, సత్తుపల్లి మునిసిపాలిటీలో 6235 ఇంటి కనెక్షన్లకు 5.75 ఎంఎల్డి, వైరా మునిసిపాలిటీలో 9054 ఇంటి కనెక్షన్లకు 5.32 ఎంఎల్డి త్రాగునీటి సరఫరా డిమాండ్ ఉన్నట్లు ఆయన అన్నారు. ట్యా%శీ%కర్ల ద్వారా నీటి సరఫరా ఆవశ్యకత వస్తే, జిల్లాలో గ్రామపంచాయతీ లు, మునిసిపాలిటీల్లో 600 కు పైగా ట్యా%శీ%కర్లు ఉన్నట్లు, వీటిని వినియోగానికి తేనున్నట్లు ఆయన అన్నారు. పాలేరు రిజర్వాయర్ ద్వారా జూన్ వరకు త్రాగునీటి సరఫరాకై 1.74 టీఎంసీ ల నీరు అవసరం ఉంటుందని, ప్రస్తుతం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ నుండి వదులుతున్న నీటికి అదనంగా మే మాసంలో మరో టీఎంసీ నీరు అందిస్తే త్రాగునీటి సమస్యలు ఉండవని అన్నారు. వైరా రిజర్వాయర్ నకు జూన్ వరకు త్రాగునీటి అవసరాలకు 0.87 టీఎంసీ నీటి అవసరం ఉందని, నాగార్జున సాగర్ నుండి మే చివరి వారంలో 0.31 టీఎంసీ నీటి సరఫరా చేస్తే సమస్యలు ఉండవని అన్నారు. నీటి వనరులు లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నట్లు, ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వుంటూ, త్రాగునీటి సరఫరా సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివకుమార్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, జెడ్పి సిఇఓ వినోద్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ఇర్రిగేషన్, మిషన్ భగీరథ ఇంజనీర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**నవోదయలో సీట్ సాధించిన గిరిజన విద్యార్థి భానోత్ పార్దు**

**కోదాడ, ఏప్రిల్ 5 (జనంసాక్షి):** జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఇటీవల ప్రకటించిన ఆరో తరగతి పరీక్ష ఫలితాలలో అనంతగిరి మండల పరిధిలోని ఖానాపురం ఆవాస గ్రామమైన అజ్మీర తండా కు చెందిన బానోత్ బాలాజీ సుశీల కుమారుడు భానోత్ పార్ధు సీటు సాధించాడు. శ్రీకృష్ణవేణి హై స్కూల్లో ఐదో తరగతి చదువుతున్నాడు. ఆరవ తరగతిలో ప్రవేశం కొరకు ఖమ్మం జిల్లా కూసుమంచి చరణ్ కోచింగ్ సెంటర్ నందు నవోదయ కోచింగ్ తీసుకున్నాడు. ఇటీవల నవోదయ ఎంట్రన్స్ పరీక్షలు రాయగా' ప్రకటించిన ఫలితాలలో సత్తా చాటి నల్లగొండ జిల్లా చలకుర్తి కళాశాలలో సీటు సంపాదించి గిరిజన బిడ్డలకు ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పార్థును ప్రత్యేకంగా అభినందించారు.

## మద్రాస్ యూనివర్సిటీలో కట్టెకోలకు సత్కారం: తెలుగు శాఖ అభినందనలు



**ఖమ్మం టౌన్,ఎప్రిల్5(జనంసాక్షి)** మద్రాస్ విశ్వవిద్యాలయంలో ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ కవి, రచయిత, సీనియర్ జర్నలిస్ట్ కట్టెకోల చిన నరసయ్యకు ఘన సత్కారం లభించింది. మద్రాస్ మెరీనా బీచ్ ఆవరణ రజతోత్సవ ప్రాంగణంలో శుక్రవారం యూనివర్సిటీ తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఆ శాఖ అధ్యక్షులు ఆచార్యులు విస్తాలి శంకరరావు అధ్యక్షతన శ్రీ క్రోధి ఉగాది వేడుకలను నిర్వహించింది. వేడుకలలో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన తెలుగు కవులతో మద్రాస్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ చెన్నైకి చెందిన కవయిత్రి నిడమర్తి వసుంధరా దేవి నిర్వహణలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కవి సమ్మేళనంలో కట్టెకోల చిన నరసయ్య పాల్గొని కవితను ఆలపించారు. అనంతరం చెన్నైకి చెందిన ప్రముఖ సినీ గేయ రచయిత భువనచంద్ర, తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్యులు విస్తాలి శంకరరావులు కట్టెకోలను శాలువతో సత్కరించి, ప్రశంశాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలు పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు.

# వాహనదారులు అవగాహన పెంచుకోవాలి

**మద్యం, అతివేగం ప్రమాదాలకు కారణం - ఎంవిఐ వాకదాని వెంకటరమణ**



**ఖమ్మం, ఏప్రిల్ 5, (జనంసాక్షి):** డ్రైవింగ్ పై వాహనదారులు పూర్తి స్థాయిలో అవగాహన పెంచుకోవాలని ఖమ్మం ఎంవీఐ వాకదాని వెంకటరమణ సూచించారు. ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. ప్రమాదాలకు ముఖ్య కారణం మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగంగా వాహనాన్ని నడపడమేనని తెలిపారు. ప్రమాదాల నివారణ కోసం వీటిని దూరం పెట్టాలన్నారు. వాహనదారులు హెల్మెట్ , సీటు బెల్ట్ ధరించడం తప్పనిసరి అని, అలా చేసినప్పుడే ప్రమాద సమయంలో ప్రాణాలను నిలుపుకోగలుగుతామన్నారు. వాహనాలు పూర్తి సామర్థ్యంతో ఉన్నప్పుడే వాటిని రోడ్డు ఎక్కించాలని, లేనిపక్షంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిపై డ్రైవింగ్ చేయవద్దన్నారు. ముఖ్యంగా వాహన యజమానులు మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదన్నారు. అలా ఇచ్చినప్పుడు ఏదైనా ప్రమాదం జరిగితే వాహన యజమానులే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ప్రభుత్వం విధించే శిక్షకు వారే అర్హులని తెలిపారు. తెల్లవారుజామున ప్రమాదాలు ఎక్కువగా జురుగుతున్నాయని, రాత్రిపూట ప్రయాణాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రవాణ శాఖ కార్యాలయం కి వచ్చే వారు మధ్యలో దళారులను ఆశ్రయించవద్దని సూచించారు. సరైన ధ్రువపత్రాలతో కార్యాలయానికి వస్తే వారికి కావాల్సిన పని జరిగిపోతుందని తెలిపారు. ప్రజలు రవాణా శాఖ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని వెంకటరమణ సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు

# ప్రత్యేక చర్యలు

**ప్రమాదాల నివారణకు వాహన చోదకులు జాగ్రత్తలు పాటించాలి..**

**జిల్లా యస్.పి చందనా దీప్తి**



**నల్గొండటౌన్, ఏప్రిల్ 05(జనంసాక్షి):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా యస్.పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రమాదాలు ఎక్కువగా జరిగే నేషనల్ హైవే,స్టేట్ హైవేల పైన యాక్సిడెంట్ ఫ్రోన్,బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి, రోడ్డు ప్రమాదాలు నివారించడానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రధాన చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన భారీ కేడ్లను, కీలకమైన కూడళ్ళ వద్ద లైటింగ్, స్పీడు నియంత్రణ కోసం మలుపుల దగ్గర సూచికలు, బ్లింకింగ్ లైట్స్, బోలర్స్ ఏర్పాటు చేస్తూ, ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు . రాత్రి సమయంలో రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటున్నమని అన్నారు. వాహనదారులకు ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల అవగాహన కల్పించి రోడ్డు భద్రత పట్ల చైతన్య పరస్తున్నామని తెలిపారు. ఏదైనా ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన క్షత గాత్రులను దగ్గరలోని హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులను సమన్వయంతో ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటామని, వాహనదారులు ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలి అని అన్నారు.

# ఇవిఎం లను స్ట్రాంగ్ రూమ్ లకు రవాణాకు చర్యలు

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 5 (జనంసాక్షి)** ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నిమిత్తం ఇవిఎం ల మొదటి విడత ర్యాండమైజేషన్ చేపట్టిన అనంతరం నియోజకవర్గ సెగ్మెంట్ల వారిగా ఇవిఎం లను స్ట్రాంగ్ రూమ్ లకు రవాణాకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి, నూతన కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరచి, ఇవిఎం ల ఆన్లైన్ ర్యాండమైజేషన్ లో కేటాయించబడిన విధంగా ఆయా కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వివిప్యాట్లను సెగ్మెంట్ల వారిగా వేరుచేసి, ఆయా స్ట్రాంగ్ రూమ్ లకు భద్రత నడుమ రవాణాకు చర్యలు చేపడతామన్నారు. ఖమ్మం, పాలేరు సెగ్మెంట్లకు సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల, వైరా సెగ్మెంట్ కు సంబంధించి వైరా సాంఘీక సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల, కళాశాల, మధిర సెగ్మెంట్ కు సంబంధించి మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, సత్తుపల్లి సెగ్మెంట్ కు సంబంధించి జ్యోతి విద్యాలయం లో స్ట్రాంగ్ రూంలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెం డెంట్ రాంబాబు, మదన్ గోపాల్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి స్వర్ణ సుబ్బారావు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ ఆర్ఎ. విద్యాసాగర్, సిపిఐ (ఎం)పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాశ్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎన్. సత్యంబాబు, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి చీకటి రాంబాబు, టిడిపి పార్టీ ప్రతినిధు లు పాలడుగు టిఆర్. కృష్ణప్రసాద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు**



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** ఉష్ణోగ్రతలు నానాటికి పెరుగుతుండటం, ఎండకు తోడు వడగాలులు సైతం వీస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు కోరారు. శుక్రవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ బిస్.లత, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి వడదెబ్బపై పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ ప్రజలు ఎండ నుంచి రక్షణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.ఉష్ణోగ్రత పెరుగుతున్న దృష్ట్యా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వడదెబ్బ బారిన పడితే 108కు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణమే అక్కడకు చేరుకుంటారని చికిత్స అందిస్తారని, దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్తారని తెలిపారు.ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్, సూపర్వైజర్ ఏఎన్ఎంలతో కూడిన టీం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు.ఖద్దరు దుస్తులు ధరించాలని, బయటకు వెళ్ళినప్పుడు గొడుగు, చలవ కళ్లద్దాలు ధరిస్తే మంచిదని అన్నారు. ఎండ వేడిమికి శరీరంలో నీరు ఆవిరి కానుండటంతో దాహం వేసినా వేయకున్నా తరచుగా మంచినీళ్లు తీసుకోవడం మంచిదని, పండ్ల రసాలు ఎక్కువగా తీసుకోవాలని అన్నారు. మద్యం, కాఫీ, టీలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.అన్ని శాఖల సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిటిడిఓశంకర్, డిఎం శర్మ, ఏఓ సుదర్శన్ రెడ్డి, ఎస్సీ వెల్ఫేర్ ఆఫీసర్ లత, డిపిఆర్ఓ రమేష్ కుమార్, డీఎస్ఓ మోహన్ బాబు, డీఎఫ్ఓ రూపేందర్ సింగ్, డిఎంహెచ్ఓ డాక్టర్ కోట చలం, జిల్లా టాస్క్ ఫోర్స్ బృంద సభ్యులు,దున్నా శ్యామ్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వెంకటరమణ , డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్జీ కాలేజ్ లో వాకర్స్ ను కలిసిన బిజెపి నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి



**నల్గొండటౌన్, ఏప్రిల్ 05 (జనంసాక్షి):** దేశ సమగ్రత కోసం బిజెపికి ఓటెయ్యాలి 400 సీట్లతో మోడీ ప్భురదేశ సమగ్రత, దేశ రక్షణ కోసం ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేయాలని.బిజెపి నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ప్రచారంలో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల లో ఉదయం వాకర్స్, క్రీడాకారులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ లోనే భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలిపేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని, ఆయన నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాలన్నారు. భారతదేశాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరు బిజెపికి ఓటేయాలని నరేంద్ర మోడీ తోనే దేశ రక్షణ సాధ్యమన్నారు. కరోనా కష్టకాలంలో దేశాన్ని రక్షించిన నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరికి ఉచితంగా టీకాలు అందించారని, బ్రిటిష్ ప్రధాని సైతం తను వేసుకున్న కరోనా వ్యాక్సిన్ ఇండియాది అని చెప్పడం మన దేశానికి మోడీ తెచ్చిన ఘనత అన్నారు. ప్రపంచానికే వ్యాక్సిన్ అందించిన చరిత్ర ఇండియాది అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి 400 సీట్లతో అఖండ మెజార్టీ సాధించి దేశాన్ని అభివృద్ధి వైపు తీసుకువెళ్లడంలో ప్రధాని నరేంద్ర మోడీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తారని, ప్రతి ఒక్కరు బీజేపీని ఆదరించి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. కళాశాలలో క్రీడాకారులతో కలిసి ఎంతో ఉత్సాహంగా క్రికెట్, వాలీబాల్ ఆడారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, నాయకులు పార్లమెంట్ కన్వీనర్ మున్సిపల్ లో లీడర్ బండారు ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతే పాక లింగస్వామి అసెంబ్లీ కన్వీనర్ భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి, కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు, దాసరి సాయి,గుర్రం వెంకటేశం ,యువ మోర్చ జిల్లా అధ్యక్షులు వంగూరి రాఖి,గడ్డం మహేష్, పట్టణ ఉపాధ్యక్షుడు బైరు సత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి గాలి శ్రీను, యువమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రేబెల్లి కిరణ్,జిల్లా యువ మోర్చ జిల్లా కార్యదర్శి గుండ్లపల్లి శాంతస్వరూప్,అనుముల దేవినిమ్మల,సుధాకర్ రెడ్డి, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి శివ,మహేష్ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విపణి

# త్వరలో యూపీఐతో క్యాష్ డిపాజిట్




**ముంబయి(జనంసాక్షి):**సౌలభ్యం, వేగం కారణంగా భారత్‌లో యూపీఐకి గణనీయమైన ప్రజాదరణ లభిస్తోంది. డిజిటల్ చెల్లింపుల వృద్ధికి ఇది ఎంతగానో దోహదం చేస్తోంది. ఈ నేపథ్యంలో దీని వినియోగాన్ని ఆర్‌బీఐ ఎప్పటికప్పుడు విస్తరిస్తోంది. తాజాగా నగదు డిపాజిట్లను సైతం యూపీఐ ద్వారా చేసే సదుపాయాన్ని త్వరలో తీసుకురానున్నట్లు ఆర్‌బీఐ శుక్రవారం ప్రకటించింది. 'క్యాష్ డిపాజిట్ మెషీన్లలో ఇప్పటి వరకు డెబిట్ కార్డు ద్వారా మాత్రమే నగదు డిపాజిట్ చేసే సదుపాయం ఉంది. త్వరలో యూపీఐని ఉపయోగించి కూడా సీడీఎంలో డబ్బును జమ చేసే వెసులుబాటును తీసుకొస్తున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. దీనికి సంబంధించిన మార్గదర్శకాలను త్వరలో ప్రకటిస్తామని వెల్లడించింది. బ్యాంకుల్లో భారీ క్యూలను నివారించేందుకు ఆర్‌బీఐ సీడీఎం వసతిని తీసుకొచ్చిన విషయం తెలిసిందే.మరోవైపు డిజిటల్ చెల్లింపుల్లో వినియోగదారులకు మరింత సౌలభ్యం కల్పించేందుకు ఆర్‌బీఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. థర్డ్‌-పార్టీ యూపీఐ యాప్‌ల ద్వారా ఆన్‌లైన్ వాలెట్లు, ప్రీ -లోడెడ్ గిఫ్ట్ కార్డుల వంటి 'ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్'ను సైతం అనుసంధా నించేందుకు అనుమతించాలని నిర్ణయించింది. ప్రస్తుతం, జఖఎ చెల్లింపులు చేయడానికి బ్యాంకు ఖాతాను అదే బ్యాంకు ఇచ్చే జఖఎ యాప్ లేదా ఏదైనా థర్డ్ పార్టీ యాప్‌నకు అనుసంధానిస్తున్నాం. అలాగే పీపీఐలను వాటిని జారీ చేసే యాప్‌లకు అనుసంధానించి యూపీఐ చెల్లింపులు చేస్తున్నాం. ఇకపై థర్డ్‌పార్టీ యాప్‌లకు సైతం పీపీఐలను లింక్ చేసే వెసులుబాటు తీసుకురానున్నట్లు ఆర్‌బీఐ శుక్రవారం ప్రకటించింది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను త్వరలో వెల్లడిస్తామని తెలిపింది.

# విదేశీ విద్యా రుణాలపై అవగాహన అవసరం



**జనంసాక్షి:**నేడు చాలా మంది యువత చదువుల కోసం విదేశాలకు వెళ్లాలని ఎదురు చూస్తున్నారు. విదేశాల్లో విద్యనభ్యసించడానికి ఖర్చు ఎక్కువే అవుతుంది. విదేశీ విద్యకు ఖర్చు గతంతో పోలిస్తే ఇప్పుడు బాగా పెరిగింది.ఈ కారణంగా చాలా మంది తల్లిదండ్రులు..పిల్లల విదేశీ విద్యను నెరవేర్చడంలో విఫలమవుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విదేశీ విద్యా రుణం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను నెరవేర్చడానికి బ్యాంకులు కూడా వేగంగా రుణాలిస్తున్నాయి. అయితే, ఈ విద్యా రుణాల గురించి, అనేక ఇతర అంశాల గురించి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అనేక సందేహాలు ఉన్నాయి. కాబట్టి, విద్యార్థుల విదేశీ విద్యకు సంబంధించి మరిన్ని విషయాలు తెలుసుకోవడం చాలా అవసరం.చాలా మంది విద్యార్థులకు అన్ని అంతర్జాతీయ కోర్సులకు విద్యా రుణం లభిస్తుందా అనేది సందేహం. దాదాపుగా అన్ని బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు విదేశీ విద్యా కలలను సాధించాలని ఆకాంక్షించే విద్యార్థుల కోసం అనేక రకాల విద్యా ఫైనాన్సింగ్ పరిష్కారాలను రూపొందించాయి. ఈ రుణాల పరిధి..సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ వంటి సంప్రదాయ కోర్సులకు మాత్రమే పరిమితం కాకుండా..ఏవియేషన్, ఫిల్మ్ మేకింగ్, సౌండ్ ఇంజనీరింగ్ వంటి సంప్రదాయేతర రంగాలకు కూడా విస్తరించాయి. ఇంకా కొన్ని రుణ సంస్థలు ఎగ్జిక్యూటివ్ ఎంబీఏ, వొకేషనల్, స్కిల్లింగ్, అప్‌స్కిల్లింగ్ ప్రోగ్రామ్స్ కోసం కూడా విద్యా రుణాలను అందిస్తున్నాయి.ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏ విశ్వవిద్యాలయంలోనైనా చదువుకోవడానికి విద్యారుణం పొందవచ్చా, లేదా అని తెలుసుకోవడం కూడా చాలా అవసరం.

అయితే, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపుఉన్న ఏ విశ్వవిద్యాలయాలలోనైనా నాణ్యమైన విద్యను ఇబ్బందులు లేకుండా చదువుకోవడానికి విద్యా రుణాలు అందుబాటులో ఉన్నాయని బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు చెబుతున్నాయి. రుణ సంస్థలు..విద్యార్థుల విద్యాపరమైన ఆకాంక్షలకు ఆటంకం లేకుండా రుణ సహాయం చేస్తున్నాయి. ట్యూషన్ ఫీజులు, వసతి, ప్రయాణ ఖర్చులు, అభ్యాస పరికరాల ఖర్చు, జీవన వ్యయాలు, ఇతర విద్యా సంబంధిత ఖర్చులను విద్యా రుణంలో భాగంగా రుణ సంస్థలు కవర్ చేస్తున్నాయి.ఈ విద్యా రుణాలకై వడ్డీ రేట్లు..బేస్ రేటు, స్ప్రెడ్ రేటు అనే రెండువిధాలుగా ఉంటాయి. బేస్ రేటును రుణ సంస్థలు ముందుగా నిర్ణయిస్తాయి, ఇవి బ్యాంకును బట్టి కూడా మారతా యి. స్ప్రెడ్ రేటు రుణ కాలవ్యవధిలో మార్కెట్ కదలికలను బట్టి మారతాయి. కాబట్టి, దీన్ని వేరియబుల్ వడ్డీ రేటు అని కూడా అంటారు. ఈ వడ్డీ రేట్లు.. విద్యార్థి ఎంచుకున్న దేశం, విశ్వవిద్యాలయం, కోర్సు, కోరిన రుణ మొత్తం, రుణ రకం, ఎంచుకున్న రుణ కాలవ్యవధి, సహ-రుణగ్రహీత రుణ చెల్లింపుల చరిత్ర వంటి బహుళ అంశాల ఆధారంగా మారవచ్చు. ఇంకా నిర్దిష్ట రుణానికి వడ్డీ రేటును నిర్ణయించే ముందు ఆర్థిక సంస్థలు వివిధ అంశాలను అంచనా వేస్తాయి. విద్యార్థికి సంబంధించిన భవిష్యత్తు ఉపాధి సామర్థ్యాన్ని నిర్ణయించడానికి విశ్వవిద్యాలయ చరిత్ర, విద్యార్థి అకడమిక్ స్కోర్లు, ప్రవేశ పరీక్ష స్కోర్లు వంటి వాటిని చూస్తాయి. అలాగే, చాలామంది విద్యార్థులు కేవలం వడ్డీ రేట్ల ఆధారంగా రుణ సంస్థలను షార్ట్ లిస్ట్ చేయడంలో సాధారణ తప్పులు చేస్తుంటారు. కానీ, రుణసంస్థల అంక్షలు, 100% ఫైనాన్సింగ్, కస్టమర్ సర్వీస్ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా విద్యార్థులు మెరుగైనా రుణ సంస్థను ఎంచుకోవచ్చు.విదేశీ విద్యా రుణాలు తీసుకునేటప్పుడు తల్లిదండ్రుల పాత్ర కూడా చాలా కీలకం. పిల్లల విద్యా ప్రణాళికాలో వారు ఎప్పుడూ భాగంగానే ఉంటారు. పిల్లలను మొదటి నుంచి అర్థం చేసుకుని, సరైన గైడెన్స్ ఇవ్వడమే కాకుండా, సహ-రుణగ్రహీతలుగా సహ సంతకం చేయడం ద్వారా రుణ దరఖాస్తు ప్రక్రియలో చురుకుగా వ్యవహరిస్తారు. ఇది రుణ దరఖాస్తుకు సంబంధించిన మొత్తం క్రెడిట్ యోగ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పిల్లల విద్యా రుణానికి.. తల్లిదండ్రుల ఆస్తి లేదా ఎఫ్‌డీలు వంటి అవసరమైన పూచీకత్తును తాకట్టు పెట్టి సురక్షిత రుణం కోసం దరఖాస్తు చేయొచ్చు. వారి ఆర్థిక సహాయం, నిబద్ధత, రుణం గురించిన పరిజ్ఞానం..పిల్లల విదేశీ చదువుల కోసం విద్యా రుణాన్ని విజయవంతంగా పొందేందుకు ఎంతగానో దోహదపడతాయి.విద్యా రుణాలను ఎంచుకునే విద్యార్థులు రుణాన్ని తప్పనిసరిగా తిరిగి చెల్లించే అంశానికి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఆర్థిక క్రమశిక్షణను సరిగ్గా నిర్వహించడం ద్వారా ఈఎంఐలను సరైనా సమయానికే చెల్లించొచ్చు. దీనివల్ల మెరుగైన క్రెడిట్ స్కోరు పొందడానికి అవకాశం ఉంటుంది. విద్యార్థికి రుణం చెల్లించడానికి గ్రేస్ పీరియడ్ వెసులుబాటు ఉన్నప్పటికీ..ఈ సమయంలో తీసుకున్న రుణానికి వడ్డీ చెల్లించడం ఉత్తమం. దీనివల్ల రుణ బకాయిలు పేరుకుపోకుండా ఉంటాయి. అంతేకాకుండా అత్యవసర పరిస్థితుల్లో విద్యా రుణ చెల్లింపును కొనసాగించడానికి విద్యార్థులు తప్పనిసరిగా కొంత నిధిని పక్కన పెట్టాలి. అంతర్జాతీయ విద్య కోసం రుణం పొందే ప్రక్రియ.. సాధారణంగా విదేశీ విశ్వవిద్యాలయం నుంచి అడ్మిషన్ లెటర్, వీసా సిద్ధంగా ఉందో లేదో అనే దానితో సంబం ధం లేకుండా ముఖ్యమైన దశలలో ప్రారంభమవుతుంది.

### గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
| --- | --- |
| ₹ 3.75 | ₹ 3.77 |

### బంగారం ధరలు (10 గ్రాములు)

హైదరాబాద్

| ₹64,150 (22 క్యారెట్లు) | ₹69,980 (24 క్యారెట్లు) |
| --- | --- |

చెన్నై

| ₹65,100 (22 క్యారెట్లు) | ₹ 71,020 (24 క్యారెట్లు) |
| --- | --- |

### వెండి ధరలు (కేజీ)

హైదరాబాద్ ₹85,000

# నాడు ఎల్‌ఐసీ ఏజెంట్.. నేడు బిలియనీర్

**భారత్‌లో కురువృద్ధుడైన సంపన్నుడుగా నిలిచిన లక్ష్మణ్ దాస్ మిత్తల్**



**జనంసాక్షి:**లక్ష్మణ్ దాస్ మిత్తల్ భారత్‌లో అత్యంత వృద్ధుడైన బిలియనీర్‌గా నిలిచారు. ప్రస్తుతం ఆయన వయసు 93 సంవత్సరాలు.తన వృత్తి జీవితం ప్రారంభంలో ఎల్‌ఐసీ ఏజెంట్‌గా పనిచేసిన ఆయన ప్రస్తుత ఆస్తుల విలువ.. 2.9 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇటీవలే విడుదలైన ఫోర్బ్స్ 2024 ప్రపంచ బిలియనీర్ల లిస్ట్ ద్వారా ఈ విషయం వెల్లడైంది. దీనికిముందు మహీంద్రా అండ్ మహీంద్రా మాజీ ఛైర్మన్ కేశుబ్ మహీంద్రాకు ఈ గుర్తింపు ఉండేది. అయితే ఆయన ఏప్రిల్ 12, 2023లో మరణించారు.ఇక, ఈ లక్ష్మణ్‌దాస్ స్వరాష్ట్రం పంజాబ్. 1931లో హోశియాపుర్‌లో జన్మించారు. ఆయన ఉర్దూలో మాస్టర్స్ డిగ్రీ చేశారు. తర్వాత మారుతి ఉద్యోగ్‌లో డీలర్‌షిప్ కోసం దరఖాస్తు చేసుకోగా .. అది తిరస్కరణకు గురైంది. అనంతర కాలంలో వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన ఆయన.. ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్‌ను ఏర్పాటుచేశారు. 60 ఏళ్ల వయసులో సోనాలిక ట్రాక్టర్లను ఆవిష్కరించారు. ఇప్పుడు ఆ గ్రూప్ అంతర్జాతీయ స్థాయిలో కార్యకలాపాలు నిర్వర్తిస్తోంది. ప్రస్తుతం ఆ సంస్థను ఆయన కుమారులు చూసుకుంటున్నారు. ఇక, మిత్తల్ కుమార్తె ఉషా సంగవాన్.. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు తొలి మహిళా మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించడం విశేషం. ఇదిలా ఉంటే, ఫోర్బ్స్ ప్రపంచ బిలియనీర్ల జాబితా ప్రకారం.. 116 బిలియన్ డాలర్ల నికర సంపదతో ముకేశ్ అంబానీ ప్రపంచంలో 9వ స్థానంలో నిలిచారు. 2023లో ఆయన సంపద 83.4 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక భారత్‌లో రెండో సంపన్నుడైన గౌతమ్ అదానీ 17వ స్థానంలో ఉన్నారు. మొత్తంగా దేశ సంపన్నుల సంఖ్య 200కు చేరింది.

# సరికొత్త విభాగంలోకి యాపిల్..?

**హోమ్ రోబోటిక్స్ విభాగంలో అడుగుపెట్టేందుకు సన్నద్ధత**

ఆటో మొబైల్ విభాగంలో అడుగుపెట్టేందుకు 'ప్రాజెక్ట్ టైటన్' పేరిట కసరత్తు చేసిన యాపిల్ చివరకు ఆ ప్రాజెక్టును పక్కన పెట్టేసింది.అనివార్య కారణాలతో స్మార్ట్ కార్ ప్రాజెక్ట్‌కు స్వస్తి పలికింది. ఇప్పుడు టెక్ దిగ్గజం తాజాగా హోమ్ రోబోటిక్స్ విభాగంలో అడుగుపెట్టేందుకు సన్నద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని ప్రచురించింది.యాపిల్ తీసుకురానున్న ఈ రోబో యజమానిని అనుసరిస్తూ.. వారికి పనులు చేయడంలో సాయపడుతుంది. ఇంటి పనుల్లో తోడ్పడుతుంది. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనాల్సి వచ్చినప్పుడు డిస్‌ప్లే చూపిస్తుంది. ఈ రోబో రెండు చేతులు, ఒక డిస్‌ప్లేతో రానున్నట్లు తెలుస్తోంది. యాపిల్ హార్డ్‌వేర్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ విభాగాలు ఈ ప్రాజెక్ట్‌పై పని చేయనున్నాయని సమాచారం. ఈ ప్రాజెక్ట్ ఇంకా ఆరంభ దశలోనే ఉందని, దీనిపై యాపిల్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది.యాపిల్ పరిశోధనపై పెద్ద మొత్తంలో ఖర్చు చేస్తూ ఉంటుంది. ప్రాజెక్ట్ వల్ల లాభనష్టాలను బేరీజు వేసుకుంటుంది. తీరా ప్రాజెక్ట్ తుది దశకు చేరినా అవసరం లేదనుకుంటే ఆ ప్రాజెక్ట్‌ను పూర్తిగా పక్కన పెట్టేస్తుంది. ఈ తరహాలో స్మార్ట్ కారు, డిస్‌ప్లే ప్రాజెక్టులను యాపిల్ పక్కనపెట్టింది. ఇందులోభాగంగా యాపిల్ దాదాపు 600 మంది ఉద్యోగులను తాజాగా విధుల నుంచి తొలగించింది. కొత్త తరం స్క్రీన్ డెవలప్‌మెంట్‌పై పనిచేస్తున్న 87 మందితో పాటు.. కారు ప్రాజెక్టు నుంచి వీరిని తీసేసినట్లు తెలుస్తోంది.







# భూకంపానికి ఎదురునిలిచిన తైపీ-101

## భారీ కుదుపుల నుంచి ఆకాశహర్మ్యాన్ని రక్షించిన 'స్టీల్‌బాల్'

**జనంసాక్షి:**భారీ భూకంపం తైవాన్‌ను కుదిపేసింది. తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. 1,011 మంది గాయపడ్డారు. ప్రకంపనల తీవ్రతకు ఆ ద్వీపం వ్యాప్తంగా దాదాపు 770 భవనాలు దెబ్బతిన్నాయి.భారీ వంతెనలు కొన్ని సెకన్లపాటు అటూ, ఇటూ ఊగాయి. రోడ్లపై వాహనాలు కుదుపులకు లోనైన పలు వీడియోలు బయటకొచ్చాయి. భూకంప కేంద్రానికి 80 మైళ్ల దూరంలో ఉన్న తైపీలోనూ భవనాలు ప్రమాదకర స్థాయిలో కుదుపులకు గురయ్యాయి. కానీ, ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన ఆకాశహర్మ్యం అయి న తైపీ-101కి మాత్రం ఏమీ కాలేదు. ఆధునిక ఇంజినీరింగ్ సాధించిన అద్భుత విజయంగా అభివర్ణిస్తున్న ఈ భారీ నిర్మాణంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక వ్యవస్థే అందుకు కారణం.



**660 టన్నుల గోళం..**

భూకంపం సంభవించినప్పుఏడు 1,667 అడుగుల తైపీ-101 కొద్దిగా ఊగినట్లు వీడియో ఫుటేజీల్లో కనిపిస్తోంది. కానీ, భారీ కుదుపులకు మాత్రం లోను కాలేదు. 101 అంతస్తుల ఈ ఆకాశహర్మ్యంలో పై భాగంలో ఏర్పాటుచేసిన గోళం లాంటి వస్తువే అందుకు కారణం. దీన్నే ఇంజినీరింగ్ పరిభాషలో 'ట్యూన్డ్ మాస్ డ్యాంపెనర్'గా వ్యవహరిస్తారు. 87 నుంచి 92 అంతస్తుల మధ్య ఈ భారీ గోళాన్ని 92 మందమైన కేబుల్స్‌తో బిగించారు. దీని బరువు 660 టన్నులు. మొత్తం 41 భారీ ఉక్కు షీట్లతో నిర్మించారు. దీని వ్యాసం 18 అడుగులు. ఇది ఏ దిశలో నైనా దాదాపు 5 అడుగుల వరకు కదులుతుంది. ఫలితంగా, భారీ ప్రకంపనల వల్ల వచ్చే కుదుపులను ప్రతిఘటించే లేదా తగ్గించే లోలకంలా పని చేస్తుంది.

**భారీ గాలుల నుంచి కూడా..**

ప్రపంచవ్యాప్తంగా ఆకాశహర్మ్యాల్లో ఇలాంటి ట్యూన్డ్ మాస్ డ్యాంపెనర్లను వాడుతున్నట్లు స్టీఫెన్ తెలిపారు. భూకంపాల సమయంలో వచ్చే ప్రమాదకర కుదుపుల వల్ల కలిగే 'హార్మోనిక్ వైబ్రేషన్స్' కారణంగా భవనాలు కుప్పకూలుతాయని తెలిపారు. భవనాలు వాటి సొంత రెసొనెన్స్ వద్ద కంపిస్తే కుదుపులు క్రమంగా పెరగడమే అందుకు కారణమని భౌతికశాస్త్ర సూత్రాల ఆధారంగా వివరించారు. వాటి నుంచి రక్షించేందుకే ఈ డ్యాంపె నర్లను ఏర్పాటుచేస్తారని తెలిపారు. భారీ గాలులు వీచే సమయంలో భవనంలో ఉండేవారికి కలిగే అసౌకర్యం నుంచి కూడా ఇది రక్షణ కల్పిస్తుందని చెప్పారు.

### ఎలా పనిచేస్తుందంటే..

"భవనం ఊగినప్పుడు ట్యూన్డ్ మాస్ డ్యాంపెనర్లు వ్యతిరేక దిశలో కదులుతాయి. తైపీ-101లో ఈ గోళం వేలాడుతూ ఉంటుంది. అకస్మాత్తుగా టవర్‌లో కుదుపులు వచ్చినప్పుడు అది వ్యతిరేక దిశలో ఊగుతుంది. తద్వారా గతిశక్తిని గ్రహిస్తుంది. గోళానికి, టవర్‌కు మధ్య ఉన్న హైడ్రాలిక్ సిలిండర్లు ఆ శక్తిని ఉష్ణంగా మార్చి చెదరగొడతాయి" అని 'సూపర్‌టాల్: హౌ ద వరల్డ్స్ టాలెస్ట్ బిల్డింగ్స్ ఆర్ రీషేపింగ్ అవర్ సిటీస్ అండ్ లైవ్స్' పుస్తక రచయిత స్టీఫెన్ వివరించారు.



**నిర్మాణంలోనూ ప్రత్యేకత..**

ఈ డ్యాంపెనర్‌తో పాటు భారీ ప్రకంపనలను సైతం తట్టుకునేలా తైపీ-101 నిర్మా ణంలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు స్టీఫెన్ తెలిపారు. లోతైన పునాదిపై 380 కాంక్రీటు, ఉక్కు పిల్లర్లతో ఈ టవర్‌ను నిర్మించినట్లు వెల్లడించారు. అలాగే బిల్డింగ్ మూల నిర్మాణాన్ని భారీ బీములు, ఉక్కు పిల్లర్లతో అనుసంధానించినట్లు చెప్పారు. ఇవన్నీ ఈ ఆకాశహర్మ్యానికి పటిష్ఠతను చేకూర్చినట్లు చెప్పారు. డిజిటల్ డిజైనింగ్ దశలోనే అన్ని రకాల ప్రమాదాలను తట్టుకునేలా దీన్ని పరీక్షించినట్లు చెప్పారు.

# శశిథరూర్ ఆస్తులు రూ.55 కోట్లు

**తిరువనంతపురం:** తిరువనంతపురం లోక్‌సభ స్థానం నుంచి వరుసగా నాలుగోసారి ఎంపీగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ నేత శశిథరూర్ తన మొత్తం ఆస్తుల విలువ రూ.55 కోట్లుగా ప్రకటించారు.నామినేషన్ పత్రాలతో పాటు దాఖలు చేసిన అఫిడవిట్‌లో థరూర్ తన ఆస్తులు, అప్పుల వివరాలను తెలియజేస్తూ తన వద్ద ప్రస్తుతం రూ.49 కోట్లకు పైగా స్థిరాస్తులు ఉన్నాయని తెలిపారు. ఇందులో 19 బ్యాంకు ఖాతాలు, బాండ్లు, డిబెంచర్లు, మ్యూచువల్ ఫండ్‌లలో పెట్టుబడులు ఉన్నాయన్నారు. చరాస్తులలో రూ.32 లక్షల విలువైన 534 గ్రాముల బంగారం, రూ.36,000 నగదు, మారుతీ సియాజ్, మారుతీ ఎక్స్‌ఎల్6 అనే రెండు కార్లు ఉన్నాయని అఫిడవిట్‌లో పేర్కొన్నారు.కాగా థరూర్ ఫ్లెచర్ స్కూల్ ఆఫ్ లా అండ్ డిప్లొమసీ (టఫ్ట్స్ యూనివర్సిటీ, యూఎస్‌ఏ) నుంచి లా అండ్ డిప్లొమసీలో పీహెచ్‌డీ చేశారు. యూఎస్‌ఏలోని పుగెట్ సౌండ్ విశ్వవిద్యాలయం నుంచి ఇంటర్నేషనల్ అఫైర్స్‌లో గౌరవ డాక్టర్ ఆఫ్ లెటర్స్ పొందారు. కాగా ఈయన తొమ్మిది కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు తెలిపారు. ప్రస్తుతం వీటిలో నాలుగు కేసులకు సంబంధించి థరూర్ విచారణ దుర్కొంటున్నట్లు అఫిడవిట్ పేర్కొంది.

# బీజేపీ నేతలకు మతిభ్రమించింది

ప్రథమ ప్రధాని అని అంటారు. దక్షిణాదికి చెందిన మరో బీజేపీ నాయకుడేమో మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని అని చెప్పుకొచ్చారు. ఇలాంటి వారంతా ఎక్కడ డిగ్రీలు చేశారని వ్యంగ్యంగా కేటీఆర్ ప్రశ్నించారు. భారతదేశ ప్రథమ ప్రధాని సుభాష్ చంద్రబోస్ అని ఓ టీవీ ఇంటర్వ్యూలో బీజేపీ ఎంపీ అభ్యర్థి కంగనా రనౌత్ పేర్కొన్నారు. మరో బీజేపీ ఎంపీ అభ్యర్థి కే అన్నామలై ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ.. మహాత్మాగాంధీ మన దేశ ప్రధాని అని చెప్పుకొచ్చారు. ఈ వ్యాఖ్యలను విన్న నెటిజన్లు వీరిద్దరూ వాట్సాప్ యూనివర్సిటీ స్టూడెంట్స్ అంటూ విమర్శలు గుప్పించారు. ఈ ఇద్దరు నేతలు మాట్లాడిన వీడియోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

# దంచికొడుతున్న ఎండలు

తర్వాత ఉష్ణోగ్రతలు కాస్త తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ జిల్లాల్లో వడగాలులు వీస్తాయని పేర్కొంది. ఆదివారం ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ వడగాలులు వీస్తాయని తెలిపింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. అలాగే, ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

## జనంసాక్షి జాతీయం అంతర్జాతీయం




# పాకిస్థాన్ కోర్టుల్లో 'విషపు లేఖల' కలకలం..!

**ఇస్లామాబాద్(జనంసాక్షి):**పాకిస్థాన్‌లోని ఉన్నత న్యాయస్థానాలకు ఇటీవల వచ్చిన అనుమానాస్పద లేఖలు కలకలం సృష్టించాయి. ఇస్లామాబాద్, లాహోర్ హైకోర్టు న్యాయమూర్తులకు పదుల సంఖ్యలో ఇటువంటి లేఖలు రావడం చర్చనీయాంశమైంది.వాటిలో తెల్లటి పౌడర్ ఉండటం మరింత భయాందోళనలకు కారణమయ్యింది. తొలుత ఆంత్రాక్స్ కారక పదార్థంగా భావించినప్పటికీ.. పరీక్షల అనంతరం అది కాదని నిర్ధరించారు. మరోవైపు రంగంలోకి దిగిన జాతీయ దర్యాప్తు సంస్థలు నిందితులను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యాయి. న్యాయమూర్తులను బెదిరించడమే లక్ష్యంగా అవి వచ్చినట్లు అనుమానిస్తున్నారు.పాకిస్థాన్‌లోని లాహోర్ హైకోర్టుకు చెందిన ముగ్గురు న్యాయమూర్తులకు ఏప్రిల్ 3న 'వైట్ పౌడర్'తో కూడిన లేఖలు వచ్చాయి. ఇస్లామాబాద్ హైకోర్టులోని ఎనిమిది మందికి ఈ తరహా లేఖలు వచ్చిన మరుసటి రోజే ఈ పరిణామం చోటుచేసుకుంది. తొలుత దాన్ని 'ఆంత్రాక్స్'గా భావించారు. పరీక్షించిన ఫోరెన్సిక్ బృందం అది ఆంత్రాక్స్ కాదని.. ఆర్సెనిక్ కలిగిన పదార్థంగా నిర్ధరించారు. అయితే, అది స్వచ్ఛమైన రూపంలో లేదని వెల్లడించారు. రావల్పిండిలోని జనరల్ పోస్టాఫీసు నుంచి ఈ లేఖలు వచ్చినట్లు అధికారులు గుర్తించారు. అక్కడ సీసీటీవీ కెమెరాలు లేకపోవడంతో నిందితులను కనుక్కోవడం కష్టంగా మారింది. కవర్లపై ఉన్న వేలిముద్రల ద్వారా వారి జాడను గుర్తించే పనిలో దర్యాప్తు సంస్థలు మునిగిపోయాయి.తమకు అనుకూలంగా తీర్పు పొందేందుకు గూఢచార సంస్థల సిబ్బంది కొందరు తమను వేధిస్తున్నారంటూ ఇటీవల ఆరుగురు ఇస్లామాబాద్ న్యాయమూర్తులు ఆరోపించడం సంచలనం రేపింది. ఇందులోభాగంగా తమ నివాసాలపై నిఘా పెట్టడం, బంధువులను అపహరించి, చిత్రహింసలకు గురిచేస్తున్నట్లు వారు ఆరోపించారు. ఇప్పటివరకు పాక్ ఉన్నత న్యాయస్థాలకు చెందిన మొత్తం 17 మంది న్యాయమూర్తులకు ఇటువంటి బెదిరింపులు వచ్చినట్లు సమాచారం. ఇలా జడ్జీలను భయభ్రాంతులకు గురిచేస్తోన్న ఈ వ్యవహారాన్ని అక్కడి సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించింది.తాజా పరిణామాలపై పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ స్పందిస్తూ.. న్యాయమూర్తులను బెదిరించేందుకు చేస్తున్న ఈ కుట్రలను బయటపెడతామన్నారు. వాస్తవాలను వెలికితీసేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని తెలిపారు. మరోవైపు న్యాయస్థానాల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకుగానూ లేఖలను ముందస్తుగానే స్కానింగ్ చేయాలని అధికారులు నిర్ణయించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 06 ఏప్రిల్ 2024
తెలంగాణ

# సంస్కరణలకు రూపకర్త జగ్జీవన్‌రామ్..

- బాబుజగ్జీవన్‌రామ్..అంబేద్కర్ ఆశయాలను నెరవేరుస్తాం..
- రామగుండం అభివృద్ధికి కృతనిశ్చయంతో పనిచేస్తా..
- ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్..
- మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్..
- దళితులకు అండగా నిలిచిన మహోన్నతుడు జగ్జీవన్‌రామ్..
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్..
- జగ్జీవన్‌రామ్ ఆశయాల కోసం పనిచేద్దాం..
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్..
- కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్న..
- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు...



**గోదావరిఖని, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నిర్వాహణలో భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ 116 వ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం గోదావరిఖని పట్టణంలో ఘనంగా నిర్వహించారు,గోదావరిఖని పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సమీపానగల బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహానికి రామగుండం శాసనసభ్యులు, జగ్జీవన్ రామ్‌అంబేద్కర్, జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్, మక్కన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ బంగి అనిల్‌కుమార్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు, కొంకటి లక్ష్మినారాయణ, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, రామగుండం మాజీ శాసనసభ్యులు, కోరు కంటి చందర్, బిజెపి నాయకురాలు, కందుల సంధ్యారాణితో పాటు పలువురు కార్పొరేటర్లు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా, వివిధ కుల సంఘాల నాయకులు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, అనంతరం జరిగిన జయంత్ ఉత్సవాల సభను ఉద్దేశించి రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడారు, దళితుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసిన మహోన్నతుడు భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు, కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాల కాలం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ 40 సంవత్సరాలపాటు దేశంలోనే అతి చిన్న వయసులో కేంద్ర మంత్రి పదవులను అధిరోహించిన గొప్ప మహనీయుడు బాబు జగ్జీవన్‌రామ్ అని అన్నారు.

ఈ దేశంలోని దళిత అనగారిన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన మహోన్నతులు బాబు జగ్జీవన్ రామ్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు రామగుండం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రజలు మార్పులు కోరుతున్నారని రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని అభివృద్ధి దిశలో తీసుకువెళ్లడానికి కృషి చేస్తానన్నారు, గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ దగ్గర నుండి చౌరస్తా వరకు జగ్జీవన్ రామ్ మార్గంగా ఆయన నామకరణం చేశారు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ జగ్జీవన్ రావ్ ఆశయాలను కొనసాగించాలన్నారు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడారు,అణగారిన వర్గాల ప్రజల హక్కుల కోసం రక్షణ కోసం నిరంతరం పోరాటం చేసిన మహోన్నతుడు బాబుజగ్జీవన్‌రామ్ అని అన్నారు,చిన్నతనంలోనే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన జగ్జీవన్ రామ్ సుదీర్ఘకాలం రాజకీయాలలో ప్రజాప్రతినిధిగా కొనసాగిన చరిత్ర జగ్జీవన్ రామ్ ది అన్నారు, ఆయన ఆశయాలను అన్ని వర్గాల ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు, రామగుండం మాజీ శాసనసభ్యులు కోరు కంటి చందర్ మాట్లాడారు, బాబు జగ్జీవన్ రామ్ నిరంతరం దేశ ప్రజల అభ్యున్నతితోపాటు దళిత వర్గాల హక్కుల కోసం కృషిచేసిన గొప్ప త్యాగశీలి అన్నారు, బిఆర్ఎస్ ప్రభుత్వం బాబాసాహెబ్ అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల కొనసాగింపులో భాగంగా దళిత బందు ఇతరత్రా దళితుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు, బాబు జగ్జీవన్ రామ్, దేశ రక్షణలో అనేక క్రియాశీలకమైనటువంటి నిర్ణయాలు తీసుకున్న గొప్ప మహోన్నతులన్నారు.ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన సభలో, హైకోర్టు సీనియర్ అడ్వకేట్ గొర్రె రమేష్, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, కార్పొరేటర్లు, మహంకాళి స్వామి, బొంతల రాజేష్, అడ్డాల గట్టయ్య పెద్దల్లి తేజస్విని ప్రకాష్ పెంట రాజేష్,, ముస్తఫా, జనగాం కవిత సరోజిని, కుమ్మరి శ్రీనివాస్, కృష్ణవేణి తిప్పారం శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పి మల్లికార్జున్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు యుగంధర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, బొంకూరి మధు.సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, గౌరవ సలహాదారులు పులిమోహన్,మామిడిపల్లి బాపయ్య జాతీయ ఉపాధ్యక్షులు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం,లంక సదయ్య జిల్లా అధ్యక్షులు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, కొంకటి లక్ష్మణ్, జాతీయ కార్యదర్శి మంతెన లింగయ్య, రాష్ట్ర కార్యదర్శి శనగరపు రామస్వామి, వైస్ చైర్మన్ బూడిద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బాబు జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు..

## - పెద్దపల్లి పార్లమెంటులో రైతు సత్యాగ్రహ దీక్ష..



**గోదావరిఖని, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** బాబు జగజీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని భారతీయజనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్‌రెడ్డి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిలార పర్వతాలుయాదవ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పెద్దపల్లి జిల్లాలోని బిజెపి పార్లమెంట్ కార్యాలయంలో రైతు సత్యాగ్రహ దీక్షను భారతీయజనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి పార్లమెంట్ అభ్యర్థి గోమాస మాట్లాడారు.భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ కో-కన్వీనర్ గుండబోయిన లక్ష్మణ్‌యాదవ్ కల్లబొల్లి మాటలు చెప్పి ఆర్ గ్యారంటీలతో అధికారంలోకి వచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతులందరినీ మోసం చేసిందన్నారు. రైతులందరికీ ఎకరాకు పదిహేను వేలు రైతు భరోసా ఇస్తానని,జనవరి 9వ తారీకు 2 లక్షల రుణమాఫీ చేస్తానని, వడ్లకు 500 బోనస్ ప్రకటిస్తానని ఇప్పటివరకు ప్రకటించకుండా, నష్టపోయిన రైతులందరికీ ఎకరాకు 25000 ఇస్తానని ఇవ్వకుండా మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించామన్నారు.భారతీయ జనతా పక్షాన పెద్ద ఎత్తున రైతుల పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శిలాల పర్వతాలు యాదవ్, ఓబిసి మోర్చా రాష్ట్ర కోశాధికారి తాతా రవియాదవ్, పెద్దపల్లి అసెంబ్లీ ఆరు ముళ్ళ పోచం, చెన్నూరు అసెంబ్లీ ప్రబారి శాతం వెంకటరమణ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమరపు లావణ్య, బిజెపి సీనియర్ నాయకులు తంగడ రాజేశ్వరరావు, దాడి సంతోష్, ఎర్రల శ్రీకాంత్, సంపత్‌రావు, రాజమహంత, ఈర్ల శంకర్, దళిత మోర్చ కార్పొరేషన్ అధ్యక్షులు దెబ్బ కమలాకర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సప్ప నాగరాజు, నరేష్, గాండ్ల స్వరూప, వివిధ అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, మండల ప్రధాన కార్యదర్శులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్,బీజేపీలకు కాలం చెల్లింది..

## అధికారం పోయిందన్న అక్కసుతో కేటీఆర్ కు మతి భ్రమించింది..

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్,బీజేపీలకు కాలం చెల్లిందని,అధికారం పోయిందన్న అక్కసుతో కేటీఆర్ కు మతి భ్రమించి ఇష్టం ఉన్న రీతిలో మాట్లాడుతున్నాడని వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ప్రకటనలో తెలిపారు. ఆయన శుక్రవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలోవేములవాడ నియోజకవర్గం నుండి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుందన్నారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ సారధ్యంలో నేడు రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో జరగోబోయే జన జాతరను విజయవంతం చేయాలని, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారన్నారు. జన జాతరలో జాతీయ మేనిఫెస్టో 5 న్యాయ్ లు,25 గ్యారెంటీలను తెలుగులో ప్రకటించనునట్లు తెలిపారు. దగపడ్డ తెలంగాణాలో కాంగ్రెస్ అధికారంలోకి తీసుకురావడానికి తుక్కుగూడ సభకు వేములవాడ నియోజకవర్గంలో అన్ని బూతుల్లో నుండి 6000 మందితో తుక్కుగూడ సభకు తరలి వెళ్తామన్నారు. దేశంలో యువ న్యాయ, కిసాన్ న్యాయ, నారీ న్యాయ్, శ్రామిక న్యాయ్, ఎస్సీదారీ వంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వీటిని తుక్కుగూడ సభలో ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, మాజీ అధ్యక్షులు రాహూల్ గాంధీ ప్రవేశపెడతారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. అధికారం పోయిన అక్కసుతో కేటీఆర్ మాట్లాడుతున్నాడని,సీఎం రేవంత్ రెడ్డి మీ ఆటలు కట్టిస్తాడన్నారు.బీఆర్ఎస్ చేసిన అక్రమాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని, బీఆర్ఎస్ అధికారాన్ని అనుభవించి అక్రమాలకు పాల్పడ్డారన్నారు.ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న రేవంత్ రెడ్డిపై అక్కసు వెల్లగక్కుతున్నారని ఆయన మండిపడ్డారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి వేములవాడ నియోజకవర్గం నుంచి 60 వేల మేజార్టీ ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు.రానున్న రోజులలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గంలోని పేదలకు ఇవ్వబోతున్నమాన్నారు. బీఆర్ఎస్, బీజేపీలకు కాలం చెల్లిందని, ఒకరు సెంటిమెంట్తో .. మరొకరు మతంతో ప్రజలను రెచ్చగొడుతున్నారన్నారు.

# జామ మసీద్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న.. ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..



**రామగుండం, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** రామగుండం జమ మసీద్‌లో ముఖ్యఅతిధిగా రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే 6గ్యారంటీలలో మహిళలకు బస్సు, గ్యాస్, గృహ జ్యోతి, 10 లక్షల ఆరోగ్యశ్రీ, ఇంద్రమ్మ ఇల్లు పథకాలు అమలు చేసిందని చెప్పారు.మరిన్ని పథకాలు అమల్లోకి వస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చానందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు క్షమాపణ చెప్పి నియోజకవర్గంలో అడుగు పెట్టాలి

## చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**బోయిన పల్లి ఏప్రిల్ 05 (జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతిపక్ష నేత కెసిఆర్ బోయినపల్లి మండల పర్యటన నేపథ్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం స్పందిస్తూ గత సంవత్సరం వడగళ్ళ వానలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి చొప్పదండి గడ్డపైనుండి ఎకరానికి 10 వేల రూపాయల నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా విడుదల చెయ్యని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నియోజకవర్గంలో పర్యటించి రైతులను ఓదార్చే నైతిక హక్కు లేదని, అధికారంలో ఉన్నన్ని రోజులు నియంతలా పరిపాలన చేసిన నయా రజాకార్ చంద్రశేఖర్ రావు క్షేత్రస్థాయి పర్యటనకు రావడం చూస్తుంటే హంతకుడే సంతాప సభ పెట్టినట్లుందన్నారు. గతంలో వారి ప్రభుత్వంలో ప్రశ్నించే గొంతుకలను నిర్బందించిన విధంగా మా ప్రభుత్వం అలా చేయదని, వారి పర్యటనకి అన్ని ఏర్పాట్లు చేశామని కానీ వారు మా నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేర్చనందున భేషరతుగా మా ప్రజలకి క్షమాపణలు చెప్పి మా గడ్డపై అడుగు పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి గంగాధర మండల కాంగ్రెస్ అధ్యక్షులు పురుమళ్ళ మనోహర్ రామడుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మన వేణి తిరుపతి కొడిమ్యాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ బోయిన్ పల్లి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు..



రామగుండం, ఏప్రిల్ 5, (జనంసాక్షి) : జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ సీఐ సీహెచ్.మంగమ్మ ఆధ్వర్యంలో అంతర్గాం, జీడీనగర్, బసంత్‌నగర్ గ్రామాలలో రామగుండం ఎస్ఐ శ్రీనివాస్, టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ పావని, అంతర్గాం ఎస్ఐ వెంకటస్వామి జరిపిన దాడులలో 8 లీటర్ల గుడుంబాని స్వాధీనం చేసుకొని, 400 లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేసి, ఇద్దరు వ్యక్తులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.ఎవరైనా నాటుసారా తయారుచేసినా, అమ్మినా, రవాణా చేసినా చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ దాడులలో ప్రసాద్,రవీందర్ కానిస్టేబుల్స్ శ్రావణ్, తిరుపతి, రాజ్ కుమార్,ప్రశాంత్, రమేశ్ , నవీన్,శ్రీలత పాల్గొన్నారు.

# సందేశాత్మక చిత్రాలు..సమాజానికి అవసరం..



**గోదావరిఖని, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** నేటి సమాజానికి సందేశాత్మక చిత్రాల అవసరం ఎంతో ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. స్థానిక మార్కండేయ కాలనీలోని రెయిన్ బో పాఠశాలలో గురువారం 'మతమా! మానవత్వమా లఘు చిత్రాన్ని పలువురు ఆవిష్కరించారు.ఆ చిత్రాన్ని తిలకించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక దర్శకులు దామెర శంకర్, మతం కన్న..మానవత్వమే మిన్న అనే చక్కటి సందేశాత్మక కథాంశంతో లఘు చిత్రాన్ని నిర్మించడం అభినందనీయమని ప్రశంసించారు. కుల, మతవాదరాజకీయ పోకడలతో.. పాశ్చాత్య నాగరికతతో మనుషుల మధ్య సంబంధాలు సన్నగిల్లుతున్న తరుణంలో కవులు, కళాకారులు, రచయితలు, దర్శకులు తమతమ వివేచనాత్మక కళారూపాలతో సమాజానికి మార్గదర్శనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. చిత్ర నటులను అభినందించారు. ఈ చిత్రానికి స్థానిక టెలిఫిలిం దర్శకులు దామెర శంకర్ రచన, స్క్రీన్ ప్లే, నిర్మాత, దర్శకత్వ బాధ్యతలు వహించగా, మేజిక్ రాజా, కుమార్ పటేల్, అందె సదానందం, గజెల్లి రాజలింగు, దామెర రాజేశ్ నటించగా, మేకప్ అంజిబాబు, కెమెరా, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు సాయిశ్రీ వీడియో విజన్ మహబూబ్ నిర్వహించారు. సీనియర్ జర్నలిస్ట్ దయానంద్ గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సినీ నిర్మాత, దర్శకులు నరేష్ వర్మ ముఖ్య అతిథిగా హాజరుకాగా లఘుచిత్ర దర్శకులు దామెర శంకర్, పీఎస్ అమరేందర్, కో-ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్, హెచ్‌ఎంఎస్ నాయకులు సీహెచ్ ఉపేందర్, మేజిక్ రాజా, కుమార్ పటేల్, అందె సదానందం, గజెల్లి రాజలింగు, దామెర రాజేష్, డాక్టర్ శంకర్ లింగం, మూల శంకర్, సర్వేశ్, బెండె నాగభూషణం గౌడ్, తిరుపతి గౌడ్, గురుమూర్తి, స్వప్న, వేముల అశోక్, శ్రీకాంత్ యాదవ్, గొట్టె మహేష్, మొగరం గట్టయ్య, మేజిక్ హరి, జే.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఈటీవి విన్ లో స్ట్రీమింగ్ అవుతున్న, నరేష్ వర్మ నిర్మించిన బైరాన్ పల్లి సినిమా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్మను శాలువాలతో ఆత్మీయంగా సన్మానించారు.

# నిరుపేదలకు చేయూతనందించిన 'ఖని' లాయర్లు..

గోదావరిఖని, ఏప్రిల్ 5, (జనంసాక్షి) : రంజాన్ పురస్కరించుకొని గోదావరిఖనికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాదులు, సామాజికవేత్త వేల్పుల మురళిధర్‌యాదవ్, మీర్జా సలీంబేగ్ ఆధ్వర్యంలో శుక్రవారం లక్ష్మీనగర్‌లోని జామా మసీదు వద్ద నిరుపేద ముస్లిం కుటుంబాలకు కీర్తిశేషులు ఓలసాని రామారావు-స్వరూపారాణిల జ్ఞాపకార్థం బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా నిరుపేదలు ముస్లిం కుటుంబాలు ఆకలితో అలమటించకుండా సంతోషంగా పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో కుల, మతాలకు అతీతంగా అందరం సమానమనే భావనతో సామాజిక చేయూతనందిస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పులిపాక ప్రవీణ్, దాదా సలాం, మెండే లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌సీఓఏ క్లబ్‌లో 138 మంది గైర్హాజర్ కార్మికులకు కౌన్సెలింగ్..



**గోదావరిఖని, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** అర్‌సిఓఏ క్లబ్‌లో రామగుండం ఏరియా-1 జీడీకే.1వ గని, 2 అండ్ 2ఎ గనులు, జీడీకే.11వ గని, జీడీకే.5ఓసీ తదితర గనులు, డిపార్ట్‌మెంట్స్‌కు సంబధించిన 138 గైర్హాజరు అయిన ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై కౌన్సెలింగ్ చేపట్టారు.ఈ సందర్భంగా చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో ఉద్యోగం, దాని ఆవశ్యకత గురించి తెలియ జేస్తూ, ఉద్యోగులు అనారోగ్య సమస్యలు తలెత్తితే సింగరేణి దావఖానలో తగిన వైద్యం చేయించుకోవాలని, దీనివలన ఉద్యోగం కాపాడుకున్నవారవుతారని తెలిపారు. ఉద్యోగులు తప్పకుండా విధులకు హజరై నిర్దేశిత మస్టర్లను పూర్తి చేయాలని లేదా ఉద్యోగుల సంబధించి 3 సంవత్సరాల గైర్హాజరు మస్టర్లను పరిగణలోకి తీసుకొని విధుల నుండి తొలగించబడతారని తెలిపారు.ఉద్యోగులు మరే ఇతర సమస్యలైనా పరిష్కరించడానికి యాజమాన్యం తోడ్పాటునందిస్తుందని.తెలియజేసి గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారమార్గం చూపించారు.2023 సంవత్సరంలో 100 మస్టర్లు కుడా నిండని ఉద్యోగులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో యస్.ఒ.టు జియం రాంమోహన్, పర్సనల్ ఏజియం సి.హెచ్.లక్ష్మినారాయణ, ఎఐటియుసి డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, సిఎంఒఏఐ జనరల్ సెక్రటరి కోలా మల్లేష్, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, అసిస్టెంట్ జాయింట్ సెక్రటరి రంగు శ్రీను, హెల్త్ అధికారి డా.సుమన్, సీనియర్ పి.ఓ బంగారు సారంగపాణి, అన్ని గనుల సంక్షేమాధికారులు, పిట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే మూడు నెలలకు నీటి సరఫరా అంచనాలు సిద్ధం చేయాలి..

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్..

**రామగుండం, ఏప్రిల్ 5, (జనంసాక్షి) :** రాబోయే 3 నెలల పాటు హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్. నీటి సరఫరా అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అంతర్గాం మండలంలోని ముర్మూరులో ఉన్న 160 ఎం.ఎల్.డి వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్, నీటి శుద్ధి తీరు, తదితర అంశాలను అడిగితెలుసుకున్నారు. అనంతరం ముర్మూరులో ఉన్న హెచ్.ఎం. డబ్ల్యూ.ఎస్ ఇంటెక్ వెల్ ను కలెక్టర్ సందర్శించారు. గోదావరి నుంచి నీటి డ్రాయింగ్ పాయింట్ పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న నీరు, ప్రతి రోజూ ఎంత సరఫరా చేస్తున్నాం వంటి పలు అంశాలను ఆరా తీశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, హెచ్.ఎం.డబ్ల్యూ.ఎస్ ఇంటెక్ వెల్, మూర్మూరు 160 ఎం.ఎల్.డి నుంచి హైదరాబాద్ త్రాగునీటి అవసరాలకు, పెద్దపల్లి జిల్లా త్రాగునీటి అవసరాలకు, ఆర్.ఎఫ్.సి.ఎల్ పరిశ్రమ అవసరాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని, త్రాగునీటి అవసరాలకు, పారిశ్రామిక అవసరాలకు ఎటువంటి నీటి కొరత రాకుండా ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని కలెక్టర్ అన్నారు.నీటిసరఫరా విడుదల ప్రణాళిక రూపకల్పన కోసం రెండు రోజులలో సంయుక్త సమావేశం నిర్వహించడం జరుగుతుందని, సదరు సమావేశానికి రాబోయే మూడు నెలల పాటు నీటి సరఫరా చేయడానికి కావాల్సిన ప్రతిపాదనలు, అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, సంపూర్ణ వివరాలతో హాజరు కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం డబ్ల్యూ.ఎస్. డీజిఎం రామకృష్ణ, ముర్మూర్ వాటర్ ప్లాంట్ మేనేజర్ సతీష్, ఎరువుల కర్మాగారం ప్రొడక్షన్ డి.జి.ఎం షా, సీనియర్ మేనేజర్ అమోల్ సోనారే, డిఈ , ఎస్.వై.పి కీర్తి, మిషన్ భగీరథ గ్రిడ్ ఏ.ఈ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క ఇన్నింగ్స్‌తో హీరో..

ఐపీఎల్ 17వ సీజన్‌లో పంజాబ్ కింగ్స్ భారీ ఛేదనతో రికార్డు సృష్టించింది. అహ్మదాబాద్ స్టేడియంలో 200 పరుగుల లక్ష్యాన్ని ఉదేసిన శిఖర్ ధావన్ సేన తమతో అంత ఈజీ కాదని ప్రత్యర్థులకు హెచ్చరికలు పంపింది. ఆద్యంతం ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో కొత్త హీరో ఆవిర్భవించాడు. ఓటమి అంచున నిలిచిన పంజాబ్‌ను గెలుపు బాట పట్టించాడు. అతడే శశాంక్ సింగ్. గేమ్ ఛేంజర్‌గా ప్రశంసలు అందుకుంటున్న శశాంక్.. అనుకోకుండా పంజాబ్ జట్టులోకి వచ్చాడు. అవును.. నిరుడు దుబాయ్ వేదికగా జరిగిన ఐపీఎల్ మినీ వేలంలో పంజాబ్ ఫ్రాంచైజీ పొరపాటున అతడిని రూ.20 లక్షలకు కొన్నది. ఆ వెంటనే యజమానులు ప్రీతీ జింతా, నెవిస్ వాడియాలు తేరుకొని శశాంక్‌ను వదిలేస్తామని ఆక్షనీర్‌కు చెప్పారు. కానీ, అందుకు ఆక్షనీర్ మల్లికా సాగర్ నో అంది. తనను అనవసరంగా కొన్నామనే భావనతో ఉన్న ఫ్రాంచైజీకి శశాంక్ తన విలువేంటో తెలియచేశాడు.

**శశాంక్ సింగ్(61 నాటౌట్)**

గతంలో ఈ జట్ల తరఫున రెండొందల పరుగుల ఛేదన.. నిప్పులు చెరుగుతున్న గుజరాత్ బౌలర్లు.. ఓటమి తప్పని పరిస్థితుల్లో క్రీజులోకి వెళ్లిన శశాంక్ సిక్సర్ల సునామీతో మ్యాచ్‌ను ములుపు తిప్పాడు. 29 బంతుల్లోనే 61 నాటౌట్‌తో జట్టుకు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు. అతడి విధ్వంసానికి బహుమతిగా 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. ముంబైకి చెందిన ఐపీఎల్‌లో శశాంక్ పలు జట్లకు ఆడాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, రాజస్థాన్ రాయల్స్ జట్లకు అతడు ప్రాతినిధ్యం వహించాడు.

**అశుతోష్ శర్మ జతగా..**

సొంత స్టేడియమైన అహ్మదాబాద్‌లో గుజరాత్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్(89 నాటౌట్) అర్ధ శతకం బాదాడు. సాయి సుదర్శన్(35), విలియమ్సన్(26)లు ధనాధన్ ఇన్నింగ్స్ ఆడడంతో గుజరాత్.. పంజాబ్ కింగ్స్‌కు 200 లక్ష్యాన్ని నిర్దేశించింది. భారీ ఛేదనలో కీలక ఆటగాళ్లు 70 పరుగులకే పెవిలియన్ చేరారు. ఆ దశలో క్రీజులోకి వచ్చిన శశాంక్ బ్యాటుతో విధ్వంసం సృష్టించాడు. సాధించాల్సిన రన్‌రేటు 15పైనే ఉన్నా అదరలేదు. మోహిత్ శర్మ, ఉమేశ్ యాదవ్, రషీద్ ఖాన్ వంటి స్టార్ బౌలర్లును ఉతికారేస్తూ.. గుజరాత్ ఆశలపై నీళ్లు చల్లాడు. ఇంప్యాక్ట్ ప్లేయర్ అశుతోష్ శర్మ(31)తో కలిసి పంజాబ్ గెలుపు రాత రాశాడు. దాంతో, కొత్త హీరో పుట్టుకొచ్చాడంటూ మాజీ క్రికెటర్లంతా శశాంక్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.



# ప్రీతి జింతా ఫుల్ జోష్..

అహ్మదాబాద్: హై స్కోరింగ్ ఐపీఎల్ థ్రిల్లర్‌లో.. గుజరాత్ టైటాన్స్‌పై పంజాబ్ కింగ్స్ సూపర్ విక్టరీ కొట్టిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో పంజాబ్ బ్యాటర్ శశాంక్ అద్భుత ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. 29 బంతుల్లో 61 రన్స్ చేసిన శశాంక్ .. తన ఇన్నింగ్స్‌తో విమర్శకులను సైలెంట్ చేశాడు. శశాంక్ హిట్టింగ్ చూసిన ఆ టీమ్ ఓనర్ ప్రీతి జింతా ఫుల్ ఎంజాయ్ చేసింది. భారీ స్కోర్ గేమ్‌ను థ్రిల్లింగ్‌గా ఫినిష్ చేసిన శశాంక్ పై ప్రశంసలు కురుస్తున్నాయి. అయితే ప్రీతి జింతా కూడా ఆ మూమెంట్స్‌ను తెగ సెలబ్రేట్ చేసుకున్నది. ఆమె తన ఎమోషన్స్‌ను ఆపుకోలేకపోయింది. సీటు నుంచి లేచిన ప్రీతి.. తనదైన స్టయిల్‌లో అభిమానలకు అభివాదం చేసింది.

టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్ (48 బంతుల్లో 89, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) అజేయ అర్ధ సెంచరీకి తోడు సాయి సుదర్శన్ (19 బంతుల్లో 33, 6 ఫోర్లు) రాణించడంతో ఆ జట్టు భారీ స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో పంజాబ్ ఆరంభంలో తడబడ్డా శశాంక్ సింగ్ (29 బంతుల్లో 61 నాటౌట్, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) అసమాన పోరాటంతో పాటు ప్రభ్‌సిమ్రన్ సింగ్ (24 బంతుల్లో 35, 5 ఫోర్లు, 1 సిక్సర్), అశుతోష్ శర్మ (17 బంతుల్లో 31, 3 ఫోర్లు, 1 సిక్సర్) రాణించి పంజాబ్‌కు విజయాన్ని అందించారు.

# నా డ్రీమ్.. ఆఫ్ స్టంప్‌ను ఎగురగొట్టాలి



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో యువ పేసర్ మయాంక్ యాదవ్ ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. సంచలన స్పెల్‌తో మేటి బ్యాటర్లను వణికిస్తున్నాడు. 150కి పైగా వేగంతో బౌలింగ్ చేస్తూ లక్నో సూపర్ జెయింట్స్ తురుపుముక్కగా మారాడు. తొలి సీజన్‌లోనే ఈ కుర్ర పేసర్ వరుసగా రెండో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకొని రికార్డు నెలకొల్పాడు. భారత జట్టుకు ఆడడమే తన లక్ష్యమంటున్న ఈ 'ఢిల్లీ ఎక్స్‌ప్రెస్'.. తన డ్రీమ్ ఏంటో చెప్పాడు. 2019 వరల్డ్ కప్‌లో జోఫ్రా ఆర్చర్ వేసిన బంతిని నేను కూడా వేయాలనేది నా కల. బంగ్లాదేశ్‌త్ జరిగిన మ్యాచ్‌లో ఆర్చర్ విసిరిన బంతి ఆఫ్ స్టంప్‌ను తాకి బౌండరీకి దూసుకెళ్లింది. అప్పుడే అనుకున్నా నేను ఆ బాల్‌ను వేయాలని. ఫాస్ట్ బౌలర్లు ఆఫ్‌స్టంప్ పైభాగాన్ని టార్గెట్ చేయాలని కోచ్‌లు చెప్తుండేవాళ్లు. నాకు అలాంటి బాల్ వేయాలనుంది' అని మయాంక్ తెలిపాడు. పదిహేడో సీజన్‌లో ఫాస్టెస్ట్ బాల్ విసిరిన మయాంక్.. భారత క్రికెట్ జట్టును వేధిస్తున్న నాణ్యమైన పేసర్ కొరతను తీర్చేలా కనిపిస్తున్నాడు.

**మయాంక్ యాదవ్, జోఫ్రా ఆర్చర్**

అరంగేట్రంలోనే ఈ రైట్ ఆర్మ్ పేసర్ పంజాబ్ కింగ్స్ పై సంచలన ప్రదర్శనతో చేశాడు. ఛేదనలో కీలకమైన శిఖర్ ధావన్, జానీ బెయిర్‌స్టో, జితేశ్ శర్మ వికెట్లు తీసి పంజాబ్ జోరుకు పగ్గాలు వేశాడు. తన వేగం, కచ్చితత్వం ఒక్క మ్యాచ్‌కే పరిమితం కాదంటూ రెండో గేమ్‌లోనూ ఈ ఢిల్లీ ఎక్స్‌ప్రెస్ తడాఖా చూపించాడు. రాయల్ చాలెంజర్స్ బెంగళూరు టాపార్డర్ బ్యాటర్లు మ్యాక్స్‌వెల్, రజత్ పాటిదార్‌లను బోల్తా కొట్టించడమే కాదు.. కామెరూన్ గ్రీన్‌ను బౌల్డ్ చేసి లక్నోను గెలుపు వాకిట నిలిపాడు. 3-14 గణాంకాలతో మయాంక్ వరుసగా రెండో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు ఎగరేసుకుపోయాడు. దాంతో, మయాంక్‌ను టీ20 వరల్డ్ కప్ జట్టులో ఆడించాలనే డిమాండ్‌లు ఎక్కువయ్యాయి.

# డేవిడ్ మిల్లర్ గాయం..

ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఆ జట్టు హిట్టర్ డేవిడ్ మిల్లర్ మరికొన్ని మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. విధ్వసంక ఇన్నింగ్స్‌లకు కేరాఫ్ అయిన మిల్లర్ గాయపడ్డాడు. అతడు కోలుకునేందుకు వారం నుంచి రెండు వారాలు పట్టనుందని సమాచారం. దాంతో, ఈ విధ్వసంక ఆటగాడు గుజరాత్ జట్టు ఆడే పలు మ్యాచ్‌లకు అందుబాటులో ఉండడు. పవర్ హిట్టింగ్‌తో ప్రత్యర్థులన వణికి ంచే మిల్లర్ గాయపడడం, టోర్నీకి దూరమ వ్వడం గురించి శుక్రవారం కేన్ విలియమ్సన్ వెల్లడించాడు. 'జట్టు సభ్యులతో మైదానంలోకి దిగడం సంతోషంగా ఉంది. వారానికి పైగా మిల్లర్ సేవల్ని కోల్పోవడం బాధాకరం' అని కేన్ మామ తెలిపాడు. మిల్లర్ వచ్చేంత వరకూ విలియమ్సన్ ఆడుతాడని గుజరాత్ యాజమాన్యం తెలిపింది. మిడిలార్డర్ లో సిక్సర్లతో విరుచుకుపడే కిల్లర్ మిల్లర్ లేకపోవడం గుజరాత్‌కు పెద్ద లోటే. ఈ చిచ్చరపిడుగు జట్టులో లేకపోవడంతో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 20-30 పరుగులు తక్కువ చేసింది. పదిహేడో సీజన్‌లో సొంత గడ్డపై రెండు మ్యాచుల్లో గెలిచిన గుజరాత్ మూడో మ్యాచ్‌లో ఓడింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(89 నాటౌట్), సాయి సుదర్శన్(35), విలియమ్సన్(26) ధనాధన్ ఆడడంతో పంజాబ్ కింగ్స్‌కు 200 లక్ష్యాన్ని నిర్దేశించింది.

# టీ20 వరల్డ్ కప్‌లో రిషబ్ పంత్?

భారత స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ దాదాపు 15 నెలల తర్వాత మళ్లీ బ్యాట్‌పట్టి మైదానంలోకి దిగాడు. ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడుతున్నాడు. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కెప్టెన్ సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఇప్పటి వరకు నాలుగు మ్యాచ్‌లు ఆడిన రిషబ్ పంత్ 152 పరుగులు చేశాడు. ఇందులో రెండు హాఫ్ సెంచరీలున్నాయి. ఈ క్రమంలో టీ20 ప్రపంచకప్‌లో భారత జట్టులో చోటుపై దక్కుతుందా? లేదా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ సైతం కీలక వ్యాఖ్యలు చేశాడు. అద్భుతమైన ఫామ్‌తో భారత జట్టులో పునరాగమనం వైపు అడుగులు వేస్తున్నట్లు క్లార్క్ పేర్కొనాడు. రోడ్డు ప్రమాదం నుంచి అద్భుతంగా కోలుకున్నాడంటూ ప్రశించాడు. ప్రశంసకు అర్హుడని.. హార్డ్‌వర్క్ మైదానంలో చూడడం.. కెప్టెన్సీతో పాటు బ్యాటింగ్, కీపింగ్ చేయడం ఆనందంగా ఉందని తెలిపాడు. ఐపీఎల్‌లో పునరాగమనంతో రిషబ్ పంత్ 158.33 స్ట్రయిక్‌తో 150కిపైగా పరుగులు చేశాడు. ఇందులో 12 ఫోర్లు, తొమ్మిది సిక్సర్లున్నాయి. ఈ ఏడాది జూన్‌లో వెస్టిండిస్, అమెరికా సంయుక్తంగా టీ20 ప్రపంచకప్ నిర్వహించనున్నారు. పొట్టి కప్‌కు ముందే రిషబ్ పంత్ జాతీయ జట్టులోకి ఎంట్రీ ఇచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ క్రమంలో మైఖేల్ క్లార్క్ మాట్లాడుతూ.. కోల్‌కతాతో మ్యాచ్ సందర్భంగా ఫిజియో ఒకటి రెండుసార్లు మైదానంలోకి వచ్చాడు. రిషబ్ ఫిట్‌గా ఉన్నాడని ఆశిస్తున్నట్లు క్లార్క్ పేర్కొన్నాడు. మ్యాచ్ తర్వాత ప్రజెంటేషన్ పార్టీలో బాగానే కనిపించాడని.. తదుపరి మ్యాచ్‌లకు సైతం ఫిట్‌గా ఉంటాడని భావిస్తున్నట్లు తెలిపాడు. ఇక రిషబ్ పంత్ నేతృత్వంలోని ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఈ నెల 3న కోల్‌కతా నైటరైడర్స్‌తో తలపడింది. కోల్‌కతా 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 272 పరుగులు చేసింది. ఐపీఎల్‌లో ఇది రెండో అత్యధిక స్కోరు కావడం విశేషం. ఆ తర్వాత బరిలోకి దిగిన ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 17.2 ఓటర్లలో 166 పరుగులకు ఆల్ అవుట్ అయ్యింది. ఈ మ్యాచ్‌లో పంత్ అద్భుత హాఫ్ సెంచరీ చేశాడు. 25 బంతుల్లో 55 పరుగులు చేసి అవుట్ అయ్యాడు. బ్యాట్‌తో చెలరేగినా జట్టును విజయతీరాలకు చేర్చలేకపోయాడు. ఈ మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా పంత్‌కు రూ.24లక్షల జరిమానా విధించారు.



**యదేచ్ఛగా మట్టి తరలింపు..**

మట్టిని కాపాడాల్సిన మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడంతో యదేచ్ఛగా మట్టిని తరలిస్తున్నారు. జెసిబి ప్రోక్లైన్లతో యంత్రాలు పెట్టి పెద్దపెద్ద టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తూ లక్షలాది రూపాయలను గడిస్తున్నారు. వాణిజ్య సముదాయాలు ప్రైవేటు భవనాలు రియల్ వెంచర్స్ తరలిస్తూ ట్రిప్పర్కు రూ 5 వేల నుంచి రూ 7 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఇష్ట రాజ్యాంగ మట్టి తవ్వకాలతో ఎంతో చరిత్ర ఉన్న గుట్టలు కూడా కనుమరుగవుతున్నాయి.



# రూరల్‌లో ఆగని మట్టి దందా

## యదేచ్ఛగా మట్టి అక్రమ రవాణా

- జోరుగా రాత్రి పగలు వెంచర్లకు మట్టి తోలుతున్న వైనం
- టిప్పర్ వాహనాలను వేగంగా తోలుతూ ప్రమాదాలకు గురిచేస్తున్న డ్రైవర్లు
- ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
- చోద్యం చూస్తున్న మైనింగ్, రెవెన్యూ అధికారులు



**ఖమ్మం రూరల్ ఏప్రిల్ 5 (జనం సాక్షి) :**

ఖమ్మం రూరల్ మండలంలోని మట్టి వ్యాపారుల ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయాన్ని మొత్తం అక్రమార్కుల చేతుల్లోకి పోతుంది అనడంలో ఎలాంటి సందేహం లేదు, మండలంలోని తనగంపాడు,గూడూరు పాడు,ఎంవి పాలెం, మద్దుల పల్లి,ఆరె కోడు తదితర గ్రామాలలో మట్టిని ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లకు తోలుతున్నారు.

**అనుమతి లేకుండా తవ్వకాలు..**

మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న వ్యాపారులు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా దందా సాగిస్తున్నారు. పచ్చని ప్రాంతాలు మట్టి గుట్టలను విచ్చలవిడిగా తవ్వకాలు చేపడుతున్న అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నా యి. గుట్టలు తవ్వకాలకు రెవెన్యూ శాఖ అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇచ్చిన అనుమతి మేరకు మైనింగ్ శాఖకు పన్ను చెల్లించాలి, ముందుగా తవ్వకాలకు సంబంధించి న ఈ రెండు శాఖల నుంచి అనుమ తులు పొందాలి. కానీ ఖమ్మం రూర ల్ మండలంలో మట్టి మాఫియాకు అలాంటివి ఏమీ ఉండవు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కేసి ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ప్రభుత్వ భూములు ప్రైవేట్ భూములలో మట్టి గుట్టలను పిండి చేస్తున్నారు. ఈ నిబంధనలేవి ఇక్కడ అమలు కావడం లేదు అక్రమార్కులు ఇష్టానుసారంగా ఎప్పుడూ అవసరం అయితే అప్పుడు గుట్టలను తవ్విస్తున్నారు. పెద్ద ఎత్తున పకృతి సంపదను కొల్లగొడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు వాపోతున్నారు.

అదేవిధంగా గ్రామాలలో అర్ధరాత్రి సమయాలలో మట్టి తోలకాలతో సంబంధిత గ్రామాలలో భారీ శబ్దాలతో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** ఐపీఎల్ మ్యాచ్ జరుగుతున్న ఉప్పల్ స్టేడియం వద్ద క్రికెట్ ఫ్యాన్స్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మ్యాచ్ టికెట్లున్నా లోపలికి అనుమతించడం లేదంటూ స్టేడియం వద్ద క్రికెట్ అభిమానులు ఆందోళనకు దిగారు. స్టేడియం ఎంట్రీ గేట్ 4 వద్ద ఉన్న బారికేడ్లను తోసేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, క్రికెట్ ఫ్యాన్స్‌కు మధ్య తోపులాట జరిగడంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు టికెట్లున్నవారందరినీ క్యూలో ఉంచి ఒక్కొక్కరినీ లోపలికి పంపించడంతో గొడవ సద్దుమణిగింది. టాటా ఐపీఎల్ 2024లో భాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్), చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) మధ్య రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఉప్పల్ స్టేడియానికి క్రికెట్ ఫ్యాన్స్ భారీగా తరలివచ్చారు. చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ కావడంతో ధోనీ అభిమానులు పెద్ద ఎత్తున? స్టేడియంకు వచ్చినట్లు చెబుతున్నారు.

# ఐపిఎల్ టిక్కెట్ల బ్లాక్ దందా

- హెచ్‌సిఎ తీరుపై దానం ఆగ్రహం
- సిఎంకు ఫిర్యాదు చేస్తానని వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** ఐపీఎల్ టికెట్ల అమ్మకంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారంహైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు టికెట్స్ దొరకకపోవడం దారుణమన్నారు. ఐపీఎల్ టికెట్లు మొత్తం బ్లాక్ మార్కెట్ దందా జరుగుతోందన్నారు. వేలాది టికెట్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఉప్పల్ స్టేడియం వద్ద బ్లాక్ మార్కెట్‌లో అమ్మకాలు జరుగుతున్నాయన్నారు. బ్లాక్ మార్కెట్ దందాపై ముఖ్యమంత్రి, స్పోర్ట్స్ మినిస్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. తాను డీఎన్ఆర్ అకాడమిని నడుపుతున్నానని.. బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేసినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో టికెట్స్ దొరకకపోవడానికి ప్రధాన కారణం హెచ్‌సీఏ అని ఆరోపించారు. హెచ్‌సీఏ కాంప్లమెంటరీ పాస్ బ్లాక్‌లో అమ్ముతోందన్నారు. హెచ్‌సీఏ తీరుపై చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. హైదరాబాద్ సన్ రైజర్స్ మ్యాచ్‌లో హైదరాబాద్ క్రీడాకారుడు ఉండేలా చూడాలన్నారు. ఇంపాక్ట్ ప్లేయర్ కూడా హైదరాబాద్ క్రీడాకారులు లేకపోవడం దారుణమన్నారు. కిరణ్, సన్ రైజర్స్ ఫ్రాంచజీ మొత్తంపై చర్యలు తీసుకోవాలన్నారు. 10 నిముషాల్లో 45 వేల టికెట్స్ ఎలా అమ్ముడుపోతాయని ప్రశ్నించారు. టికెట్స్ అమ్మకాలు పారదర్శకంగా జరగాలని సూచించారు. వచ్చే మ్యాచ్‌లలో బ్లాక్ టికెట్స్ దందా జరగకుండా చూడాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. చెన్నైలో కూడా టిక్కెట్లు బ్లాకులో అమ్ముతున్నారని మండిపడ్డారు. వేయిరూపాయల టిక్కెట్ పదివేలకు అమ్ముతున్నారని అన్నారు.

# తనిఖీల్లో ఆబిడ్స్‌లో 40 లక్షలు పట్టివేత

**హైదరాబాద్:** పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేశారు. శుక్రవారం నగరంలోని అబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా సోదాలు నిర్వహించారు. అన్ని వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆర్టీసీ బస్సులు, కార్లు, జీపులు, ఆటోలు ఇతర వాహనాలను తనిఖీలు చేశారు. ముత్యాలు, రాజేష్ అనే ఇద్దరు వ్యక్తులు సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్తున్న రూ.40 లక్షలను సీజ్చేశారు. ఇద్దరని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఎన్నికల నిబంధనల మేరకు ప్రతి వ్యక్తి రూ.50వేలకు మించి నగదు ఉంటే సీజ్ చేస్తామని పోలీసలు తెలిపారు.

# పెన్షనర్ల మరణాలు ప్రభుత్వ హత్యలే

- ఇంటికి వెళ్లి పెన్షన్లు ఇవ్వొద్దని ఇసి చెప్పలేదు
- కావాలనే 13వేల కోట్లు కంట్రాక్టర్లకు తరలించారు
- పైశాచికానందంలో సిఎం జగన్
- టిడిపి అధినేత చంద్రబాబు ఘాటు విమర్శలు



**భీమవరం,ఏప్రిల్5(ఆర్ఎన్ఎ):**

రాష్ట్రంలో పింఛనుదారుల మరణాలు ప్రభుత్వ హత్యలేనని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. జగన్ తక్షణమే సీఎం పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. తండ్రి చనిపోతే రాజకీయ లబ్ది కోసం ప్రయత్నించారని..బాబాయ్‌ను చంపేసి మళ్లీ దండేసి సానుభూతి పొందారని వ్యాఖ్యానించారు. వైకాపా నేతలు శవరాజకీయాలను మానుకోవాలని హితవు పలికారు. గోపాలపురం నియోజకవర్గంలోని నల్లజర్లలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. పింఛన్ల విషయంలో ప్రజలను ఇబ్బంది పెట్టి వారికి తప్పుడు సమాచారం ఇవ్వడం దారుణమన్నారు. వాలంటీర్ వ్యవస్థను తాము కొనసాగిస్తామని పునరుద్ఘాటించారు. పింఛన్లపై జరుగుతున్న కుట్రలో అధికారులు భాగస్వాములు కావడం దుర్మార్గం. ఓడిపోతామని తెలిసే రూ.13వేల కోట్లు కాంట్రాక్టర్లకు దోచిపెట్టారు. పింఛన్లు డోర్ డెలివరీ చేయొద్దని ఈసీ ఎక్కడా చెప్పలేదన్నారు. నగదును ముందుగానే డ్రా చేసి పెట్టుకోవాలి కదా! వాలంటీర్లను ఎన్నికల కోసం ఉపయోగించుకోవాలని ఈ పన్నాగం పన్నారు. మీ స్వార్థం కోసం ఇబ్బంది పెడతారా? వారిపై కేసులు పెడితే ఉద్యోగాలు ఎలా వస్తాయి? మీ గెలుపు కోసం వాలంటీర్లను బలి పశువులను చేస్తారా? అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్ల విషయంలో ప్రభుత్వం ప్రజల ప్రాణాలు తీస్తోందని విమర్శలు గుప్పించారు. ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. మార్చి 30న ఎన్నికల కమిషన్ పింఛన్ల విషయంలో ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. వాలంటీర్లను రాజీనామా చేయాలని వైసీపీ నేతలు ఒత్తిడి చేస్తున్నారని.. వాలంటీర్లపై అక్రమ కేసులు పెట్టి వారి జీవితాలను నాశనం చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం కావాలని పింఛన్ల విషయంలో వృద్ధులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. సైకో ముఖ్యమంత్రి వృద్ధులను ఇబ్బందిపెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారన్నారు. శవ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏలో ఉన్నాయని విరుచుకుపడ్డారు. జూలైలో ఏప్రిల్ నుంచి మూడు నెలల పింఛన్లు ఒకేసారి ఇస్తానని నేను ప్రకటించటంతో ఇప్పుడు పింఛన్లు ఇస్తున్నారన్నారు. ఏ ప్రాంతంలో ఉన్న పింఛన్లు తీసుకునే సదుపాయం ఉందన్నారు. పింఛన్ల విషయంలో పేదలు ప్రాణాలు తీసిన ముఖ్యమంత్రి నైతిక బాధ్యత వహించి పదవి నుంచి వైదొలగాలని, రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్ కూడా జగన్‌పై చర్యలు తీసుకోవాలని చంద్రబాబు కోరారు.

# వ్యవసాయ రంగాన్ని మరిచారు!

- రైతుల ఆదాయం రెట్టింపు కాలేదేం
- బిజెపి నేతలు స్పందించరు!!
- మోడీ ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నలు
- పార్లమెంట్ ఎన్నికల్లో ప్రభావం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాని మోడీ గత పదేళ్లలో ఏనాడు వ్యయసాయరంగ అభివృద్ధి గురించి చర్చించలేదు. సాగునీటి తరలింపు, ధాన్యం దిగుబుల పెంపు, ధాన్యం కొనుగోళ్లు, దిగుమతులపై ఆంక్షల విషయంలో స్పష్టమైన విధానం అవలంభించడం లేదు. రైతులు కడుపుమండి రోడ్డెక్కితే మాత్రం లాఠీలతో అణచివేయించారు. నల్ల చట్టాలను వెనక్కు తీసుకోవాలని, ఎంఎస్పీకి చట్టబద్ధత కల్పించాలని రైతన్నలు దేశం నడిబొడ్డున రోడ్డు ఎక్కితే వారిని తీవ్రవాదులనీ, దేశద్రోహులనీ అవమానించి, పిట్టల్లా కాల్చి చంపిన ఘటనలు మరవలేం. రైతు ఆందోళనల సమయంలో కనీసం 500 మంది రైతులు చనిపోయారని గణాంకాలు ఘోషిస్తున్నాయి. రైతులు ఆందోళన చేస్తుంటే మాట్లాడకుండా దాటవేయడం, వారు ప్రేరేపిత ఆందోళను చేస్తున్నారని చెప్పడం సరికాదు. ఢిల్లీలో వారిని అడ్డుకునేందుకు ముళ్ల కంచెలు వేయాల్సిన అసవరం లేకుండా చేయలేకపోయారు. మద్దతు ధరలు దక్కుతాయన్న భరోసా కల్పించలేదు. యూపీఏ హయాంలో ఉన్న నేషనల్ అగ్రికల్చరల్ ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనగా 2016లో కేంద్రప్రభుత్వం మార్చింది. అప్పటి తెలంగాణ ప్రభుత్వం 2016 నుంచి 2020 వరకూ ఈ స్కీమ్‌ను రాష్ట్రంలో అమలు చేసింది. ఆ తర్వాత అమలు చేయడం ఆపేసినా, బీజేపీ ఎందుకు ప్రశ్నించలేదో, అప్పుడే ఎందుకు సత్యాగ్రహ దీక్షలు చేయలేదో ఆ పార్టీ నాయకులు రైతులకు సమాధానం చెప్పాలి. కరువు నష్టం కూడా అంతే. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుగా ఒకరిపై ఒకరు నెపం వేసుకొని కాలం గడుపుతూ అన్నదాతను మోసం చేసారు. పండిన పంటకు మద్దతు ధరలు దక్కడం లేదు. నోట్ల రద్దు మొదలు జీఎస్టీ, సాగుచట్టాలు, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాలు, కార్పోరేట్లకు ఊడిగం, కరోనా కష్టాల్లో ఆర్థిక మందగమనం వంటి అనేకానేక చర్యల కారణంగా దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. బిజెపిలో తన మాటకు ఎదురులేకుండా చేసుకున్న మోడీ నిర్ణయాల కారణంగా సామాన్య, మధ్య తరగతి ప్రజలు విలవిల్లాడి పోతున్నారు. అయినా ఇవేవీ ఆయన పెద్దగా పట్టించుకోవడం లేదు. చాయ్‌వాలాను అంటూ ప్రజలను నమ్మించి గొంతు కోసిన నేతగా ప్రజల ముందు నిలిచారు. బిజెపికి ఉన్న మంచి అనే ముసుగును వేసుకున్న నియంతగా మోడీ అవతరించారు. కార్పోరేట్లకు ఊడిగం చేస్తున్నారు. కొత్త వ్యవసాయ బిల్లులు ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం దేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్న చిత్తశుద్ధిని ఏమాత్రం ప్రదర్శించలేదు. సరికదా ఆందోళన చేస్తున్న అన్నదాతల గురించి పట్టించుకోలేదు. కనీసం వారి మాటలకు విలువ ఇవ్వలేదు. కార్పేరేట్ రంగాన్ని సంతృప్తి పరిచి వారికి నూతనావకాశాలు కల్పించాలన్న లక్ష్యం తప్ప ఎక్కడా రైతులు వారి ప్రయోజనాల గురించి మాట్లాడలేదు. వ్యవసాయాన్ని పండగచేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తామన్న మాటలు సాగుచట్టాలతో బూటకమని తేలిపోయింది. ప్రజల ఉద్యమంలో కొట్టుకుపోతామన్న భయంతోనే వాటిని రద్దు చేశారని భావించాలి. సాగుచట్టాలు రైతుల భవిష్యత్‌ను అంధకారంలో పడవేస్తాయని, కార్పొరేట్ల దయా దాక్షిణ్యాలపై వారు ఆధారపడే పరిస్థితి కల్పిస్తాయని వ్యవసాయరంగ నిపుణులు హెచ్చరించినా పట్టించు కోలేదు. రైతుల జీవితాల్లో సమూల మార్పులు తీసుకువచ్చి నిజంగా వారి ఆదాయాన్ని రెట్టింపు చేస్తాయని భావించి ఉంటే వాటిపై విస్తృతంగా చర్చించేవారు. ఈ చట్టాలు ఎలా మంచి చేస్తాయో చెప్పలేదు. సాగుచట్టాలు తెచ్చే ముందు చట్టాలపై రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడడం కానీ, వారి అభిప్రాయాలను పరిగణన లోకి తీసుకోవడం కానీ చేయలేదు. ఈ బిల్లులను ప్రవేశపెట్టడం ద్వారా ప్రభుత్వం దేశంలో రైతులకు ప్రయోజనం చేకూర్చాలన్న చిత్తశుద్ధిని ప్రదర్శించ లేదని తేలిపోయింది. కార్పేరేట్ రంగాన్ని సంతృప్తి పరిచి వారికి నూతనావకాశాలు కల్పించాలన్న ప్రేమను మాత్రమే ప్రకటించింది. తన వైఫల్యాల నుంచి చేతులు దులుపుకునే ప్రయత్నంలో భాగంగా మోడీ సాగుచట్టాలను రద్దు చేశారు. రైతులు సాధించిన అతిపెద్ద విజయంగా ఇది భారతదేశ చరిత్రలో నిలిచిపోతుంది. అయినా రైతుల గురించి నేటికీ చర్చించడం లేదు. ఎలా చేస్తే వ్యవసాయరంగం గట్టెక్కుతుందో ఆలోచనచేయడం లేదు.

## సొంతగూటికి చేరుకున్న మాజీ టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 05 (జనం సాక్షి) :** గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ రాలేదని మనస్తాపం చెంది వేరే పార్టీ లోకి వెళ్లి, సొంతగూటికి చేరుకున్న మాజీ టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్ శుక్రవారం మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా చేపూరి వినోద్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశా ల మేరకు కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ కాంగ్రెస్ పార్టీ నుండి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా టికెట్ వచ్చిన డాక్టర్ కడియం కావ్య గెలుపుకోసం అన్ని విధా లా కృషి చేస్తామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీలు అమలుచేస్తున్నారని,దీనితో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని అన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో మాదిరిగా కేంద్రంలో కూడా కాంగ్రె స్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. పార్లమెంట్ ఎన్నిక ల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటువేసి గెలిపించాలని కోరారు.

## సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో బాబూజగ్జీవన్‌రాం జయంతి వేడుకలు

**వరంగల్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** పూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ 116వ జయంతి వేడుకలు కాకతీయ విశ్వవిద్యాలయంలో ఘనంగా జరిగాయి. ముందుగా విగ్రహానికి ఆచార్య దయాకర్‌తో కల్సి పూలమాలవేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ ప్రచార కమిటీ కన్వీనర్ ఆచార్య గాదె దయాకర్ మాట్లాడుతూ సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు నిత్యం పరితపించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాస్ నాయకులు, డాక్టర్ సత్యం,డాక్టర్ వంగల సుధాకర్, బొట్ల మనోహర్, ఆరూరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు హామీలు విస్మరించడం పరిపాటి

- మళ్లీ మేనిఫెస్టోలతో ప్రజల్ని మోసం చేయొద్దు
- రాహుల్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ



**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** మేనిఫెస్టోల పేరుతో మోసపూరిత హామీలు ఇచ్చి ఓట్లు దండుకొని, తర్వాత వాటిని విస్మరించడం కాంగ్రెస్ పార్టీకి అలవాటేనని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. ఈ మేరకు ఆయన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి శుక్రవారం ఒక బహిరంగ లేఖ రాశారు. కాంగ్రెస్ మోసాలు ఇప్పటికే అనేకసార్లు అనుభవపూర్వకంగా రుజువైనందున, మళ్లీ మేనిఫెస్టోల పేరుతో ప్రజలను మోసం చేయవద్దని సూచిస్తు న్నామని లేఖలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని, వారికే ఎంపీ టికెట్ కూడా ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మారిన వెంటనే పదవి పోయేలా చట్టం తీసుకొస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం హాస్యాస్పదమని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టడానికి అరచేతిలో స్వర్గం చూపిస్తూ హామీలివ్వడం తర్వాత చేతులు ఎత్తేయడం మీకు అలవాటేనని లేఖలో హరీశ్‌రావు చురకంటించారు. పార్లమెంట్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేయడానికి మళ్లీ మీరు తెలంగాణలో పర్యటిస్తున్నారు. అసలు మీ మేనిఫెస్టోలకు ఏమైనా విలువ ఉన్నదా ? ఒక్కదానినైనా అమలు చేశారా ? అలాంటి వారికి మేనిఫెస్టోలు ఎందుకు? ఈసారి మీ మేనిఫెస్టోలో చెప్పిన మాటలకు చేతలకు ఏమాత్రం పొంతనలేదని విషయం ఇప్పటికే రుజువైంది. తెలంగాణ ప్రభుత్వంతో మాట్లాడి ఇచ్చిన హామీలు అమలు చేయాలని మీరు చెప్పలేదు. హామీలు ప్రకటించడమే తప్ప వాటిని అమలు చేసే విషయంలో ఏమాత్రం శ్రద్ధ లేని మీకు, మళ్ళీ కొత్త హామీలను ఇచ్చే నైతిక హక్కు లేదు. తెలంగాణ ప్రజలను మళ్లీమళ్లీ మోసం చేయాలనుకునే మీ ఎత్తుగడలు ఇక ముందు సాగబోవు అనే విషయాన్ని మీకు గుర్తు చేస్తున్నా' అని లేఖలో హరీశ్‌రావు తెలిపారు.

## ఉప్పల్ క్రికెట్ స్టేడియం వద్ద ఉద్రిక్తత



**హైదరాబాద్, ఏప్రిల్5 (జనంసాక్షి) :** ఐపీఎల్ మ్యాచ్ జరుగుతున్న ఉప్పల్ స్టేడియం వద్ద క్రికెట్ ఫ్యాన్స్ ఆగ్రహం కట్టలు తెంచుకుంది. మ్యాచ్ టికెట్లున్నా లోపలికి అనుమతించడం లేదంటూ స్టేడియం వద్ద క్రికెట్ అభిమానులు ఆందోళనకు దిగారు. స్టేడియం ఎంట్రీ గేట్ 4 వద్ద ఉన్న బారికేడ్లను తోసేశారు. ఈ సందర్భంగా పోలీసులకు, క్రికెట్ ఫ్యాన్స్‌కు మధ్య తోపులాట జరిగడంతో కొద్దిసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో పోలీసులు టికెట్లున్నవారందరినీ క్యూలో ఉంచి ఒక్కొక్కరినీ లోపలికి పంపించడంతో గొడవ సద్దుమణిగింది. టాటా ఐపీఎల్ 2024లో భాగంగా హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్ఆర్‌హెచ్), చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) మధ్య రాత్రి 7.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా వీక్షించేందుకు ఉప్పల్ స్టేడియానికి క్రికెట్ ఫ్యాన్స్ భారీగా తరలివచ్చారు. చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్ కావడంతో ధోనీ అభిమానులు పెద్ద ఎత్తున స్టేడియంకు వచ్చినట్లు చెబుతున్నారు.

## బాబూ జగ్జీవన్‌రాం జీవితం స్ఫూర్తిదాయకం

- తెలంగాణ టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా





**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని తెలంగాణ టూరిజం కార్పొరేషన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా అన్నారు. దళిత సమాజాభివృద్ధి కోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. హైదరాబాద్ లోని ఎల్బీనగర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ ఐవీఎఫ్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప రాజకీయవేత్తగా,బాబూ జగ్జీవన్ రామ్ 117 వ జయంతి సందర్భంగా వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. తదనంతరం ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధాని.. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తి దాయకమని, దళిత సమాజాభివృద్ధికోసం వారు చేసిన సేవలు గొప్పవని కొనియాడారు. సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాటం చేసిన సంస్కరణ శీలిగా భారతదేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచివుండే గొప్ప దార్శనికుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఉపప్రధాని పదవితో పాటు, పలు మంత్రిత్వ శాఖలు చేపట్టి ఆయా రంగాల్లో తనదైన ముద్రను, భారతదేశ పురోభివృద్ధికి పునాదులు వేసారని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతులు, అణచివేతకు గురైన వర్గాల ఉన్నతి కోసం, వారి హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటాలు, కార్మికోద్యమాలను నడిపారని తెలిపారు. కార్మికశాఖ మంత్రిగా, కార్మిక సంక్షేమ విధానాలకు బాటలు వేసిన బాబూ జగ్జీవన్ రామ్ కార్మిక లోక పక్షపాతి అని కీర్తించారు. జీవిత పర్యంతం పేదలు, పీడిత వర్గాల సంక్షేమం, హక్కుల సాధన కోసం పనిచేసిన బాబు జగ్జీవన్ రామ్ ప్రజలు ప్రేమగా పిలుచుకునే 'బాబూజీ' గా ప్రఖ్యాతులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. జోగి రాములు, యాదగిరి, చిరంజీవి, దళిత సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య




**హైదరాబాద్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** సంక్షోభంలో ఉన్న సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల మేరకు బకాయిలు చెల్లించలేదని, రానున్న రోజులకు అవసరమైన ఆర్డర్లు కూడా ఇంతవరకు యివ్వలేదని తెలిపారు. ఫలితంగా తాము ఈ ఉత్పత్తులు చేయలేమని యజమానులు చేతిలెత్తేశారని తెలిపారు. 30 వేల కార్మిక కుటుంబాలు వీధిన పడ్డాయని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం తక్షణం సిరిసిల్లలో వున్నటువంటి వస్త్ర పరిశ్రమను ఆదుకోవాల్సిన అవసరం ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని వస్త్ర పరిశ్రమను, 30 వేల కార్మిక కటుంబాలను ఆదుకోవాలని కోరారు. ఒక వైపు గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన నిర్వాకం, మరొక వైపు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేసినటువంటి తప్పుడు నిర్ణయాలు, చేనేత పరిశ్రమ మీద కన్నెర్ర జేయడం వల్ల వస్త్ర పరిశ్రమకు ఉరితాడుగా మారాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం టెక్స్‌టైల్ బోర్డును, చేనేత బోర్డును రద్దు చేసిందని, చేనేత ఉత్పత్తుల మీద, వాటి ముడిసరుకుల మీద 12 శాతం జిఎసిటిని పెంచింది. ఫలితంగా ఈ రోజు వస్త్ర పరిశ్రమలో వున్న బడా బాబులను కాపాడుతున్నది. చిన్న చిన్న టెక్స్‌టైల్ పరిశ్రమలను మాత్రం దెబ్బ తీస్తున్నది. ఇవన్నీ ప్రస్తుతం సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఉరితాడుగా మారాయని, అందువల్ల " సిరిసిల్ల ఉరిసిల్ల " గా మారకుండా కాపాడాలని కోరారు. గత బకాయిలను చెల్లించి రాష్ట్ర ప్రభుత్వంలో వివిధ శాఖలకు అవసరమైన వస్త్ర ఉత్పత్తి ఆర్డర్లను వెంటనే సిరిసిల్ల వస్త్ర ఉత్పత్తి సంస్థలకు యివ్వడం ద్వారా ఈ పరిశ్రమను కాపాడాలని, 30 వేల కార్మిక కుటుంబాల జీవితాలను ఆదుకోవాలని, బకాయిలను చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే జోక్యం చేసుకోవాలని సమస్యను పరిష్కరించాలని కోరారు.

## ట్యాంకులో కోతుల ఘటనపై విచారణకు ఆదేశం

- నల్లగొండ కలెక్టర్ హరిచందన సీరియస్
- బీఆర్ఎస్ రాజకీయంపై మండిపడ్డ ఎమ్మెల్యే



**నల్లగొండ, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాగునీటి ట్యాంకులో కోతులు పడి చనిపోయిన సంఘటనపై జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై నందికొండ మున్సిపల్ కమిషనర్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు ఆమె షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్ ను విచారణ అధికారిగా నియమించారు. సంఘటనపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారమే నందికొండ హిల్ కాలనీని సందర్శించి విచారణ చేపట్టి తన నివేదికను సమర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విచారణ నివేదిక ప్రకారం నాగార్జునసాగర్ విజయ విహార్ హిల్ కాలనీలో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ ద్వారా కేవలం 9 గృహాలకు మాత్రమే తాగునీరు సరఫరా అవుతున్నట్లు తన విచారణలో తేలిందని, ఈ ఇండ్లలో 49 మంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. మొత్తం హిల్ కాలనీలో 3 పెద్ద ట్యాంకులు ఉన్నాయని, 2 హిల్ కాలనీకి, మరొకటి పైలాన్ కాలనికి తాగునీరు అందిస్తున్నాయని, కోతులు పడి చనిపోయిన తాగునీటి ట్యాంకు ప్రత్యేకంగా ఉందని, ఇది కేవలం 9 ఇండ్లకు మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తన విచారణలో తెలిసిందని పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కోతులు పడి చనిపోయిన నీటి ట్యాంకు నుండి నీరు రావటం లేదని గుర్తించడం జరిగిందని, ఈ నెల 3 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఈ విషయాన్ని గమనించడం జరిగిందని, తక్షణమే నీటి సరఫరా నిలిపివేయడమే కాకుండా, చనిపోయిన కోతులను తొలగించినట్లు వెల్లడించారు. అంతేకాక మిషన్ భగీరథ ప్రధాన ఇంట్రా పైపులైన్‌తో ఉన్న లింకును కూడా తీసివేయడం జరిగిందని, ఈ సంఘటన వల్ల ఇప్పటివరకు ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సైతం హిల్ కాలనీని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించడం జరిగిందని, ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన మందులు కూడా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 9 గృహాలకు సంబంధించిన ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ పైపులైను ఏర్పాటు చేయడం జరిగిందని తన విచారణ నివేదికలో పేర్కొన్నారు. ఇదిలావుంటే గతంలో కొండగట్టు గుట్టల్లో భారీ ప్రమాదం జరిగితే స్పందించని బీఆర్ఎస్ నాయకులు.. కోతులు చనిపోతే రాజకీయం చేయడం సిగ్గుచేటని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ధ్వజమెత్తారు. నాగార్జునసాగర్ లో వాటర్ ట్యాంకులో పడి కోతులు చనిపోయిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో కోతులు తాగునీటి కోసం ప్రమాదవశాత్తు వాటర్?ట్యాంకులో పడి చనిపోవడం బాధాకమన్నారు. బీఆర్ఎస్ నాయకులకు అధికారం పోయినా అహంకారం తగ్గలేదన్నారు. ఇలాంటి తప్పుడు రాజకీయాలు చేస్తే ప్రజలు మరోసారి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## బైక్‌ను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- ఒకరు మృతి




**కరీంనగర్, ఏప్రిల్ 5 (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. బైక్‌ను ఆర్టీసీ బస్సు ఢీ కొట్టడంతో ఒకరు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన కేశవపట్నంలో శుక్రవారంఈ ఘటన చోటు చేసుకుంది. మానకొండూర్ శంకరపట్నం మండలంలోని ఆంజనేయులు(33), హరీశ్ చింతగట్టుకు చెందిన మామ అల్లుళ్లు జమ్మికుంటలోని బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి బైక్‌పై వెళ్లారు. తిరిగి స్వగ్రామం వెళ్తుండగా కేశవపట్నం బస్టాండ్ వద్ద సిరిసిల్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. బైక్‌పై వెనకాల కూర్చున్న ఆంజనేయులుకు తీవ్ర గాయాలవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. హరీశ్ క్షేమంగా బయటపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం దవాఖానకు తరలించారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105

# చేవెళ్ళ గడ్డపై అభివృద్ధి, అభ్యర్థే ప్రామాణికం

- హస్తం గూటికి చేరికలు కాంగ్రెస్‌కు ఇప్పుడదే బూస్టింగ్
- ప్రస్తుత ఎంపీ రంజిత్ రెడ్డి వేగానికి ప్రతిపక్ష అభ్యర్థుల పరుగులు
- రంజిత్ రెడ్డి గెలుపు ఖాయమంటున్న సర్వేలు



**చేవెళ్ల / రంగారెడ్డి ఏప్రిల్ 05 (జనం సాక్షి)**

డబ్బులు ఊరికే రావు.. ఒక ప్రఖ్యాత ఆభరణాల సంస్థ వ్యాపార ప్రకటన ఇది. అచ్చం అదే తరహాలో పార్టీల్లో చేరికలు ఊరికే ఉండవు అంటున్నారు మేధావులు, పాత్రికేయులు, సామాజిక విశ్లేషకులు. ఆరు గ్యారంటీలు అంటూ అధికారంలో వచ్చిన కాంగ్రెస్? పార్టీ వైపు చేవెళ్ళ ప్రజలు నిలుస్తున్నారు. అధికార కాంగ్రెస్ వైపునకు నేతల చూపు పెద్దఎత్తున మళ్లింది. ఈ మళ్ళింపు చేవెళ్ళలోనే రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్నది. బీఆర్ఎస్ సీనియర్ నేతలు కడియం శ్రీహరి, కే కేశవరావు, ఆయన కూతురు, హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి సహా పలువురు బీఆర్ ఎస్ నేతలు హస్తం గూటికి చేరిపోతున్నారు. ఈ వలసల జోరు ఇంకా కొనసాగుతునే ఉంది. రానున్న కాలంలో తమ గ్రామం, మున్సిపాల్టీ, కార్పొరేషన్ లేదా జిల్లా అభివృద్ధి కావాలంటే అధికార పార్టీలో చేరాలనే భావన నేతల్లో బలంగా పెరిగిపోతోంది. దీంతో కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు నాయకులు, కార్యకర్తలు తహతహలాడుతున్నారు. తాజాగా చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గానికి చెందిన పలువురు బీజేపీ, బీఆర్ ఎస్ నేతలు సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్? జి. రంజిత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం సంఘం ఉపాధ్యక్షుడు, గాజీపూర్ ఎంపీటీసీ వెంకటేశ్ చారి, శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మెన్ విజయలక్ష్మి తదితరులు హస్తం గూటికి చేరిపోయారు. వీరందరూ అభివృద్ధి కోసమే తాము అధికార పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. దీంతో చేవెళ్ల లోకసభ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్? జి. రంజిత్? రెడ్డి మీద ఉన్న నమ్మకం, విశ్వాసమే తమను హస్తం పార్టీలోకి రప్పించినట్టు వారు చెబుతున్నారు. గత ఐదేండ్ల నుంచి ఎంపీగా ఇటు క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను పరిష్కరించటంతోపాటు, అటు ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గ సమస్యలపై లోక్‌సభలో అనునిత్యం గళమెత్తటం ఆయన శైలి. ఈ ప్రత్యేకతే ఆయన్ను ప్రజల్లో బలమైన నాయకుడిగా నిలబెట్టింది. నీతివంతమైన రాజకీయాలు, నిష్కల్మషమైన మనస్తత్వం, పార్టీలకతీతంగా అందర్నీ అక్కున చేర్చుకోవటం, ఎవరు ఏ సమస్యపై వచ్చినా కాదనకుండా ఓపిగ్గా సమాధానం చెప్పటం ఆయన నాయకత్వ పటిమకు నిదర్శనాలు. ఇవే రంజిత్ రెడ్డిని ప్రజలకు చేరువ చేసిన అంశాలు. మారుతున్న రాజకీయ పరిణామాలు, భౌతిక పరిస్థితులు, ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఆయన ఎప్పటికప్పుడు తన పంథాను మార్చుకుని ముందుకెళుతుంటారు. అందుకే ఆయన ప్రస్తుతం అధికార కాంగ్రెస్ అభ్యర్థిగా చేవెళ్ల బరిలో నిలిచారు. ఈ క్రమంలో ఇటు కాంగ్రెస్ అభివృద్ధి నినాదం, రంజిత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌లోకి నేతలు క్యూ కడుతున్నారు. ఈ నేపథ్యంలో జీఆర్ ఆర్ (గడ్డం రంజిత్ రెడ్డి) గెలుపు తథ్యమనే అభిప్రాయాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.



## అభాగ్యులకు ఆపద్బాంధువుగా ఎల్‌ఓసీ

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు ఏప్రిల్ 5 (జనం సాక్షి)**

అనారోగ్యంతో బాధపడుతున్న అభాగ్యులకు ఎల్ఓసీ ఆపద్బాంధువుగా ఉపయోగ పడుతుందని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం కోట్‌పల్లి మండలం ఇందోల్ గ్రామానికి చెందిన రాచమ్మకు రూ.1,10,000 ఎల్ఓసీని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మంజూరు చేయించి వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదాలకు దవాఖాన ఖర్చుల నిమిత్తం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆర్థిక స్థోమత లేని పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ సేవాలను వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## అనుమతులకు విరుద్ధంగా నిర్మించిన భవన నిర్మాణాలను కూల్చివేస్తాం

### మున్సిపల్ అధికారులు



**అల్వాల్, ఏప్రిల్ 06 (జనం సాక్షి)**

ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు నిర్మిస్తే చట్టపరపైన చర్యలు తీసుకొని కూల్చడం జరుగుతుందని అల్వాల్ మున్సిపల్ ఉప కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. అల్వాల్ మున్సిపల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ ఓం శ్రీ సాయి నగర్ కాలనీ లయోలా కాలేజీ ప్రధాన రోడ్డులో ఇంటి నెంబర్1-5-908 కుమ్మరి బస్తీ ఎదురుగా స్టిల్ ప్లస్ టు అనుమతి పొంది పై అంతస్తులపై అనధికారిక మూడవ అంతస్తు మరియు పెంట్ హౌస్ నిర్మించడంతో సంబంధిత టౌన్ ప్లానింగ్ మున్సిపల్ సిబ్బంది కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గృహ నిర్మాణదారులు అనుమతులకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టవద్దని సూచించారు. మధ్యవర్తులు దళారులను నమ్మి వారి ద్వారా ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన చట్టపరమైన చర్యలు తీసుకొని తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. అల్వాల్ మున్సిపల్ సర్కిల్ ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఉపేక్షించేది లేదని అనుమతులకు విరుద్ధంగా ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన కూల్చివేస్తామని వెల్లడించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలా అనుమతులు ఉంటే అలా నిర్మించాలని గృహ నిర్మాణదారులను కోరారు.

# నిరంతరం ప్రజా సేవే తన లక్ష్యం

- టీపీసీసీ ప్రచార కార్యదర్శి మధు యాష్కిగౌడ్
- కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మధు యాస్కీగౌడ్



**ఎల్బీ నగర్ ఏప్రిల్ 5(జనం సాక్షి)**

ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవ చేస్తానని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జి మధు యాస్కీగౌడ్ పేర్కొన్నారు. వనస్థలిపురం సుష్మ -రైతు బజార్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యాలయాన్ని మధుయాస్కీ గౌడ్ శుక్రవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో తాను ప్రజలను కలిసి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. తాను అందుబాటులో లేని పక్షంలో తమ సిబ్బంది కార్యాలయంలో ఉండి ప్రజల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి పనిచేస్తారన్నారు. దేశ ప్రజలు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం ఖాయమన్నారు. భారత్ మారుతుంది.. కాంగ్రెస్ నే కోరుతుంది' అని మధుయాష్కి గౌడ్ గారు వ్యాఖ్యానించారు. తుక్కుగూడలోని రాజీవ్ గాంధీ ప్రాంగణంలో నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిగా జనం హాజరుకానున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి భారీగా జన సమీకరణ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేతుల మీదుగా విడుదల చేస్తున్న జాతీయ కాంగ్రెస్ మేనిఫెస్టో పార్లమెంట్ ఎన్నికలను మలుపు తిప్పనుందన్నారు. సామాన్యుల ఆకాంక్షలకు అనుగుణంగా మేనిఫెస్టోను రూపొందించినట్టు మధు యాస్కి గౌడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేతలు, డివిజన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మహిళా, యువజన, సేవాదళ్, విద్యార్థి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సెల్, తదితర అన్ని విభాగాల ప్రతినిధులు హాజరయ్యారు.



## దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

### దివ్యాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ

**జవహర్ నగర్, ఏప్రిల్ 5, జనం సాక్షి :**

దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని, దివ్యాంగులమనే బాధ మనలో ఎప్పటికి రావొద్దని, సకలాంగులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని దివ్యాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ పిలుపునిచ్చారు. దివ్యాంగుల హక్కుల సాధన సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మెరుగు శివకృష్ణ ఆధ్వర్యంలో సేవా భారతి ట్రస్టు సహకారంతో జవహర్ నగర్ వికలాంగులకాలనీకి చెందిన నిరుపేద దివ్యాంగులకు శుక్రవారం వీల్ చైర్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దివ్యాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు గుత్తికొండ కిరణ్ హాజరై వీల్ చైర్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శివకృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం సమాన అవకాశాలు, హక్కులు కల్పించి సమసమాజ స్థాపనలో భాగసామ్యం చేయాలని అన్నారు. దివ్యాంగులు లబ్ధిదారులమనే కాకుండా చరిత్రకు పునాదివేసే ఆలోచన విధానంతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. దివ్యాంగులకు సేవా భారతి ట్రస్టు అందజేస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాభారతి ట్రస్టు ఆర్గనైజర్ చెరిపల్లి గౌతం, దివ్యాంగులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు 30వ అంతస్తు నుండి జారిపడి కార్మికుడు మృతి



### యాజమాన్య నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటూ కార్మికుల ఆందోళన

**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 05 (జనం సాక్షి) :**

పొట్టకూటి కోసం ప్రాంతాలు దాటి తీరాలు దాటి..రాష్ట్రాలు దాటి నగరానికి వచ్చి భవన నిర్మాణ కార్మికునిగా జీవనం సాగిస్తూ.. అనుకోని పరిస్థితులలో భవనం పై నుండి జారిపడి దుర్మరణంచెందిన హృదయ విదారక ఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం..పశ్చిమబెంగాల్ రాష్ట్రానికి చెందిన కైరుల్ మియా(32) బతుకు దరువు కోసం గత 15 రోజుల క్రితం నగరానికివచ్చి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో జీవనం సాగిస్తున్నాడు. అయితే భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్న కైరుల్ మియా చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధి గుల్ మోహన్ పార్క్ ప్రాంతంలో కెఎల్‌సి కన్స్ట్రక్షన్స్ ఆధ్వర్యంలో చేపట్టిన క్యాండియర్ క్రిసెంట్ అపార్ట్మెంట్ ఆవరణలో పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ప్రాజెక్టులోని 30వ అంతస్తులో పనిచేస్తూ ప్రమాదవశాత్తు 11వ అంతస్తుపై జారిపడ్డాడు. దీంతో బాధితుడు తీవ్ర గాయాలపాలై రక్తపు మడుగులో దీనస్థితిలో మృతి చెందడం గమనార్హం. అయితే పనిచేస్తూ పొరపాటున అక్కడి నుండి జారిపడ్డాడా... ప్రాజెక్టు యాజమాన్యం జాగ్రత్తల విషయంలో నిర్లక్ష్యం వహించడంవల్ల పైనుండి పడి దుర్మరణం చెందాడ అనేది దర్యాప్తులో తేలాల్సి ఉంది. సమాచారం అందుకున్న చందానగర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలే గాంధీ మార్చురీకి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. కాగా మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.

### యాజమాన్య నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమంటూ సాటి కార్మికుల ఆందోళన

కెఎల్‌సి కన్స్ట్రక్షన్ కంపెనీ మొదటినుండి కార్మికుల భద్రత విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని, ఎలాంటి భద్రతా ప్రమాణాలను పాటించకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని క్యాండియర్ క్రిసెంట్ అపార్ట్మెంట్లో పనిచేస్తున్న కార్మికులు ఆరోపిస్తూ కైరుల్ మృతికి నిరసనగా ఆందోళన కార్యక్రమాన్ని కొనసాగించారు. బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలని, కార్మికుల భద్రత విషయంలో సమగ్రమైన చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.



## చిన్నారి పట్ల ఔదార్యాన్ని చాటిన ఎమ్మెల్యే

**మహేశ్వరం, ఏప్రిల్ 5 (జనం సాక్షి)**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలో మహనీయుడికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పిదప అక్కడికి వచ్చిన చిన్నారి ఎర్రటి ఎండలో నడుస్తున్నది. పసిపాపను ఆప్యాయతతో పిలిచి ఏంటమ్మా చెప్పుల్లేవు అని అడగగా లేవని తెలపగా ఆ పసిపాప పడుతున్న ఆవేదనను చూసి అప్పటికప్పుడు ఆ బాలికకు కొత్త చెప్పులు కొనిచ్చిన మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి.



## సగరులను బీసీ 'ఎ'లోకి మార్చాలని మంత్రి శ్రీదర్ బాబుకు సగర సంఘం వినతి

**హైదరాబాద్, ఏప్రిల్ 5(జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్రంలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చాలని కోరుతూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలంగాణ సగర సంఘం రాష్ట్ర కమిటీ వినతి పత్రాన్ని అందజేసింది. శుక్రవారం తుక్కుగూడలో సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మంత్రిని కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో సగరులను బీసీ 'డీ' నుంచి 'ఏ'లోకి మార్చే అంశాన్ని పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంఘం గౌరవ సలహాదారులు కేపీ రామ్ సగర, గ్రేటర్ హైదరాబాద్ గౌరవాధ్యక్షులు అక్కని వెంకటస్వామి సగర, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక శ్రీనివాస్ సగర, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సంగిశెట్టి గంగాధర్ సగర, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బంగారి ఆంజనేయులు సగర, గ్రేటర్ సంయుక్త కార్యదర్శి నాగరాల రామకృష్ణ సగర తదితరులు ఉన్నారు.

# సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్

- జగ్జీవన్ రామ్ అశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 05(జనం సాక్షి)**

స్వాతంత్ర్య ఉద్యమంలో తనవంతు పాత్ర పోషించడంతో పాటు, అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన సామాజిక విప్లవ యోధుడు డా.బాబూ జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐడీఓసీ ఆవరణలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల సందర్భంగా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) ఎం నగేష్ తో కలిసి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్యం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని సమరం సాగించిన సామాజిక విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్ రామ్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన దిశగా ప్రతి ఒక్కరూ క్రుషి చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్పీడీడబ్ల్యూవో నుషిత, ఏవో భాను ప్రకాష్, డిప్యూటీ సీఈవో రామమహేశ్వర్, జిల్లా అధికారులు, మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, కోళ్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

### వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా శ్రీ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయములో భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి, బాబూ జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసి దేశ శక్తిని ప్రపంచం ముందు వుంచారు. ముఖ్యంగా అణగారిన వర్గాల అభ్యుదయానికి అలుపెరగని కృషి చేసిన సంఘ సంస్కర్త బాబూ జగ్జీవన్ రామ్ అని ఎస్పీ తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ కు నివాళులు అర్పించిన వారిలో వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పి రామదాసు తేజవత్ వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణం కొత్తకోట సిఐ ఆత్మకూరు సిఐ జిల్లా రిజర్వు ఇనిస్పెక్టర్లు శ్రీనివాస్, అప్పలనాయుడు ఆర్ఎస్ఐలు బిసిఆర్‌బి ఎస్సై, సిబ్బంది స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి.ఎం సంతోష్

**అలంపూర్ ఏప్రిల్ 5 (జనం సాక్షి)**

వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి అని జిల్లా కలెక్టర్ సంతోష్ అధికారులను అదేశించారు. శుక్రవారం ఎర్రవల్లి మండలం పరిధిలోని తిమ్మాపూర్ గ్రామంలో మిషన్ భగీరథ త్రాగు నీటి సరఫరాను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన అధికారులతో మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడ కూడా త్రాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని, అధికారులందరూ గ్రామాలలో తిరుగుతూ త్రాగునీటి సమస్యలు ఉంటే గుర్తించి వెంటనే పరిష్కరించాలన్నారు. తిమ్మాపురం గ్రామ పంచాయితి ఎల్లో జోన్ లో ఉందని , గ్రామీణ నీటి సరఫరా వంద శాతం జరగాలన్నారు. చేతి పంపు మరమత్తులను ఈ నెల 7వ తేది వరకు పూర్తి చేయాలని, సింగిల్ ఫేస్ మోటార్స్ వంద శాతం పని చేయాలన్నారు. అత్యవసర సమయంలో వ్యవసాయ బోర్ లను లీజుకు తీసుకొని మంచినీటి సరఫరా చేయాలని, క్లోరినేషన్ విధిగా చేయాలని సూచించారు. అందుకు అవసరమైన గ్రామ పంచాయతీ నిధులను వినియోగించుకోవాలని, నిధుల కొరత ఉంటే ప్రత్యేక నిధులతో పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ శ్రీధర్ రెడ్డి, ఎంపీడీవో అజార్ మోహినుద్దీన్, గ్రామ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభను విజయవంతం చేయాలి

### ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

**తాండూరు ఏప్రిల్ 5(జనం సాక్షి)**

నేడు తుక్కుగూడలో నిర్వహించే జన జాతర సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి కోరారు. శుక్రవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ 6వ తేదీ శనివారం నాడు తుక్కుగూడలో జరిగే జన జతార బహిరంగ సభలో జాతీయ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నాయకులు, రాష్ట్ర నాయకులు హాజరవుతారు. కావున తాండూరు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండలానికి గ్రామాల వారిగ ప్రత్యేకంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగింది కాబట్టి ప్రతి గ్రామం నుంచి పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జన జాతర సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు.

